సూర్య 19 వ వసంతంలోకి ...
www.suryaa.com
visit us @ https://www.suryaepaper.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

సోమవారం | 9 ఫిబ్రవరి 2026 | విజయవాడ
సంపుటి 19 | సంచిక 110
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...


APPSC,TSPSC
పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్
www.suryaepaper.com
చూడండి.


అనుగ్రహం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహుళ పక్షం, అష్టమి పూర్తి, విశాఖ పూర్తి, వర్జ్యం మ.12.01 నుంచి 1.46 వరకు
రాహుకాలం ఉ.7.30 నుంచి 9.00 వరకు దుర్ముహూర్తం మ.12.36 నుంచి 1.21 వరకు తిరిగి మ.2.51 నుంచి 3.36 వరకు

## భారతీయ ప్రవాసులు
# సజీవ వారధులు

- అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచిఉంటారు
- ఈ దేశాన్నిసందర్శిస్తానని హామీ ఇచ్చి నెరవేర్చుకున్నా
- ద్వైపాక్షిక సహకారానికి మార్గనిర్దేశం చేసే ఫ్రేమ్‌వర్క్ ఆవిష్కరణ
- డిజిటల్, బయోటెక్, ఐటీలో పరస్పర పెట్టుబడులు పెరిగాయన్న ప్రధాని
- మలేషియా పర్యటనలో ప్రధాని మోడీకి అరుదైన గౌరవ వందనం..!

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ రెండు రోజుల మలేషియా పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఆదివారం ఆయన పర్యటనలో రెండవ రోజు కౌలాలంపూర్‌లో, ప్రధానమంత్రి మోదీ మలేషియా ప్రధానమంత్రి అన్వర్ ఇబ్రహీం, మంత్రులు, రెండు దేశాల ప్రతినిధులతో పెర్దానా పుత్ర భవనంలో సమావేశమయ్యారు. అంతకుముందు ప్రధాని మోదీకి గౌరవ గార్డుతో స్వాగతం పలికారు. తన పర్యటన మొదటి రోజున, ప్రధాని మోదీ రెండు దేశాల మధ్య ఉమ్మడి విలువలు, పెరుగుతున్న వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని తెలియజేస్తుంది. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ, "మీరు నన్ను, నా ప్రతినిధి బృందాన్ని స్వాగతించిన తీరుకు, ఈ కొన్ని గంటల్లో సాంప్రదాయ ఆచారాలను పక్కనపెట్టి మలేషియా జీవితాన్ని చాలా అందంగా ప్రదర్శించిన తీరుకు హృదయపూర్వక ధన్యవాదాలు." "మీరు నిర్వహించిన అద్భుతమైన విధానం ఎల్లప్పుడూ మా జ్ఞాపకాలలో నిలిచి ఉంటుంది" అని ప్రధాని మోదీ అన్నారు. "దీనికి, నేను మీకు హృదయపూర్వక, ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని ఆయన అన్నారు.


6 లో

## కేంద్రం దృష్టికి
# లడ్డూ వివాదం


2 లో

- ఇప్పటికే ఈవిషయంపై సుప్రీంకు వెళ్లనున్నట్లు ప్రకటించిన మాజీ సీఎం జగన్
- సిట్ ఛార్జ్ షీటులో పలు కీలక అంశాలు ప్రస్తావన
- విచారణ కమిటీ తమకు క్లీన్ చిట్ ఇచ్చిందంటూ ప్రకటించుకున్న వైసీపీ నేతలు
- చార్జిషీట్‌లో ఎక్కడా ఆ ప్రస్తావనే లేదంటూ కూటమి నేతల ప్రకటనలు
- వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను హోంమంత్రి అమిత్‌షాకు వివరించేందుకు నిర్ణయం
- బడ్జెట్ ముందు ఓ సారి ఢిల్లీ వెళ్లిన సిఎం - మరోమారు హస్తిన వెళ్లనున్న వైనం
- సిఎంతో పలువురు మంత్రులు కూటమి నేతలు వెళ్లే అవకాశం

ఢిల్లీ కేంద్రంగా ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. లడ్డూ వివాదం ఇప్పుడు రాజకీయంగా తీవ్ర దుమారానికి కారణమైంది. వైసీపీ లక్ష్యంగా కూటమి నేతలు కొద్ది రోజులుగా లడ్డూ వివాదంలో సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. లడ్డూ వివాదం పైన కొనసాగుతున్న చర్చ.. వివాదం పైన సుప్రీంకు వెళ్లనున్నట్లు మాజీ సీఎం జగన్ ప్రకటించారు. కాగా.. ఇప్పుడు సీఎం చంద్రబాబు తాజా నిర్ణయం ఈ వివాదంలో కీలక మలుపుగా కనిపిస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. ఆయన ఢిల్లీ వెళ్లడం ఈ నెల రోజుల్లో ఇది రెండోసారి. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు ఆయన ఢిల్లీ వెళ్లారు. కేంద్ర మంత్రులను కలిశారు. ఇప్పుడు మరోసారి ఆయన ఢిల్లీ వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. సాధారణంగా పార్లమెంట్ సమావేశాల సమయంలో ముఖ్యమంత్రులు ఢిల్లీ వెళ్లడం పరిపాటి.

## బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత

- దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత
- రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం
- మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు
- షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం


6 లో

# సింహపురిలో అభివృద్ధి ప్రభంజనం

- పార్కుల పండగతో నెల్లూరు సిటీకి నవశోభ
- 60 లక్షలతో ముస్తాబైన యలమవారిదిన్నె పార్కు ప్రారంభం
- అభివృద్ధి ప్రదాతలకు బ్రహ్మరథం
- జనసంద్రమైన యలమవారిదిన్నె వీధులు
- కనిపిస్తున్న మంత్రి నారాయణ మార్క్ డెవలప్‌మెంట్

ప్రకృతి ఒడిలో సాగే సాహిత్య సమ్మేళనాలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ భవానిపురం సమీపంలోని హరిత బెర్మ్ పార్కు వద్ద ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఏపీ పర్యాటక శాఖ, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "కృష్ణా తీరం కవితా హారం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశతో కలిసి 'బోధిసిరి' నౌకలో ప్రయాణిస్తూ, 51 మంది కవులు వినిపించిన కవితలను ఆసక్తిగా ఆలకించారు. కృష్ణమ్మ అలల పైన కదులుతున్న పడవలో కవి సమ్మేళనం జరగడం ఒక కొత్త ఒరవడికి నాంది అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. అమరావతి ఒడిలో ప్రవహించే కృష్ణమ్మకు ఈ తరం కవులు సమర్పించిన కవితా హారతి ఇది అని ఆయన కొనియాడారు.


2 లో

# ఇంకా 50 రోజులే

- వామపక్ష తీవ్రవాదం ఏరివేతకు సమీపిస్తున్న గడువు
- 'నక్సలిజం'పై అమిత్ షా కీలక భేటీ


6 లో

ఈ ఏడాది మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజాన్ని తుడిచిపెడతామని కేంద్రం ప్రకటిస్తూ వస్తోంది. ఈ డెడ్లైన్ సమీపిస్తున్న వేళ.. ఛత్తీస్గఢ్లోని రాయ్పుర్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నక్సల్ వ్యతిరేక కార్యకలాపాలను సమీక్షించారు. వామపక్ష తీవ్రవాదంపై పోరాటంలో భాగంగా చేపట్టిన చర్యలు సత్ఫలితాలు ఇచ్చాయని 'ఎక్స్' వేదికగా వెల్లడించారు.

## 13 సార్లు భారత్‌కు
# పాక్ ఏజెంట్


6 లో

- కాంగ్రెస్ ఎంపీ, ఆయన భార్యతో సన్నిహిత సంబంధాలు
- కాంగ్రెస్ ఎంపీపై అసోం సీఎం కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సతీమణి ఎలిజబెత్ గొగోయ్కు పాకిస్థాన్తో సంబంధాలు ఉన్నాయంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ వేదికలపై భారత్ను విమర్శించే పాక్ జాతీయుడు అలీ తౌఖీర్ షేక్తో ఆమెకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్కు వచ్చాడని, ప్రపంచవ్యాప్తంగా అతడు భారత వ్యతిరేక ప్రచారం చేశాడని పేర్కొన్నారు.

## పాకాల బీచ్ ఫెస్టివల్‌తో
# తీరానికి కొత్త శోభ

- రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక బీచ్‌ల్లో పాకాల బీచ్‌ను ఒకటిగా అభివృద్ధి
- ఈ నెల 14, 15 తేదీల్లో పాకాల బీచ్‌లో రెండు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్
- ఫెస్టివల్ ఏర్పాట్లలో భాగంగా ఏవీ విడుదల, బీచ్‌లో పారిశుద్ధ్య పనుల్లో మంత్రి,కలెక్టర్

రాష్ట్రంలో 100 ప్రముఖ పర్యాటక బీచ్ ల్లో పాకల బీచ్ ఒకటిగా అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు పాకల బీచ్ ఫెస్టివల్ ను అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సింగరాయకొండ మండలం, పాకల బీచ్ లో ఈ నెల 14, 15 తేదేల్లో జరగనున్న బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఆదివారం ఉదయం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలతో కలసి ఏవీ ని విడుదల చేసిన అనంతరం బీచ్ లో పారిశుద్ధ్య పనుల్లో స్వయంగా పాల్గొన్నారు.


2 లో

## కృష్ణమ్మ ఒడిలో
# కవితా నీరాజనం

- కవులే సమాజానికి మార్గదర్శకులు
- నదీ తీరాల్లో సాహిత్య కార్యక్రమాల నిర్వహణకు శ్రీకారం చూడతామని హామీ
- కృష్ణా తీరం కవితా హారంలో పాల్గొన్న మంత్రి కందుల దుర్గేష్

ప్రకృతి ఒడిలో సాగే సాహిత్య సమ్మేళనాలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ భవానిపురం సమీపంలోని హరిత బెర్మ్ పార్కు వద్ద ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఏపీ పర్యాటక శాఖ, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "కృష్ణా తీరం కవితా హారం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశతో కలిసి 'బోధిసిరి' నౌకలో ప్రయాణిస్తూ, 51 మంది కవులు వినిపించిన కవితలను ఆసక్తిగా ఆలకించారు.



2 లో

## ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో
# దలైలామా



- ఇంకా ఎన్ని సంచలనాలు వెల్లడి కానున్నాయో?
- కళ్లముందు కనిపిస్తున్న గొప్ప వ్యక్తుల నీలి లీలలు
- ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న ఎప్‌స్టీన్ వ్యవహారం

వివరాలు-6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్




# కేంద్రం దృష్టికి లడ్డూ వివాదం

**● ఇప్పటికే ఈవిషయంపై సుప్రీంకు వెళ్లనున్నట్లు ప్రకటించిన మాజీ సీఎం జగన్ ● సిట్ ఛార్జ్ షీటులో పలు కీలక అంశాలను ప్రస్తావన ● విచారణ కమిటీ తమకు క్లీన్ చిట్ ఇచ్చిందంటూ ప్రకటించుకున్న వైసీపీ నేతలు ● చార్జిషీట్‌లో ఎక్కడా ఆ ప్రస్తావనే లేదంటూ కూటమి నేతల ప్రకటనలు ● వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను హోంమంత్రి అమిత్‌షాకు వివరించేందుకు నిర్ణయం ● బడ్జెట్ ముందు ఓ సారి ఢిల్లీ వెళ్లిన సిఎం - మరోమారు హస్తిన వెళ్లనున్న వైనం ● సిఎంతో పలువురు మంత్రులు కూటమి నేతలు వెళ్లే అవకాశం**

ఢిల్లీ కేంద్రంగా ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. లడ్డూ వివాదం ఇప్పుడు రాజకీయంగా తీవ్ర దుమారానికి కారణమైంది. వైసీపీ లక్ష్యంగా కూటమి నేతలు కొద్ది రోజులుగా లడ్డూ వివాదంలో సంచలన వ్యాఖ్యలు చేస్తున్నారు. లడ్డూ వివాదం పైన కొనసాగుతున్న చర్చ.. వివాదం పైన సుప్రీంకు వెళ్లనున్నట్లు మాజీ సీఎం జగన్ ప్రకటించారు. కాగా.. ఇప్పుడు సీఎం చంద్రబాబు తాజా నిర్ణయం ఈ వివాదంలో కీలక మలుపుగా కనిపిస్తోంది. ఏపీ సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లారు. ఆయన ఢిల్లీ వెళ్లడం ఈ నెల రోజుల్లో ఇది రెండోసారి. కేంద్ర బడ్జెట్ ప్రవేశపెట్టే ముందు ఆయన ఢిల్లీ వెళ్లారు. కేంద్ర మంత్రులను కలిశారు. ఇప్పుడు మరోసారి ఆయన ఢిల్లీ వెళ్లడం ప్రాధాన్యత సంతరించుకుంది. సాధారణంగా పార్లమెంట్ సమావేశాల సమయంలో ముఖ్యమంత్రులు ఢిల్లీ వెళ్లడం పరిపాటి. ఎందుకంటే ఆ సమయంలో క్యాబినెట్ మంత్రులంతా అందుబాటులో ఉంటారు. నేరుగా కలిసి పెండింగ్ ప్రాజెక్టుల విషయం చర్చించవచ్చు. ఇప్పుడు అదే పనిమీద చంద్రబాబు వెళ్లినట్లు ప్రచారం నడుస్తోంది. అయితే ఏపీలో జరుగుతున్న రాజకీయ పరిణామాల నడుమ చంద్రబాబు సడన్ టూర్ పై రకరకాల చర్చ నడుస్తోంది. ఏపీలో ఇప్పుడు లడ్డూ వివాదం పతాక స్థాయికి చేరింది. సుప్రీం ఆదేశాలతో ఏర్పాటైన సిట్ ఈ లడ్డూ వివాదం పైన విచారణ చేసింది. కోర్టులో ఛార్జ్ షీటు దాఖలు చేసింది. పలు కీలక అంశాలను ప్రస్తావించింది. డెయిరీల నుంచి నెయ్యి సరఫరా.. వినియోగం.. లావా దేవీల పైన సిట్ వివరాలు సేకరించింది. అయితే,





లడ్డూ వివాదం బయటకు వచ్చిన సమయంలో సీఎం చంద్రబాబు చేసిన వ్యాఖ్యలను వైసీపీ నేతలు గుర్తు చేస్తున్నారు. యానిమల్ ఫ్యాట్ లడ్డూలో కలిసిందని చంద్రబాబు అప్పట్లో చెప్పిన అంశాలను ప్రస్తావిస్తోంది. సిట్ ఇప్పుడు లడ్డూలో అలాంటికి కలిసినట్లు రిపోర్టు లో ఎక్కడా చెప్పలేదని విశ్లేషిస్తున్నారు. ఇదే సమయంలో అసలు సూత్రధారులను తేల్చేందుకు ఏపీ ప్రభుత్వం తాజాగా విచారణ కమిషనర్ ను నియమించాలని డిసైడ్ అయింది. సిట్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ఈవో అనీల్ కుమార్ సింఘాల్ ను టీటీడీ నుంచి బదిలీ చేసారు.

**ఢిల్లీ కేంద్రంగా కీలక మంత్రాంగం**

ఇక, ఇప్పుడు ఈ వివాదం కీలక దశకు చేరుకున్న సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటన ఖరారైంది. ఈ నెల 9వ తేదీన సీఎం చంద్రబాబు ఢిల్లీ వెళ్లనున్నారు. ప్రధాని మోదీతో సహా పలువురు కేంద్ర మంత్రులతో భేటీ కానున్నట్లు తెలుస్తోంది. లడ్డూ వివాదంలో సిట్ ఇచ్చిన నివేదిక పైన ఢిల్లీ పెద్దలతో చర్చించే ఛాన్స్ ఉన్నట్లు సమాచారం. అదే సమయంలో కేంద్ర మంత్రివర్గ విస్తరణ దిశగా ఢిల్లీలో కసరత్తు జరుగుతోంది. ఏపీకి మరో బెర్తు దక్కుతుందనే అంచనా లు వ్యక్తం అవుతున్నాయి. టీడీపీ, జనసేన లో ఎవరికి దక్కుతుందనేది ఇప్పుడు కీలకంగా మారుతోంది. అదే విధంగా జాతీయ స్థాయి నామినేటెడ్ పోస్టుల్లోనూ ఏపీకి ప్రాధాన్యత దక్కనుంది. ఈ దిశగా చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో చర్చించనున్నట్లు తెలుస్తోంది. ఇక..ఏపీకి సంబంధించిన అంశాల పైన చంద్రబాబు చర్చించనున్నారు. దీంతో.. ఈ ఢిల్లీ పర్యటన సమయంలో చోటు చేసుకునే పరిణామాలు.. నిర్ణయాల పైన ఉత్కంఠ కొనసాగుతోంది.



**రాజకీయ అంశాలు..**

చంద్రబాబు ఢిల్లీ టూర్వె నుక రాజకీయ అంశాలు ఎక్కువగా ఉన్నట్లు తెలుస్తోంది. టీటీడీ చరిత్రను మసకబార్చేలా, భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా వైసిపి హయాంలో నెయ్యిలో కల్తీ జరిగింది అనేది జాతీయస్థాయిలో జరుగుతున్న చర్చ. పైగా కల్తీ జరిగింది అని సిబిఐ నిర్ధారించిన తర్వాత కూడా వైసిపి అడ్డగోలుగా మాట్లాడటం పై నేషనల్ మీడియా ఏకిపారేస్తోంది. ఇటువంటి సమయంలో ఢిల్లీలో అడుగుపెట్టడం ద్వారా నేషనల్ మీడియా ఫోకస్ అంతా ఈ అంశం పైన ఉండేలా చంద్రబాబు సడన్ టూర్ సాగినట్లు తెలుస్తోంది. కేంద్ర పెద్దలతో ఈ కల్తీ అంశంపై చర్చించి మరింత లోతుగా వెళ్లాలి అన్నది చంద్రబాబు ప్రణాళికగా తెలుస్తోంది. మరోవైపు రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థుల ఎంపిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి పలు అంశాలను కేంద్ర పెద్దలతో చంద్రబాబు చర్చిస్తారని సమాచారం. మొత్తానికి అయితే చంద్రబాబు ఢిల్లీ సడన్ టూర్ పొలిటికల్ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది.

# ఏపీ 'అజ్ఞాత అద్భుతాల' ఆవిష్కరణ

**● పర్యాటక శాఖ వినూత్న ప్రయోగం ● ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా గ్రామీణ పర్యాటకానికి కొత్త ఊపిరి ● వాలంటీర్ యాత్ర సంస్థతో వ్యూహాత్మక భాగస్వామ్యం ● తద్వారా 9 మిలియన్లకుపైగా వ్యూస్, 1,000కిపైగా బుకింగ్ ఎంక్వైరీలు ● తక్కువ ఖర్చుతో ఏపీ పర్యాటకానికి జాతీయ స్థాయిలో భారీ గుర్తింపు ● అత్యధిక ప్రభావం చూపే సరికొత్త ప్రచార నమూనాకు శ్రీకారం ● మంత్రి కందుల దుర్గేష్, పర్యాటక శాఖ ఉన్నతాధికారులు అజయ్ జైన్, ఆమ్రపాలి కాట**

ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగాన్ని కేవలం కొన్ని ప్రసిద్ధ ప్రదేశాలకే పరిమితం చేయకుండా, రాష్ట్రంలోని ప్రతి గ్రామీణ ప్రాంతాన్ని ఒక విశిష్ట పర్యాటక కేంద్రంగా మార్చడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కందుల దుర్గేష్ స్పష్టం చేశారు.పర్యాటక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్, ఎండి ఆమ్రపాలి కాటల పర్యవేక్షణలో 'వాలంటీర్ యాత్ర' సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న డిజిటల్ క్యాంపెయిన్ అనూహ్య ఫలితాలను సాధించిందని ఆయన హర్షం వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళ్తే .. ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ రాష్ట్రంలోని అపురూపమైన పర్యాటక ప్రాంతాలను, గ్రామీణ సంస్కృతిని జాతీయ స్థాయిలో ప్రమోట్ చేసేందుకు 'వాలంటీర్ యాత్ర' సంస్థతో కలిసి చేపట్టిన వినూత్న ప్రచార కార్యక్రమం అద్భుత ఫలితాలను సాధించింది. కేవలం వాణిజ్య ప్రకటనలకే పరిమితం కాకుండా, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా క్షేత్రస్థాయి అనుభవాలను ప్రజల్లోకి తీసుకెళ్లడం ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం.

**రెండు దశల్లో సత్ఫలితాలనిచ్చిన పర్యాటక ప్రయాణం**

రెండు దశల్లో సాగిన పర్యాటక ప్రయాణం సత్ఫలితాలనిచ్చింది. ఢిల్లీ, రాజస్థాన్, అస్సాం, మహారాష్ట్ర, తెలంగాణ, ఉత్తరప్రదేశ్,మధ్యప్రదేశ్ కు 11 మంది ప్రముఖ సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్లు మొదటి దశలో 2025 డిసెంబర్ 13 నుండి 20 వరకు వారం రోజుల పాటు విశాఖపట్నం -- అరకు వ్యాలీ -- లంబసింగి ప్రాంతాల్లో పర్యటించారు. వీరి ద్వారా సుమారు 80-100 అత్యుత్తమ నాణ్యత కలిగిన వీడియోలు, డ్రోన్ షాట్లు, సినిమాటిక్ ట్రావెల్ ఫిల్మ్స్ తో రూపొందిన 80-100 కంటెంట్ వీడియోలు సుమారు 40 లక్షల మందికి పైగా వీక్షకులను ఆకట్టుకున్నాయి. వీరికి సోషల్ మీడియాలో 3 నుండి 6 లక్షల మంది ఫాలోవర్లు ఉండటంతో రాష్ట్ర పర్యాటక ప్రాంతాలు దేశవ్యాప్తంగా గుర్తింపు పొందాయి.. 2026 జనవరి 13-17 వరకు కోనసీమ సంక్రాంతి సంబరాలు, సంక్రాంతి పండుగ వైభవాన్ని చాటిచెప్పేలా కోనసీమలో రెండవ దశ పర్యటన సాగింది. అయోధ్య, కోల్‌కతా, ముంబై, ఒడిశా వంటి నగరాల నుండి వచ్చిన ఇన్ఫ్లుయెన్సర్లు భోగి మంటలు, ప్రభల తీర్థం, స్థానిక ఆచారాలను స్వయంగా అనుభవించి సోషల్ మీడియాలో పంచుకున్నారు. ఆత్రేయపురం, అంతర్వేది, రాజమండ్రి వంటి ప్రాంతాల అందాలను వీరు అద్భుతంగా ఆవిష్కరించారు. ఈ దశలో కేవలం 30 రీల్స్ ద్వారానే 5 మిలియన్ల వ్యూస్ లభించాయి. ప్రధానంగా కోనసీమ ప్రభల తీర్థాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్లడంలో వీరి కృషి అభినందనీయం.

**ఆర్థికంగా ఊతమిస్తున్న కొత్త నమూనా**

సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆలోచనలతో పర్యాటక మంత్రి కందుల దుర్గేష్ నేతృత్వంలో పర్యాటక శాఖ అధికారులు సాంప్రదాయ భారీ ప్రకటనల ఖర్చు లేకుండా, సోషల్ మీడియా ఇన్ఫ్లుయెన్సర్ల ద్వారా చేపట్టిన ఈ ప్రచారం వల్ల గత నెల రోజుల్లోనే 1,000కి పైగా బుకింగ్ ఎంక్వైరీలు సాధించారు. వీటిని వెంటనే రాష్ట్రంలోని రిజిస్టర్డ్ టూర్ ఆపరేటర్లకు బదిలీ చేయడం ద్వారా స్థానిక హోమ్‌స్టేలు, గిరిజన గైడ్లు మరియు స్థానిక కళాకారులకు నేరుగా ఉపాధి లభించింది. తద్వారా పర్యాటక శాఖ అత్యంత నాణ్యమైన కంటెంట్ బ్యాంక్‌ను రూపొందించుకోవడే గాక స్థానిక ఆర్థిక వ్యవస్థకు చేదోడుగా నిలిచింది.

**భవిష్యత్ ప్రణాళిక**

ఈ ప్రయోగం విజయవంతం కావడంతో, రాష్ట్రవ్యాప్తంగా



'ఆర్ట్ విలేజ్‌ల' (కళా గ్రామాలు) అభివృద్ధికి, హోమ్‌స్టే నెట్‌వర్క్ విస్తరణకు పర్యాటక శాఖ, వాలంటీర్ యాత్ర సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు విశాఖ సర్క్యూట్ లో 80, కోనసీమ సర్క్యూట్ లో 30 మొత్తంగా 11 వీడియోలు రూపొందించగా 9 మిలియన్లకు పైగా ప్రజలు వీటిని వీక్షించడం విశేషం. ఈ క్రమంలో వచ్చిన రెస్పాన్స్ ను చూసి రాబోయే రోజుల్లో మరిన్ని అద్భుత ప్రదేశాలను ఈ తరహాలోనే ప్రమోట్ చేయనున్నారు. ఈ పర్యాటక విశేషాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ అధికారిక సోషల్ మీడియా పేజీల్లో వీక్షించవచ్చని పర్యాటక శాఖ అధికారులు తెలిపారు.

# పాకాల బీచ్ ఫెస్టివల్‌తో తీరానికి కొత్త శోభ

**● రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక బీచ్‌ల్లో పాకాల బీచ్‌ను ఒకటిగా అభివృద్ధి ● ఈ నెల 14, 15 తేదీల్లో పాకాల బీచ్‌లో రెండు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్ ● ఫెస్టివల్ ఏర్పాట్లలో భాగంగా ఏవీ విడుదల, బీచ్‌లో పారిశుద్ధ్య పనుల్లో మంత్రి,కలెక్టర్**

సూర్యప్రతినిధి, ఒంగోలు : రాష్ట్రంలో 100 ప్రముఖ పర్యాటక బీచ్ ల్లో పాకల బీచ్ ఒకటిగా అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు పాకల బీచ్ ఫెస్టివల్ ను అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సింగరాయకొండ మండలం, పాకల బీచ్ లో ఈ నెల 14, 15 తేదేల్లో జరగనున్న బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఆదివారం ఉదయం మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలతో కలసి ఏవీ ని విడుదల చేసిన అనంతరం బీచ్ లో పారిశుధ్య పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, 2014-19 మధ్య కాలంలో విశాఖపట్నం బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆ బీచ్ లో వున్న విధంగా పారమిట్ వాల్, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి అప్పటి జిల్లా కలెక్టర్ తో చర్చించి నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 100 ప్రముఖ పర్యాటక బీచ్ ల్లో పాకల బీచ్ ఒకటిగా అభివృద్ధి చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రాంతంగా పాకల బీచ్ ను కూడా గుర్తించి యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పాకల బీచ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రోమో గా వాడుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే పాకల బీచ్ ఫెస్టివల్ లో హెలికాప్టర్ రైడింగ్, బోట్ రైడింగ్, పారా రైడింగ్, బీచ్ వాలీ బాల్, బీచ్ కబడీ వంటి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్ వంటివి ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ బీచ్ ను అభివృద్ధి చేసిన తర్వాత జిల్లాలోని అన్నీ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో సందర్శకులు రావడం జరుగుచున్నదన్నారు. గత నెల సంక్రాంతి సమయంలో రోజుకు సుమారు 10 వేల మంది వరకు ఈ పాకల బీచ్ కు రావడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ బీచ్లో బే వాచ్ టవర్ ను ఏర్పాటు చేసి వచ్చే సందర్శకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం వలన ఈ సంవత్సరం ఒక్క మరణం కూడా సంభవించలేదని మంత్రి గుర్తు చేశారు. అత్యంత సురక్షిత బీచ్ గా పాకల బీచ్ ను అభివృద్ధి చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పాకల బీచ్ ప్రాముఖ్యత ను తెలియ చేసే కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు గారిచే 9వ తేదీఒంగోలులో కర్టన్ రైజర్ ప్రోగ్రాం, అలాగే 10వ తేదిన సంభందిత శాసన సభ్యుల ఆధ్వర్యంలో కందుకూరు, కనిగిరి, పొదిలి లో 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని మంత్రి వివరించారు. 14వ తేదీ ఉదయంన పాకల బీచ్ ఫెస్టివల్ ను ప్రారంభించు కోవడం జరుగుతుందన్నారు. పాకల బీచ్ ఫెస్టివల్ అద్భుతంగా నిర్వహించేలా అన్నీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా ప్రజలు కుటుంబ సమేతంగా ఈ బీచ్ ఫెస్టివల్ కు హాజరై సంతోషంగా గడపాలని ఈ సందర్భంగా మంత్రి ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ, ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే పాకల బేచ్ ఫెస్టివల్ సందర్భంగా కర్టన్ రైజర్గా రూపొందించిన వీడియో ప్రోమో ను ఈ రోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పర్యాటక బీచ్ గా పాకల బీచ్ ను మరింతగా అభివృద్ధి చేసేందుకు బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. బీచ్ ను ఒకసారి అభివృద్ధి చేసి సదుపాయాలు కల్పిస్తే ప్రజలంతా బీచ్ ను సందర్శించి ఎంతో ఆనందంగా, సంతోషంగా గడుపుతారన్నారు. ఈ పాకల బీచ్ లోతు తక్కువతో సురక్షిత బీచ్ అని కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ లో సందర్శకులను అలరించే, ఉత్సాహ పరిచే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, వాటర్, బీచ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలు ఈ బీచ్ ఫెస్టివల్ కు హాజరై సంతోషంగా గడపాలని కోరారు. ఏపి మారి టైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల



సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ నెల 14, 15న రెండు రోజుల పాటు నిర్వహించే పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా స్వచ్ఛ పాకల కార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకుని వివిధ కళాశాల విద్యార్థులను భాగస్వాములు చేసి బీచ్ ను శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంత శుభ్రంగా ఉంటే అంత ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రకాశం జిల్లా లో పర్యాటకంగా మంచి అనుకూలమైన బీచ్ పాకల బీచ్ అని అన్నారు. జిల్లా లోని అన్నీ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ పాకల బీచ్ ఫెస్టివల్ ల్లో పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు. ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డా నూకసాని బాలాజీ మాట్లాడుతూ, భవిష్యత్ లో పాకల బీచ్ రాష్ట్రంలో అభివృద్ధి చెందిన మొదటి పది బీచ్ లో పాకల బీచ్ ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పాకల బీచ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రచార వాహనాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకులు మల్లికార్జున రావు, పర్యాటక శాఖ మేనేజర్ నాంచారయ్య, ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, పాకల గ్రామ సర్పంచ్ శేఖర్, వివిధ శాఖల అధికారులు తదతరులు పాల్గొన్నారు.

## దేవునికి ఎవరూ పాలకులు కాదు



సూర్యప్రతినిధి, ఒంగోలు : వైసీపీ హయాంలో కాసుల కక్కుర్తితో తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా.డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఆదివారం ప్రకాశం జిల్లా సింగరాయకొండలో శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమంలో మంత్రి డిఎస్ బీవీ స్వామి, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పోరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ...దేవునికి ఎవరు పాలకులు కాదు, మనం ధర్మకర్తలం మాత్రమే. స్వామి వారి ఉత్సవాలు, కైంకర్యాలు ఆగమ శాస్త్రం ప్రకారం నిర్వహించాలి.భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పనకు నూతన ఆలయ అభివృద్ధికి ధర్మకర్తల మండలి కృషి చేయాలి.వైసీపీ హయాంలో కాసుల కక్కుర్తి తో తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు.నెయ్యిలో కల్తీ జరిగిందని స్వయంగా నాటి టీటీడీ చైర్మన్ వై వి సుబ్బారెడ్డి ఒప్పుకున్నారు. మరో వైపు జగన్ నిస్సిగ్గుగా కల్తీ జరగలేదని అబద్ధాలు మాట్లాడున్నారు. వెంకటేశ్వర స్వామితో పెట్టుకుంటే ఎంతటి వారైనా తగిన మూల్యం చెల్లించక తప్పదని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు.

## కృష్ణమ్మ ఒడిలో కవితా నీరాజనం




ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : ప్రకృతి ఒడిలో సాగే సాహిత్య సమ్మేళనాలు సమాజానికి కొత్త దిశానిర్దేశం చేస్తాయని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. ఆదివారం విజయవాడ భవానిపురం సమీపంలోని హరిత బెర్మ్ పార్కు వద్ద ఎన్టీఆర్ జిల్లా యంత్రాంగం, ఏపీ పర్యాటక శాఖ, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన "కృష్ణా తీరం కవితా హారం" కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. లక్ష్మీశతో కలిసి 'బోధిసిరి' నౌకలో ప్రయాణిస్తూ, 51 మంది కవులు వినిపించిన కవితలను ఆసక్తిగా ఆలకించారు. కృష్ణమ్మ అలల పైన కదులుతున్న పడవలో కవి సమ్మేళనం జరగడం ఒక కొత్త ఒరవడికి నాంది అని మంత్రి దుర్గేష్ అభివర్ణించారు. అమరావతి ఒడిలో ప్రవహించే కృష్ణమ్మకు ఈ తరం కవులు సమర్పించిన కవితా హారతి ఇది అని ఆయన కొనియాడారు. ఈ సందర్భంగా మంత్రి దుర్గేష్ పలు కీలక అంశాలను వెల్లడించారు. త్వరలోనే నంది నాటకోత్సవాలు నిర్వహించి, నంది అవార్డులను అందజేస్తామని హామీ ఇచ్చారు. గత ప్రభుత్వ హయాంలో కుంటుపడిన సాంస్కృతిక రంగాన్ని గాడిలో పెడుతున్నామని, ఉగాది పురస్కారాలు, కందుకూరి పురస్కారాలను ఘనంగా అందజేస్తామన్నారు. శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో మహాకవి తిక్కన విగ్రహ ఏర్పాటుపై ఇప్పటికే సీఎం చంద్రబాబు నాయుడుతో చర్చించామని, త్వరలోనే తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.ఇదే తరహాలో పెన్నా, గోదావరి నదీ తీరాల్లో సాహిత్య కార్యక్రమాలు చేపడతామని, ముఖ్యంగా దేవీపట్నం నుండి పాపికొండలు వెళ్లే లాంచీలో త్వరలోనే కవి సమ్మేళనం నిర్వహిస్తామన్నారు. సమకాలీన సమాజంలోని అట్టడుగు వర్గాల ఆవేదనను ప్రతిబింబించేలా సాగిన ఈ కవితలను వీడియో డాక్యుమెంటేషన్ ద్వారా డిజిటలైజ్ చేసి భావితరాలకు అందించనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. కవులు, కళాకారుల ఆత్మగౌరవాన్ని కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. రాజకీయ విమర్శల మధ్య ఇలాంటి సాహిత్య వేదికలు తమకు మానసిక శాంతిని, సమాజ సేవకు పునరంకితమయ్యే స్ఫూర్తిని ఇస్తాయని మంత్రి దుర్గేష్ చమత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ముంబై నుంచి వచ్చిన 51 మంది కవులను మంత్రి దుర్గేష్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జిల్లా యంత్రాంగం, మల్లెతీగ సంస్థ ప్రతినిధులు మరియు సాహిత్య అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సింహపురిలో అభివృద్ధి ప్రభంజనం



నెల్లూరు సిటీ నియోజకవర్గంలో అభివృద్ధి జాతర కొనసాగుతోంది. ప్రజల ఆరోగ్యానికి, ఆహ్లాదానికి పెద్దపీట వేస్తూ మంత్రి నారాయణ,ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి చేపట్టిన 'పార్కుల పండగ' సరికొత్త చరిత్రను లిఖిస్తోంది.యలమవారిదిన్నెలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు స్థానికుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపాయి..60 లక్షల వ్యయంతో అన్ని రకాల హంగులతో, పచ్చదనంతో కళకళలాడుతున్న యలమవారిదిన్నె పార్కును మంత్రి నారాయణ, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి , వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ తో కలిసి ప్రారంభించారు.ప్రజల దాహార్తిని తీర్చేందుకు అత్యాధునిక వాటర్ ప్లాంట్‌ను జాతికి అంకితం చేశారు.పార్కులోని ఓపెన్ జిమ్‌లో మంత్రి మరియు ఎమ్మెల్యే స్వయంగా కసరత్తులు చేసి, ప్రజలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని పిలుపునిచ్చారు.చిన్నపిల్లలతో కలిసి ఆడుతూ, వారికి చాక్లెట్లు పంపిణీ చేస్తూ మంత్రి నారాయణ గారు సరదాగా గడిపారు.అభివృద్ధి ప్రదాతలకు స్థానిక ప్రజలు బాణసంచా , డప్పు వాయిద్యాలతో బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ 2014లోనే నెల్లూరు అభివృద్ధికి పునాదులు వేశాం అని.. గత పాలకులు రాష్ట్రాన్ని పది లక్షల కోట్ల అప్పుల్లో ముంచి, అభివృద్ధిని గాలికి వదిలేశారన్నారు.. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి అపార అనుభవంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెడుతున్నాం అని. గత ప్రభుత్వం నిలిపివేసిన ప్రతి పనిని మళ్ళీ పూర్తి చేస్తున్నాం అని తెలిపారు.. ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి అభివృద్ధి కాంక్ష అభినందనీయం అని.. కార్పొరేషన్ పరిధిలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి, నెల్లూరును ఒక అత్యుత్తమ స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దుతున్నామని మంత్రి తెలిపారు.అనంతరం రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత నెల్లూరు ఈ స్థాయిలో అభివృద్ధి చెందిందంటే అది కేవలం మంత్రి నారాయణ గారి వల్లే సాధ్యమైందని.. ఆయన ఒక నిత్య కృషీవలుడన్నారు... పేదల కష్టాలు స్వయంగా చూసిన వ్యక్తి కాబట్టే ప్రజల అవసరాలు ఆయనకు తెలుసని.. రాజధాని నిర్మాణ బాధ్యతను సీఎం గారు నారాయణ సార్‌కే అప్పగించారంటే ఆయన నిబద్ధత ఎలాంటిదో అర్థం చేసుకోవచ్చున్నారు.. అటువంటి నాయకుడు నెల్లూరు ఎమ్మెల్యేగా ఉండటం సింహపురి వాసుల అదృష్టం అని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో 13వ డివిజన్ రాష్ట్ర వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్, కమిషనర్ నందన్, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్లపాక అనురాధ, నగర అధ్యక్షుడు మామిడాల మధు,13వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జి ఊటుకూరు చంద్ర,ప్రెసిడెంట్ కాయల తిరుపతి,జనరల్ సెక్రెటరీ కృష్ణ, స్థానిక జనసేన టిడిపి బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




# దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ విద్యార్థుల అస్వస్థతపై సిఎం సమీక్ష

● నేడు నివేదిక ఇవ్వాలని ఆదేశించిన ముఖ్యమంత్రి చంద్రబాబు ● నిర్లక్ష్యం వహించిన వారిపై కఠిన చర్యలకు ఆదేశం



ఏపీ స్టేట్ బ్యూరో, సూర్య ప్రధాన ప్రతినిధి : పోలవరం జిల్లా రంపచోడవరంలోని దేవరాపల్లి ఆశ్రమం బాలుర హాస్టల్ లో విద్యార్థుల అస్వస్థత ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సీఎంఓ అధికారులు, ఇతర అధికారులతో సమీక్ష చేశారు. పోలవరం జిల్లా రంపచోడవరం లోని దేవరపల్లి ఆశ్రమ బాలుర హాస్టల్ లో 92 మంది విద్యార్థులకు వాంతులు, కడుపునొప్పి, జ్వరం, డయేరియా లక్షణాలు కనిపించటంతో వారిని హుటాహుటిన మారేడుమిల్లి, రంపచోడవరం ఏరియా ఆస్పత్రులకు తరలించినట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. నిన్న ఉదయం అల్పాహారం తీసుకున్న తరువాత విద్యార్థులు కడుపు నొప్పి, వాంతులు రావటంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్టు తెలిపారు. ప్రస్తుతం అందరి ఆరోగ్య పరిస్థితి కుదుటపడిందని తెలిపారు. ఘటన జరిగిన వెంటనే హాస్టల్ తనిఖీకి వెళ్లి అక్కడి పరిస్థితులను కూడా అధ్యయనం చేసినట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలియచేశారు. హాస్టల్ లోని మిగిలిన విద్యార్థులకు కూడా ప్రాథమిక వైద్య పరీక్షలు నిర్వహించి డయేరియా లక్షణాలు ఉన్నవారికి చికిత్స అందించినట్టు వివరించారు. ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేయడంతో పాటు....ఆహార పదార్థాల, నీటి నమూనాలు కూడా సేకరించామని తెలిపారు. ఈ ఘటనపై విచారణ చేసేందుకు జాయింట్ ఇనస్పెక్షన్ కమిటీని కూడా నియమించామని అధికారులు ముఖ్యమంత్రికి



తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ...రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. ఎప్పటికప్పుడు విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిపై తనకు నివేదించాలన్నారు. ఘటనపై రేపటి లోగా పూర్తి నివేదికను తనకు అందజేయాలని కలెక్టర్ ను అదేశించారు. ఘటనకు కారకులపై శాఖా పరమైన చర్యలతో పాటు.....అవసరాన్ని బట్టి క్రిమినల్ చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సిఎం చంద్రబాబు ఆదేశాలు ఇచ్చారు.

## వెన్నూరు విద్యార్థి జాతీయ విజయం !

### గోల్డ్ మెడలిస్టు ప్రసన్నకు మంత్రి డోలా అభినందన



సూర్యప్రతినిధి, ఒంగోలు : ఢిల్లీలోని మహర్షి దయానంద్ యూనివర్సిటీలో ఈ నెల 2వ తేదీ నుంచి 7వ తేదీ వరకు నిర్వహించిన స్పెషల్ భారత్ ఒలింపిక్స్ షాట్ పుట్ పోటీల్లో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించిన ప్రకాశం జిల్లా కొండపి నియోజకవర్గానికి చెందిన వెన్నూరు జడ్పీ హైస్కూల్ విద్యార్థి వెలిది మారుతి ప్రసన్న కుమార్ ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఘనంగా అభినందించారు. తూర్పు నాయుడు క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి డోలా, ప్రసన్న కుమార్‌ను ప్రత్యేకంగా ప్రశంసిస్తూ, కఠిన సాధనతో జాతీయ స్థాయిలో విజయం సాధించడం గర్వకారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి ఇలాంటి ప్రతిభ వెలుగులోకి రావడం రాష్ట్రానికి గౌరవమని పేర్కొన్నారు. స్పెషల్ ఒలింపిక్స్ వేదికపై గోల్డ్ మెడల్ సాధించడం ద్వారా వెన్నూరు జడ్పీ హైస్కూల్ పేరు మాత్రమే కాదు, ప్రకాశం జిల్లా ప్రతిష్ఠను కూడా జాతీయ స్థాయిలో నిలబెట్టినట్టు మంత్రి తెలిపారు. భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలోనూ మరిన్ని విజయాలు సాధించాలని ప్రసన్న కుమార్‌ను ప్రోత్సహించారు. ఈ సందర్భంగా ప్రసన్న కుమార్‌కు ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని హామీ ఇచ్చిన మంత్రి, అతని విజయానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పోషించిన పాత్రను కూడా ప్రశంసించారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## నెయ్యిలో నాన్ వెజ్ లేదు..



అమరావతి : రాజకీయాల్లో ఉన్నవారు చాలా జాగ్రత్తగా మాట్లాడాలి. సోషల్ మీడియా ఉందన్న విషయాన్ని గ్రహించుకోవాలి. ఎందుకంటే ఏమాత్రం పొరపాటు మాట్లాడితే క్షణాల్లో వైరల్ అవుతుంది. సొంత సోషల్ మీడియా ప్రతి పార్టీకి ఉంది. పార్టీ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాదు.. ప్రత్యర్థులను సైతం టార్గెట్ చేస్తూ ఉంటుంది. అయితే ప్రధానంగా ఏపీలో మాత్రం నారా లోకేష్ సోషల్ మీడియాకు నిరంతరం టార్గెట్ అయ్యేవారు. రాజకీయాల్లోకి వచ్చిన కొత్తలో ఆయన గురించి సోషల్ మీడియాలో జరిగిన ప్రచారం అంతా ఇంత కాదు. చివరకు ఆయనకు వ్యక్తిగత టార్గెట్ చేసిన సందర్భాలే అధికం. గతంలో లోకేష్ ఏదైనా మాట్లాడితే తడబడే వారు. దానిని పట్టుకొని ప్రచారం చేసుకునేవారు. ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి పరిస్థితి అదే. గతంలో ఆయన మీడియా ముందుకు వచ్చేవారు. కానీ ఇప్పుడు ప్రతిపక్ష హోదా ఇవ్వలేదని చెప్పి శాసనసభకు వెళ్లడం లేదు. వారం వారం మీడియా ముందుకు వచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారు జగన్మోహన్ రెడ్డి.

**అదే తడబాటు..**

ఇటీవల జగన్ మాటల్లో తడబాటు కనిపిస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఎప్పుడైనా ఒక ప్రెస్ మీట్ పెట్టినా.. బయట ఏదైనా కార్యక్రమంలో మాట్లాడినా.. ట్రోల్స్ కు అవసరమయ్యే మెటీరియల్ అందిస్తున్నారు జగన్మోహన్ రెడ్డి. జగన్ మీడియా ముందుకు వస్తున్నారంటే మీమ్ మెటీరియల్ దొరుకుతుందన్న పాక్ వినిపిస్తోంది. తాజాగా లడ్డూ కల్తీ వ్యవహారం మీద జగన్ చేసిన కామెంట్.. మీమర్స్ కు కంటెంట్ ఇచ్చింది. నెయ్యిలో జంతు కొవ్వు లేదని సిబిఐ క్లీన్ చీట్ ఇచ్చింది అన్నది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాదన. ఇటీవల అదే విషయాన్ని చెప్పబోతూ తడబడ్డారు జగన్మోహన్ రెడ్డి. నెయ్యిలో నాన్ వెజ్ లేదు అంటూ వ్యాఖ్యానించారు. సరైన పదం దొరక్క ఆయన ఆ మాట వాడేసారు. తరువాత జంతు కొవ్వు అని సర్దుకున్నారు.

**అదే పనిగా ప్రచారం**

అయితే జగన్మోహన్ రెడ్డి నోటి నుంచి నాన్ వెజ్ అనే పదం రావడంతో మీమర్స్ తమకు పని చెప్పడం ప్రారంభించారు. నాన్ వెజ్ అంటూ ప్రచారం మొదలు పెట్టారు. మాటల తడబాటుతో దొరికిపోవడం జగన్మోహన్ రెడ్డికి కొత్త కాదు. గతంలో ఎన్నోసార్లు ట్రోలింగ్ కు గురయ్యారు. ఇప్పుడు భక్తుల మనోభావాలతో ముడిపడ్డ అంశంతో ఇలాంటి కామెంట్ చేయడంతో మరింత విమర్శలు పాలవుతున్నారు. ఒకవైపు ఏపీలో కూటమి.. మరోవైపు నేషనల్ మీడియా ఏకిపారేస్తోంది. ఇటువంటి సమయంలో జాగ్రత్తగా మాట్లాడాల్సింది పోయి.. ఇలా అడ్డదిడ్డంగా మాట్లాడడం ఏంటనే ప్రశ్న వినిపిస్తోంది.

## నెయ్యి కల్తీపై ప్రతి హిందువు బాధపడుతున్నాడు

### తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు



విశాఖపట్నం: తిరుమల లడ్డూ నెయ్యి కల్తీపై ప్రతి హిందువు బాధపడుతున్నాడని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అన్నారు. విశాఖలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. “కల్తీ జరిగిందని తితిదే మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పారు. మాజీ సీఎం జగన్ మాత్రం.. అసలు కల్తీనే జరగలేదంటారు. రసాయనాలతో నెయ్యి తయారు చేశారు. డబ్బుకు కక్కుర్తిపడి హిందువుల మనోభావాలను తాకట్టుపెట్టారు. ఈ వ్యవహారంలో జగన్‌ను బాధ్యుడిగా చేయాలి. నెయ్యి కల్తీ కేసులో అంతిమ లబ్ధిదారులపై చర్యలు తప్పవు. ఈ అంశంపై అసెంబ్లీలో తప్పకుండా చర్చిస్తాం” అని పల్లా శ్రీనివాసరావు అన్నారు.

## డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడేతో ఏపీకి ప్రయోజనం

### కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్



విశాఖపట్నం: ఇటీవల ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్‌తో ఏపీకి అనేక ప్రయోజనాలు కలగనున్నాయని కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. డేటా సెంటర్లకు ట్యాక్స్ హాలిడే ఇస్తున్నారని.. దీంతో ఏపీకి ప్రయోజనం చేకూరనుందని చెప్పారు. ఉద్యోగాలు పెరుగుతాయని.. తద్వారా అనేక డేటా సెంటర్లు రాష్ట్రానికి వచ్చే అవకాశముంటుందన్నారు. 16వ ఆర్థిక సంఘం ద్వారా అధిక శాతం నిధులు ఏపీకి వచ్చేలా నిర్ణయాలు తీసుకుంటామన్నారు. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు కృషితో ఎన్నో అద్భుత కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. విశాఖపట్నంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావుతో కలిసి పెమ్మసాని మాట్లాడారు. “దేశంలో సామాన్యుల నుంచి వ్యాపారులు వరకు అందరికీ ఉపయోపడేలా.. వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేలా బడ్జెట్ ఉంది. జీవిత బీమా, ఆరోగ్య బీమాపై పన్ను జీరో చేశారు. వస్తువుల ధరలు తగ్గించడం వల్ల ప్రజలకు భారం తగ్గుతుంది. రక్షణ రంగానికి కేటాయింపులను 21 శాతానికి పెంచారు. ఏడు హైస్పీడ్ రైలు కారిడార్లు ఏర్పాటు చేయబోతున్నారు. అందులో ఏపీ కూడా ఉంటుంది. వీబీజీ రామ్‌జీ పథకానికి మరో రూ.10వేల కోట్లు అదనంగా కేటాయించారు. జగన్ హయాంలో 90కి పైగా ప్రభుత్వ పథకాలు మరుగున పడ్డాయి. ఆయన అర్థంతరంగా ఆపేసిన పథకాలకు సంబంధించిన పనులకు వడ్డీలు చెల్లించి మరీ కూటమి ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది” అని పెమ్మసాని వివరించారు.

### పర్యాటక రంగంలో

# విప్లవాత్మక మార్పులకు శ్రీకారం !

● కొత్త యుగంలోకి అడుగుపెట్టిన ఆంధ్రప్రదేశ్ టూరిజం ● ఏపీ పర్యాటక రంగం గ్లోబల్ టూరిజం హబ్ వైపు అడుగులు
● 2024-29 పర్యాటక పాలసీతో ఏపీకి అంతర్జాతీయ గుర్తింపు ● చంద్రబాబు విజన్‌కు గ్లోబల్ ఇన్వెస్టర్ల మద్దతు
● అఖండ గోదావరి, గండికోట మెగా ప్రాజెక్టులు రెడీ ● సూర్యలంక బీచ్.. కోస్టల్ టూరిజంలో కొత్త అధ్యాయం
● అన్నవరం, అహోబిలం, సింహాచలం ఆలయాల సమగ్ర అభివృద్ధి ● బొర్రా గుహలు, నాగార్జున సాగర్ హబ్‌గా మారనున్నాయి
● సాంస్కృతిక వారసత్వ పరిరక్షణే లక్ష్యంగా అభివృద్ధికి పునాది



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ప్రకృతి అందాలు, ఆధ్యాత్మిక వైభవం, చారిత్రక వారసత్వం, ఆధునిక సౌకర్యాలు, సముద్ర తీరాలు, పర్వత ప్రాంతాలు, బౌద్ధ క్షేత్రాలు, అడ్వెంచర్ టూరిజం...అన్నింటినీ ఒకే రాష్ట్రంలో మేళవించిన ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పర్యాటక రంగంలో విప్లవాత్మక మార్పుల దిశగా దూసుకుపోతూ..ఇప్పుడు కొత్త యుగంలోకి అడుగుపెట్టనుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2024,29 పర్యాటక పాలసీ రాష్ట్ర టూరిజానికి కొత్త దిశను నిర్దేశించగా, అంతర్జాతీయ పెట్టుబడిదారులు, దేశీయ వ్యాపార వర్గాల నుంచి ఊహించని స్థాయిలో స్పందన లభిస్తోంది. కూటమి ప్రభుత్వం స్పష్టమైన విధానాలు, భారీ పెట్టుబడులు, ప్రైవేట్ భాగస్వామ్యంతో ఏపీ టూరిజాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక ఇంజిన్‌గా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన 2024-29 పర్యాటక పాలసీతో రాష్ట్ర టూరిజం రంగం కొత్త యుగంలోకి అడుగుపెట్టనుంది. అభివృద్ధి, పెట్టుబడులు, వారసత్వ పరిరక్షణను సమన్వయపరిచేలా రూపొందించిన ఈ పాలసీకి అంతర్జాతీయ పెట్టుబడిదారులు, దేశీయ వ్యాపార వర్గాల నుంచి విశేష స్పందన లభిస్తోంది. రాష్ట్రాన్ని గ్లోబల్ టూరిజం మ్యాప్‌పై బలంగా నిలబెట్టాలనే లక్ష్యంతో ప్రభుత్వం పలు ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులను ముందుకు తీసుకొస్తోంది. పర్యాటక రంగాన్ని రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో కీలక ఇంజిన్‌గా మార్చాలన్న దృక్పథంతో ప్రభుత్వం కొత్త విధానాలను అమలు చేస్తోంది. ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రెండ్లీ పాలసీ, పబ్లిక్,ప్రైవేట్ పార్ట్‌నర్‌షిప్ మోడల్, సింగిల్ విండో క్లియరెన్స్ వంటి చర్యలు పెట్టుబడిదారుల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయి. హోటల్స్, రిసార్ట్స్, అడ్వెంచర్ టూరిజం, బీచ్ టూరిజం, ఆధ్యాత్మిక పర్యటనల రంగాల్లో భారీ పెట్టుబడులు రానున్నాయని అధికారులు చెబుతున్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టిన అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ రాష్ట్ర టూరిజంలో కీలకంగా మారనుంది. గోదావరి నది పరివాహక ప్రాంతాన్ని టూరిజం కారిడార్‌గా అభివృద్ధి చేస్తూ రివర్ క్రూయిజ్‌లు, ఆధ్యాత్మిక కేంద్రాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వాటర్ స్పోర్ట్స్‌ను ప్రోత్సహించనున్నారు. ఇది స్థానిక ఆర్థిక వ్యవస్థకు కొత్త ఊపునివ్వడంతో పాటు గ్రామీణ ఉపాధి అవకాశాలను విస్తరించనుంది. ఇదే సమయంలో గండికోట పర్యాటక ప్రాజెక్టు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారు. ‘భారత గ్రాండ్ క్యాన్యాన్’గా పేరుగాంచిన గండికోటను ప్రపంచ స్థాయి టూరిజం హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. చారిత్రక కోట, ప్రకృతి అందాలు చెక్కుచెదరకుండా కాపాడుతూ అడ్వెంచర్ టూరిజం, హెరిటేజ్ వాక్‌లు, లైట్ అండ్ సౌండ్ షోలు నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. కోస్టల్ టూరిజంలో భాగంగా సూర్యలంక బీచ్ అభివృద్ధి ప్రాజెక్ట్ కీలకంగా నిలవనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో బీచ్ సదుపాయాలు, వాటర్ అడ్వెంచర్ స్పోర్ట్స్, రిసార్ట్స్, కుటుంబ విహార కేంద్రాల అభివృద్ధి ద్వారా సూర్యలంకను ప్రధాన ఆకర్షణగా తీర్చిదిద్దనున్నారు. దీంతో రాష్ట్ర తీరప్రాంత పర్యాటకానికి కొత్త గుర్తింపు లభించనుంది. ఆధ్యాత్మిక టూరిజానికి కూడా ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. అన్నవరం, అహోబిలం, సింహాచలం వంటి ప్రముఖ దేవాలయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని నిర్ణయించింది. భక్తుల సౌకర్యాలు మెరుగుపరుస్తూనే ఆలయాల సంప్రదాయాలు, పవిత్రతకు భంగం కలగకుండా ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. రహదారులు, వసతి సదుపాయాలు, పార్కింగ్, దర్శన సౌకర్యాల అభివృద్ధితో పాటు



ఆలయాల చుట్టూ ఉన్న ప్రాంతాలను పర్యాటకంగా తీర్చిదిద్దే ప్రణాళికలు అమలులోకి వస్తున్నాయి. ప్రకృతి అద్భుతాలకు అంతర్జాతీయ గుర్తింపు తెచ్చేలా బొర్రా గుహలు, నాగార్జున సాగర్ ప్రాజెక్టులు రూపుదిద్దుకుంటున్నాయి. బొర్రా గుహలను ఎకో టూరిజం కేంద్రంగా అభివృద్ధి చేస్తూ లైటింగ్, భద్రత, గైడెడ్ టూర్స్‌ను ప్రవేశపెట్టనున్నారు. నాగార్జున సాగర్ పరిసరాలను రిజర్వాయర్ ఆధారిత టూరిజం, బోటింగ్, చారిత్రక పర్యటనలతో ఆకర్షణీయంగా మార్చాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అన్ని ప్రాజెక్టుల వెనుక ఒకే లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. రాష్ట్రంలోని చారిత్రక, సాంస్కృతిక, సాంప్రదాయ విలువలను కాపాడుకుంటూనే, వాటిని ప్రజలకు మరింత అందుబాటులోకి తీసుకురావడం. అభివృద్ధి పేరుతో వారసత్వానికి నష్టం జరగకుండా పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. పర్యాటక రంగ విస్తరణతో రాష్ట్రంలో ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు భారీగా పెరగనున్నాయి. హోటల్ పరిశ్రమ, ట్రాన్స్‌పోర్ట్, గైడ్స్, స్థానిక హస్తకళలు, చిన్న వ్యాపారాలకు టూరిజం పెద్ద ఆసరాగా మారనుంది. మొత్తంగా చూస్తే, కొత్త పాలసీతో పాటు మెగా ప్రాజెక్టుల అమలుతో ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగం రాష్ట్ర అభివృద్ధికి శక్తివంతమైన ఆధారంగా మారే దిశగా సాగుతోంది.

**అఖండ గోదావరి ప్రాజెక్టు**

అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు, రూ.94 కోట్ల బడ్జెట్‌తో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి చెందాలనే లక్ష్యంతో రూపొందుతోంది. 125 సంవత్సరాల పురాతన హవెలాక్ బ్రిడ్జ్‌ను కేంద్రంగా చేసుకుని, నదీతీర పరిసరాల్లో విహారయాత్రలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఆధ్యాత్మిక అనుభవాలతో కూడిన సమగ్ర వాతావరణాన్ని సృష్టిస్తుంది. మొదటి దశలోనే 10 నుంచి 15 లక్షల మంది పర్యాటకులను ఆకర్షించి, 2035 నాటికి 35 లక్షల మందికి చేర్చే లక్ష్యంతో సాగుతోంది. 8 వేల ఉద్యోగాలు సృష్టించాలనేది లక్ష్యం. ఈ ప్రాజెక్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ కొత్త ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మారి, స్థానిక ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ఊతమిస్తుందని ప్రభుత్వం చెబుతోంది.

**ప్రకృతి సౌందర్యాల మధ్య గండికోట అద్భుత యాత్ర**

కడప జిల్లాలోని గండికోట కోట ‘ఇండియా గ్రాండ్ కాన్యాన్’గా ప్రసిద్ధి చెందిన ప్రదేశం. రూ.78 కోట్ల పర్యాటక ప్రాజెక్టుతో ప్రపంచ స్థాయి వీ×జజు (మీటింగ్స్, ఇన్సెంటివ్స్, కాన్ఫరెన్సింగ్, ఎక్సిబిషన్స్) సౌకర్యాలతో అలంకరించబడుతోంది. యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రాజెక్టుగా మారేందుకు శ్రీకారం చుడుతున్నారు. 1,100 ఎకరాల్లో స్టార్ హోటళ్లు, విహారయాత్రా మార్గాలు, అడ్వెంచర్ యాక్టివిటీలు అందుబాటులోకి తీసుకు రానున్నారు. పురాతన కోటలు, పెన్నారు నది గోడల మధ్య విస్తరించిన గోడలు, ట్రెక్కింగ్, రాక్ క్లైంబింగ్‌లతో కూడిన ఈ ప్రాజెక్టు, దేశవిదేశాల నుంచి పర్యాటకులను ఆకర్షించి, స్థానికులకు ఆదాయ స్థాయిలను పెంచుతూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగానికి కొత్త ఊపును ఇస్తుందని ప్రభుత్వం చెబుతోంది. గండికోటలో బుద్ధిజం సర్క్యూట్ అభివృద్ధి, బౌద్ధ ఆలయాలు, ధ్యాన కేంద్రాలతో ప్రపంచవ్యాప్త బౌద్ధ పర్యాటకులను ఆకర్షిస్తుంది.

**విహారయాత్రలకు ఆకర్షణీయంగా సూర్యలంక బీచ్**

బాపట్ల జిల్లాలోని సూర్యలంక బీచ్ ను రూ.98 కోట్లతో అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టుతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధ ‘బ్లూ ఫ్లాగ్’ సర్టిఫికేషన్‌కు అర్హత పొందేలా మార్పులు చెందుతోంది. ఈకో-టూరిజం హబ్ గా మార్చే ఈ ప్రయత్నం వాటర్ స్పోర్ట్స్, వాక్‌వేలు, గ్రీన్ ల్యాండ్‌స్కేపింగ్‌తో కూడిన సౌకర్యాలను అందిస్తుంది. 2025 అక్టోబర్ నాటికి పూర్తి అవుతుందని భావిస్తున్న ఈ ప్రాజెక్టు, బీచ్ లవర్స్‌కు అద్భుతమైన విహారయాత్రా అనుభవాన్ని అందించి, ఆంధ్ర తీరప్రాంత పర్యాటకానికి కొత్త ఆకర్షణగా మారుతుందని ప్రభుత్వ పెద్దలు చెబుతున్నారు. ఈ ప్రాంతం గోవాకు పోటీగా మారుతుందని పాలకులు చెబుతున్నారు.



**ఆధ్యాత్మిక శాంతికి అన్నవరం దేవస్థానం**

ఈస్ట్ గోదావరి జిల్లాలోని రత్నగిరి కొండపై ఏర్పాటైన శ్రీ సత్యనారాయణ స్వామి దేవాలయం తిరుపతి తర్వాత ఆంధ్రలో రెండో స్థానంలో నిలిచిన పవిత్ర క్షేత్రం. ధన-ఆరోగ్య-సమృద్ధికి సత్యనారాయణ వ్రతం ఇక్కడ ప్రసిద్ధి రోజూ వేలాది భక్తులు దర్శనం చేస్తారు. ద్రావిడ శైలి వాస్తుశిల్పం, చుట్టూ విస్తరించిన ఆకుపచ్చ పర్వతాల సౌందర్యం, పర్యాటకులకు ఆధ్యాత్మిక-ప్రకృతి మిశ్రమ అనుభవాన్ని అందిస్తూ, యాత్రా ప్యాకేజీల్లో ముఖ్య భాగంగా మారింది.

**ఆకాశానికి దగ్గరలో దైవ దర్శనం సింహాచలం దేవాలయం**

విశాఖపట్నం సమీపంలోని సింహాచలం కొండపైన 11వ శతాబ్ది వాస్తుశిల్పంతో ఏర్పడిన వరాహ లక్ష్మీ నరసింహ దేవాలయం. సముద్ర మట్టానికి 300 మీటర్ల ఎత్తులో ఉంది. చంద్రగుప్త కౌరవులు నిర్మించిన ఈ ఆలయం దర్శనాలకు రోజూ వేలాది భక్తులు వస్తుంటారు. ఉచిత, పెయిడ్ ఎంట్రీలతో సులభంగా దర్శనం చేసుకునే ఈ క్షేత్రం శీతాకాలంలో ప్రత్యేకంగా ఆకర్షణీయంగా మారి, పర్యాటకులకు ఆధ్యాత్మిక-ప్రకృతి మిశ్రమాన్ని అందిస్తుంది.

**ప్రకృతి అద్భుత్యాలు బొర్ర్రా గుహలు**

విశాఖపట్నం నుంచి 88 కిలో మీటర్ల దూరంలోని అరకు వ్యాలీకి సమీపాన అనంతగిరి కొండల్లో బొర్రా గుహలు 2 చదరపు కీలో మీటర్ల విస్తీర్ణంలో విస్తరించిన లైమ్‌స్టోన్ గుహలు. 45 మిలియన్ సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ గుహల్లో లైటింగ్ ఎఫెక్ట్స్, స్టాలక్టైట్-స్టాలగ్మైట్ ఏర్పాట్లు, పక్షులు-జంతువులు పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తాయి. ఎంట్రీ ఫీజు రూ.60 (వయోజనులు), కెమెరాలకు అదనపు ఛార్జీలు ఉంటాయి. ఈ గుహలు అడ్వెంచర్ ప్రియులకు, ప్రకృతి ఔత్సాహికులకు ఆదర్శవంతమైన పర్యాటక గమ్యంగా మారాయి.

**నాగార్జున సాగర్, చరిత్ర-ప్రకృతి సౌందర్యం సొంతం...**

కృష్ణా నదిపై భారతదేశంలోనే అతిపెద్ద మేసన్రీ డ్యాం. అంటే రాళ్లు, ఇటుకలు, కాంక్రీట్ వంటి బలమైన పదార్థాలతో నిర్మించిన ఆనకట్ట. ఇది నీటిని నిల్వ చేయడం, సాగునీటి సరఫరా, విద్యుత్ ఉత్పత్తి, లేదా వరద నియంత్రణ వంటి ప్రయోజనాల కోసం నదులపై నిర్మించబడింది. ఈ డ్యామ్ గురుత్వాకర్షణ శక్తి ఆధారంగా స్థిరత్వాన్ని కలిగి ఉంటుంది. అంటే దాని బరువు, బలమైన నిర్మాణం నీటి ఒత్తిడిని తట్టుకునేలా చేస్తుంది. నాగార్జున సాగర్ 124 మీటర్ల ఎత్తుతో 26 గేట్లతో ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధి. డ్యామ్ చుట్టూ విస్తరించిన రిజర్వాయర్, బోటింగ్, పిక్నిక్ స్పాట్‌గా ఆకర్షణీయం. సమీపంలోని బౌద్ధ శిల్పాలు చరిత్ర ప్రియులను ఆకర్షిస్తాయి. నల్గొండ, పల్నాడు జిల్లాల్లో (ఉమ్మడి ఆంధ్రప్రదేశ్) ఈ డ్యామ్ బయోడైవర్సిటీ హాబ్‌గా మారి, అడ్వెంచర్, రిలాక్సేషన్ కోసం పర్యాటకులకు అద్భుతమైన గమ్యంగా నిలుస్తోంది. నాగార్జున సాగర్‌లో బౌద్ధ స్థూపాలు, మ్యూజియం అభివృద్ధితో ఈ ప్రాజెక్టులు మొత్తం రాష్ట్రాన్ని ‘హెరిటేజ్ హాట్‌స్పాట్’గా మారుస్తాయి.

# ఏపీలో ఊపందుకున్న సాగునీటి ప్రాజెక్టులు

● 18 నెలల్లోనే రూ.23,793 కోట్ల ఖర్చు ● ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులొచ్చాయంటున్న రైతులు
● రూ.18 వేల కోట్ల పాత బిల్లులు క్రమేణా చెల్లింపులు

అమరావతి : రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మళ్లీ మంచిరోజులు వచ్చాయి. ఎన్డీయే ప్రభుత్వంలో తొలి 18 నెలల్లోనే సాగునీటి రంగంపై ఏకంగా రూ.23,793 కోట్లు ఖర్చు చేశారు. ఏపీలో వివిధ ప్రాజెక్టులు నిర్మాణంలో ఉన్నాయి. అయితే ప్రాధాన్య క్రమంలో తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు ఇచ్చే ప్రాజెక్టులను మొదట పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. దీంతో నిధుల కేటాయింపు, ఖర్చు, పర్యవేక్షణ, అవసరమైన సమస్యలను పరిష్కరించి నిర్దిష్ట గడువులోగా సంబంధిత పనులు పూర్తి చేసేవిధంగా ముందుకువెళ్తున్నారు.

గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఒక్క జలవనరుల శాఖలోనే ఏకంగా రూ.18 వేల కోట్ల బిల్లులు పెండింగులో పెట్టి వెళ్లింది. ఓ వైపు ఈ బిల్లులు చెల్లిస్తూనే మరోవైపు అనేక సాగునీటి ప్రాజెక్టులను గాడిలో పెడుతూ పనుల్లో వేగం సైతం పెంచారు. 2014-19 మధ్య రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు స్వర్ణయుగంగా పేర్కొంటారు. ఎందుకుంటే ఆ ఐదు సంవత్సరాల్లోనే రూ.11 వేల కోట్ల వరకు నీరు ప్రగతి పనులకు, మరో రూ.50 వేల కోట్లకు పైగా జలవనరుల శాఖకు ప్రభుత్వం ఖర్చు చేసింది. ప్రస్తుతం మళ్లీ ఆ దిశగా పనులు ఊపందుకున్నాయి.

**కుప్పానికి తొలిసారి నీరు** : హంద్రీ-నీవా కాలువ రాయలసీమలోని ఉమ్మడి జిల్లాల్లో పరుగులు తీస్తుంది. కృష్ణా వరద జలాలను 738 కిలోమీటర్ల వరకు తీసుకెళ్తుంది. కేవలం 2,200 క్యూసెక్కుల సామర్థ్యం ఉన్న ఈ కాలువను వెడల్పు చేయడంతో పాటు లైనింగు పనులు సైతం చేసి దాని ప్రవాహ సామర్థ్యం 3,850 క్యూసెక్కులకు పెంచారు. ఈ పనుల కోసం రూ.3,500 కోట్లను ఖర్చు చేశారు. ఈ కాలువ ద్వారా రాయలసీమలోని జిల్లాలకు ఈ సంవత్సరం 43 టీఎంసీలకు పైగా జలాలను విడుదల చేశారు. అందుభాగంగా కుప్పానికి మొదటిసారి నీటిని అందించారు. పునరావాసానికి రూ. వెయ్యి కోట్లు : అదేవిధంగా వెలిగొండ ప్రాజెక్టు మొదటిదశ పూర్తి చేయాలంటే ఇంకా నిర్మాణ పనులకోసం రూ.2,000 కోట్లకు పైగా ఖర్చు చేయాల్సిఉంది. అలాగే పునరావాసానికి దాదాపు రూ. వెయ్యి కోట్లు కావాలి. ఎన్డీయే ప్రభుత్వం వచ్చాక టన్నెళ్ల తవ్వకాల్లోని పెండింగు పనులతో పాటు లైనింగు పనుల వేగాన్ని సైతం పెంచారు. హెడ్ రెగ్యులేటర్ పనులను చేస్తున్నారు. 18 నెలల్లో 3,708 మీటర్ల మేర టన్నెల్ లైనింగు పూర్తయింది. ఫీడర్ కాలువ మరమ్మతులు లైనింగు కోసం ఏకంగా రూ.456 కోట్లు విడుదల చేశారు. ఎన్డీయే ప్రభుత్వంలో వెలిగొండపై ఇప్పటివరకు రూ.571 కోట్లను ఖర్చు చేశారు. పోలవరం ఎడమ కాలువ పనులు సైతం వేగవంతమయ్యాయి. ఈ ప్రాజెక్టులో గత వైఎస్సార్సీపీ హయాంలో ఒక్క శాతం పనులు కూడా చేయలేదు. ఓ వైపు ప్రధాన డ్యాం నిర్మిస్తున్నా ఎడమ కాలువ పనులు చేయకపోతే ఎలాంటి ఉపయోగం ఉండదు. ఎన్డీయే ప్రభుత్వంలో రూ.1,226 కోట్లతో కాలువలో వివిధ ప్యాకేజీలకు టెండర్లు



పిలిపించి పనుల వేగాన్ని పెంచారు. ఇప్పటివరకు రూ.900 కోట్ల విలువైన పనులు పూర్తయ్యాయి.

**‘జిందాల్’ సహకారంతో అక్కడ స్టాప్ లాగ్** : అలాగే 2024 ఆగస్టు నెలలో తుంగభద్ర ప్రాజెక్టులో 19వ గేటు కొట్టుకుపోయిన విషయం తెలిసిందే. ప్రాజెక్టుల మరమ్మతుల నిపుణుడు కన్నయ్యనాయుడిని పిలిపించి రాష్ట్ర ప్రభుత్వం మాట్లాడింది. చివరికి ‘జిందాల్’ సహకారంతో అక్కడ స్టాప్ లాగ్ గేటును యుద్ధ ప్రాతిపదికన ఏర్పాటు చేశారు. దీంతో నీళ్లు వృథా కాకుండా అడ్డుకోగలిగారు. అక్కడ 33 గేట్ల కాలపరిమితి ముగిసిపోవడంతో కొత్తగా గేట్లు ఏర్పాటు చేసేందుకు రూ.55 కోట్లను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసింది. పనులు సైతం ప్రారంభమయ్యాయి.

గత వైఎస్సార్సీపీ హయాంలో కాలువ, నది వరద కట్టలకు ఎలాంటి మరమ్మతులు లేవు. ప్రాజెక్టుల నిర్వహణకూ నిధులు కూడా ఇవ్వలేదు. ప్రస్తుతం ఎన్డీయే ప్రభుత్వం ధవళేశ్వరం బ్యారేజి, తుంగభద్ర డ్యాం, శ్రీశైలం రిజర్వాయర్, మైలవరం, గుండ్లకమ్మ, సోమశిల, గోరకల్లు, కండలేరు, అవుకు వంటి ప్రాజెక్టుల మరమ్మతులకు తొలి విడతగా రూ.610 కోట్లతో పనులు చేపట్టింది. అదేవిధంగా కాలువల పూడిక తీత, కాలువల లాకులు, నిర్వహణ, ఇతర నిర్మాణాల నిర్వహణ, మరమ్మతులకు సంబంధించి గడిచిన 2 సంవత్సరాల్లో 11,359 పనులకు రూ.878 కోట్లు కేటాయించింది. ఇప్పటికే రూ.400 కోట్లను సైతం వరకు ఖర్చు చేశారు. చింతలపూడి ఎత్తిపోతల పనులకు జాతీయ హరిత ట్రైబ్యునల్ నుంచి ఎలాంటి అనుమతులు లేవు. తాజాగా సుప్రీంకోర్టు తీర్పుతో ఈ ఇబ్బందులు తొలిగాయి.

# నేరం నాది కాదు

### నెయ్యి కల్తీ నిజమే నని తేల్చిన వైవీ సుబ్బారెడ్డి



న్యూఢిల్లీ : తిరుమల లడ్డులో కల్తీ జరిగింది వాస్తమేనని అందులో చాలా మంది వ్యక్తులు, అధికారుల ప్రమేయం ఉందని నాటి పాలక మండలి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి చెప్పటం చర్చనీయాంశమైంది. నాలుగేళ్లపాటు టీటీడీ ఛైర్మన్‌గా ఉన్నా కల్తీ నెయ్యి విషయం ఒక్కసారి కూడా ఆయన దృష్టికి రానేలేదనడం, కల్తీలో తన ప్రమేయం లేదనడం పులుకడిగిన ముత్యం అన్నట్టుగా అయన వ్యాఖ్యలు ఉన్నాయన్న వాదన వినిపిస్తోంది. నెయ్యిని రసాయనాలతో కల్తీ చేసినట్టు సిట్ చెప్పిందే తప్ప జంతు కొవ్వులు, చేప నూనె కలిసినట్టు ఎక్కడా చెప్పలేదని అడ్డగోలుగా బుకాయిస్తున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఆయన వాదన చూస్తుంటే హత్య చేసిన వ్యక్తి “హత్య జరగడం వాస్తవమే నేను కత్తితో పొడిచి చంపితే తుపాకీతో కాల్చారనడం తప్పు కదా’ అని దబాయించినట్లుగా ఉందన్న వాదన వినిపిస్తోంది. ‘నెయ్యి కల్తీ జరిగింది. పామాయిల్, పామ్‌కెర్నల్ ఆయిల్, కొన్ని ఇతర పదార్థాలతో నెయ్యి కల్తీ చేశారని సిట్ నివేదికలో తెలిపింది. కల్తీ నెయ్యి సరఫరాలో చాలా మంది వ్యక్తులు, కొందరు అధికారుల ప్రమేయం ఉందని, బయటి వ్యక్తుల (థర్డ్ పర్సన్స్) పాత్ర ఉందని చెప్పింది. వారి పేర్లు ఛార్జిషీట్‌లో ప్రస్తావించింది’ – దిల్లీలో విలేకర్లతో, ఒక ఇంగ్లిష్ ఛానల్‌తోనూ మాట్లాడుతూ వైవీ సుబ్బారెడ్డి చేసిన వ్యాఖ్యలివి. తిరుమల శ్రీవారి లడ్డు కల్తీ చేసి అడ్డంగా బుక్ అయినా నాటి ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి మహా అపచారానికి పశ్చాత్తాపడకుండా బుకాయిస్తున్న తీరు విస్మయానికి గురి చేస్తోంది. నిబంధనలు సడలించి నాణ్యత పెంచామని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. నిబంధనలు సడలించాకే భోలేబాబా డెయిరీ నకిలీ నెయ్యిని లక్షల కిలోలు సరఫరా చేసింది. సీ.ఎఫ్.టీ.ఆర్.ఐ నివేదికను తాను తొక్కిపెట్టానని ఘోరమైన అభియోగం చేస్తున్నారంటూ వైవీ సుబ్బారెడ్డి బుకాయిస్తున్నారు. నెయ్యి నాణ్యతపై నిజంగా సుబ్బారెడ్డికి శ్రద్ధే ఉన్నప్పుడు సీ.ఎఫ్.టీ.ఆర్.ఐకి పంపిన శాంపిళ్ల పరిస్థితేంటని అధికారుల్ని అడగకపోవటం ఏమిటనే ప్రశ్న తలెత్తుతుంది.

భోలేబాబా డెయిరీకి లక్షల కిలోల సరఫరా: కల్తీ నెయ్యి సరఫరా చేస్తున్నారని పరీక్షల్లో నిర్ధారణైన తర్వాత కూడా భోలేబాబా డెయిరీకి లక్షల కిలోల సరఫరాకు 2022 ఆగస్టు 29న ఆర్డరు ఇవ్వటం, అక్టోబరు 28 వరకూ ఆ డెయిరీ నెయ్యి సరఫరా చేయటం వాస్తవం కాదా అనేది సుబ్బారెడ్డి ఎందుకు చెప్పటం లేదు? కారకులెవరనే దానికి సమాధానం లేదు? ల్యాబ్ రిపోర్టు చూపించి, ఆ డెయిరీల నుంచి ఎక్కువ కమీషన్లు దండుకోవడానికే ఆ పరీక్షలు చేయించారన్న ఆరోపణలకు అయన వద్ద జవాబే లేదు.

AU SMALL FINANCE BANK A SCHEDULED COMMERCIAL BANK

# AU SMALL FINANCE BANK LIMITED A SCHEDULED COMMERCIAL BANK

నమోదిత కార్యాలయం: 19-ఎ, ధూలేశ్వర్ గార్డెన్, అజ్మీర్ రోడ్, జైపూర్ - 302001 (CIN:L36911RJ1996PLC011381)

## అనుబంధం {నియమం 8(1)} స్వాధీనతా ప్రకటన చూడండి

"ఫైన్‌కేర్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్", "ఎయు స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్" తో ఏప్రిల్ 01, 2024 నుండి విలీనం అయిందని రుణగ్రహీతలందరికీ మరియు ప్రజలకు తెలియజేయడానికి ఇది. అయితే, కింద సంతకం చేసిన వ్యక్తి "సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ [యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002)] కింద AU **స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (షెడ్యూల్డ్ కమర్షియల్ బ్యాంక్)** యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13 (12) మరియు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుంటూ, క్రింద పేర్కొన్న తేదీన డిమాండ్ నోటీసు జారీ చేశారు. దిగువ పట్టికలో ఇవ్వబడిన వివరాల ప్రకారం, ఆ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోపు రుణగ్రహీతలు ఆ నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని పిలుపునిచ్చారు: -

| రుణగ్రహీత పేరు / సహ-రుణగ్రహీత తనఖాదారు / హామీదారు / లోన్ అకౌంట్ నెం. | 13(2) నోటీసు తేదీ మరియు వ్యయం | స్వాధీనం చేసుకున్న తేదీ |
|---|---|---|
| (Loan A/C No.) 22660000126044 & 23660000420399,<br>షేక్ పంషాద్, షేక్ జావిద్ | 27-Mar-25 6,68,111/- 26-మార్చి-25 నాటికి ఆరు లక్షల అరవై ఎనిమిది వేల నూట పదకొండు రూపాయలు మాత్రమే | 3-Feb-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు సబ్-డివిజన్, ఏ.ఎస్.పేట మండలం, అనుసముద్రం గ్రామం, సర్వే నెం.93-బి, ఇంటి నెం.2-28 సమీపంలో ఉన్న, 10 అంకణాల లేదా 80 చదరపు గజాల విస్తీర్ణంలో గల స్థలం మరియు దానిపై నిర్మించిన ఇల్లు, ప్రస్తుతం ఇంటి నెం.2-28/1, ఆస్తి పన్ను అంచనా నెం.334, విద్యుత్ సర్వీస్ నెం.3411413001295, ఉమ్మడి రాకపోకల మార్గం, అన్ని సులభతర హక్కులు మరియు ఆ ఇంట్లో ఉన్న అన్ని స్థిరమైన వస్తువులు మరియు అమరికలతో కూడిన స్థిరాస్తి యొక్క పూర్తి భాగం, దీనికి సరిహద్దులు: తూర్పు: షేక్ చైనా మస్తాన్ ఇల్లు, పడమర: రాజా వీధి, ఉత్తరం: సయ్యద్ ఖాజా మస్తాన్ గుడిసె మరియు ప్రహరీ గోడ, దక్షిణం: షేక్ ప్యారిజోన్ బీబీ ఇంటి ప్రహరీ గోడ.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000383919,<br>షేక్ జంషుద్దిన్, షేక్ మహబూబ్ జాని | 17-Aug-24 5,88,204/- 13-ఆగస్టు-24 నాటికి ఐదు లక్షల ఎనభై ఎనిమిది వేల రెండు వందల నాలుగు రూపాయలు మాత్రమే | 3-Feb-26 |

**తనఖా పెట్టిన ఆస్తి వివరణ**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, ఆత్మకూరు సబ్-డిస్ట్రిక్ట్, ఏ.ఎస్. పేట మండలం, అనుసముద్రం గ్రామం, సర్వే నెం. 93-దీ, మసీదు వీధి, పాత ఇంటి నెం. 2-75లో గల 12 అంకణాల ఇంటి స్థలం. 12 అంకణాల విస్తీర్ణం గల ఇంటి స్థలం మరియు ఆ స్థలంలో నిర్మించిన పాత ఇంటి నెం. 2-75 మరియు పంచాయతీ అసెస్‌మెంట్ నెం. 370 గల ఇల్లు, గ్రౌండ్ ఫ్లోర్ 468 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. ఆ ఇంటికి విద్యుత్ సర్వీస్ నెం. 341141300748 ఉంది, అన్ని గృహోపకరణాలు, సాధారణ రాకపోకల మార్గం, అన్ని సులభతర హక్కులు మరియు ఆ ఇంటిపై ఉన్న అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో సహా. తూర్పు: పఠాన్ మస్తాన్ ఇల్లు, పడమర: షేక్ నూర్ మహమ్మద్ ఇల్లు, ఉత్తరం: ఇతరుల ఖాళీ స్థలం, దక్షిణం: పంచాయతీ రోడ్డు.

| | | |
|---|---|---|
| (Loan A/C No.) 22660000957250,<br>సయ్యద్ హబీబ్, సయ్యద్ అఫ్రోజ్ | 8-Jul-25 7,97,972/- 8-జూలై-25 నాటికి ఏడు లక్షల తొంబై ఏడు వేల తొమ్మిది వందల డెబ్బై రెండు రూపాయలు మాత్రమే | 3-Feb-26 |

న్యూఢిల్లీ : కాంగ్రెస్ ఎంపీ గౌరవ్ గొగోయ్ సతీమణి ఎలిజబెత్ గొగోయ్కు పాకిస్థాన్తో సంబంధాలు ఉన్నాయంటూ అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రపంచ వేదికలపై భారత్ను విమర్శించే పాక్ జాతీయుడు అలీ తౌఖీర్ షేక్తో ఆమెకు సంబంధాలు ఉన్నాయని తెలిపారు. ఆ ఏజెంట్ 2010-13 మధ్యకాలంలో 13 సార్లు భారత్కు వచ్చాడని, ప్రపంచవ్యాప్తంగా అతడు భారత వ్యతిరేక ప్రచారం చేశాడని పేర్కొన్నారు. ఆదివారం గువాహటిలో జరిగిన మీడియా సమావేశంలో ఈ మేరకు వ్యాఖ్యలు చేశారు.'పాకిస్థానీ ఏజెంట్ అలీతో గౌరవ్ గొగొయ్, ఆయన సతీమణి, బ్రిటన్ పౌరురాలైన ఎలిజబెత్కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. 2011లో అమెరికా నుంచి పాకిస్థాన్కు వెళ్లింది. అక్కడ పాక్ సంస్థ ఆమెకు ఉద్యోగం ఇచ్చింది. ఆ తర్వాత భారత్కు బదిలీ చేసింది. ఆమె జీతాన్ని అలీ చెల్లించాడు. ఎలిజబెత్ భారత్లోని ఒక సంస్థలో పనిచేస్తూ దేశానికి సంబంధించిన సమాచారాన్ని సేకరించి పాకిస్థాన్కు చేరవేశారు. ఆమె భారత్లోని రెండు సంస్థల్లో పనిచేస్తున్న సమయంలో తొమ్మిది సార్లు పాక్కు వెళ్లిందని అన్నారు' అని హిమంత బిశ్వ శర్మ తెలిపారు.

ఆ చిత్రం ఫొటోషాప్ అనుకున్నా : బిశ్వ శర్మ అలీ తౌఖీర్ షేక్ 2010 నుంచి 2013 మధ్య కనీసం 13 సార్లు భారత్ను సందర్శించారని అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ప్రధాని మోదీ అధికారం చేపట్టాక అలీ తౌకీర్ షేక్ భారత్కు రావటం మానేసినట్లు తెలిపారు. పాకిస్థాన్కు చెందిన ఉన్నతస్థాయి బృందాలతో కలిసి అలీ తౌఖీర్ షేక్, భారత పర్యటనకు వచ్చేవాడని చెప్పారు.'నేను సింగపూర్లో ఉన్నప్పుడు ఎంపీ గౌరవ్ గోగోయ్, కొంతమంది యువకులను పాకిస్థాన్ దౌత్య కార్యాలయానికి తీసుకెళ్తున్న ఫొటో వైరల్ అయింది. అప్పట్లో అబ్దుల్ బసిత్ భారత్లో పాకిస్థాన్ హై కమిషనర్గా ఉన్నారు. ఒక విధంగా గోగోయ్ పాకిస్థాన్ను చట్టబద్ధం చేయడానికి ప్రయత్నించారు. ఈ విధంగా మరే కాంగ్రెస్ నేత కూడా పాకిస్థాన్కు ప్రతినిధి బృందంతో వెళ్లినట్టు నాకు తెలియదు. మొదట ఈ చిత్రాన్ని ఫొటోషాప్ అనుకున్నా. కానీ కాంగ్రెస్ నేతలు దాన్ని సమర్థించడంతో నిజమని అర్థమైంది. అందుకే పూర్తి దర్యాప్తును ప్రారంభించాం' అని అసోం సీఎం అన్నారు.

గౌరవ్ రహస్యంగా పాకిస్థాన్కు : బిశ్వ శర్మ గౌరవ్ గొగోయ్ తన వివాహానికి ముందు 2013లో రహస్యంగా పాకిస్థాన్ వెళ్లారని హిమంత బిశ్వ శర్మ ఆరోపించారు. ఆ సమయంలో ఆయన అసోం సీఎం నివాసంలో ఉండేవారని అన్నారు. లాహోర్కు మాత్రమే వెళ్లేందుకు వీసా జారీ అయినప్పటికీ ఇస్లామాబాద్, కరాచీ సందర్శించినట్లు తెలిపారు. ఈ పర్యటన గురించి అసోం పోలీసులకు సమాచారం ఇవ్వలేదని చెప్పారు. తాను బస చేసిన 10 రోజుల పాటు డిజిటల్ ప్రపంచానికి దూరంగా ఉన్నారని ఆరోపించారు. అక్కడ ఆయనకు ఏదో రకమైన శిక్షణ ఇచ్చారని అనుమానిస్తున్నామని అన్నారు. ఆ పర్యటన తర్వాత ఆయన పార్లమెంటులో రక్షణ పరికరాలు, అణు విద్యుత్ ప్లాంట్లపై ప్రశ్నలు అడిగినట్లు పేర్కొన్నారు.

'కేంద్ర దర్యాప్తు సంస్థలకు బదిలీ చేస్తాం' : సిట్టింగ్ ఎంపీ, కాంగ్రెస్ ఉపనేత ఇలాంటి ఆరోపణల్లో ఉండటం చాలా తీవ్రమైన విషయమని అసోం సీఎం అన్నారు. 'ఈ కేసును అసోం పోలీస్ సిట్ దర్యాప్తు చేసింది. దీనిపై సీఐడీ పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. శనివారం ఆ దర్యాప్తు నివేదికను పరిశీలించిన కేబినెట్ ఈ అంశంపై జాతీయ స్థాయి సంస్థలు దర్యాప్తు చేయాలనే అభిప్రాయానికి వచ్చింది.ఈ కేసు దర్యాప్తును కేంద్ర హోంశాఖకు నివేదించాలని నిర్ణయించాం. హోం శాఖ నుంచి ప్రత్యుత్తరం రాగానే ఈ కేసును కేంద్రానికి బదిలీ చేస్తాం' అని అన్నారు.

సీఎం ఆరోపణలను ఖండించిన గొగోయ్ :మరోవైపు ఈ ఆరోపణలను గొగోయ్ ఖండించారు. దీనిని సూపర్ ఫ్లాప్ సూపర్ ఫ్లాప్ ప్రెస్ కాన్ఫరెన్స్ అని అభివర్ణించారు. ' ఈ శతాబ్దంలోనే అత్యంత ఘోరమైన ప్రెస్ కాన్ఫరెన్స్ను చవిచూసిన దిల్లీ, అసోం జర్నలిస్టులపై నాకు జాలి ఉంది . ఇది సి-గ్రేడ్ సినిమా కంటే దారుణంగా ఉంది. రాజకీయ చాకచక్య ముఖ్యమంత్రిగా పిలిచే వ్యక్తి ఇచ్చే అత్యంత బుద్ధిహీనమైన, బూటకపు పాయింట్లు. ఈ సూపర్ ఫ్లాప్ మా జోమోయ్ పరివర్తన్ యాత్రకు విరుద్ధంగా ఉంది. ఇది ముఖ్యమంత్రి, అతని కుటుంబ సభ్యులు ఆక్రమించిన 12,000 బిఘాల భూమిని వెలికితీయడంలో విజయవంతమైంది" అని కాంగ్రెస్ ఎంపీ గొగోయ్ ఎక్స్లో పోస్ట్ చేశారు.

# ఎఫ్ స్టీన్ ఫైల్స్‌లో దలైలామా

● ఇంకా ఎన్ని సంచలనాలు వెల్లడి కానున్నాయో? ● కళ్ళముందు కనిపిస్తున్న గొప్ప వ్యక్తుల నీలి లీలలు
● ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోన్న ఎఫ్ స్టీన్ వ్యవహారం



న్యూఢిల్లీ : భ్రమలు క్రమంగా తొలగిపోతున్నాయి. గొప్ప వ్యక్తుల నీలి లీలలు కళ్ళముందు కనిపిస్తున్నాయి. ప్రపంచాన్ని శాసించే వ్యక్తులు.. ప్రపంచ వ్యాప్తంగా గౌరవాన్ని పొందే వ్యక్తులు.. ప్రపంచ అధినేతలుగా ఉన్న వ్యక్తులు.. ఇలా అందరూ కూడా ఈ భాగోతంలో ఉన్నారు. కాకపోతే పేర్లు వచ్చినప్పుడు మాత్రమే వారంతా భుజాలు తడుముకుంటున్నారు.అమెరికాలో జరిగిన ఎఫ్ స్టీన్ వ్యవహారం ఇప్పుడు ప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. బిల్ గేట్స్, ట్రంప్.. ఇంకా చాలామంది వ్యక్తులు ఈ నీలి వ్యవహారంలో ఉన్నట్టు తెలుస్తోంది. బిల్ గేట్స్ ఇష్టానుసారంగా అనైతికమైన పనులకు పాల్పడ్డారు. ఆ క్రమంలో ఆయనకు సుఖ వ్యాధులు సోకాయి. దీంతో తన వ్యాధిని దాచిపెట్టి భార్య మిలిందాకు అత్యంత శక్తివంతమైన యాంటీబయాటిక్స్ ఇవ్వడం మొదలుపెట్టారు. చివరికి ఈ వ్యవహారం తెలియడంతో మిలిందా అతడి నుంచి దూరం జరిగింది. ఇప్పుడు బిల్గేట్స్ వ్యవహారం బయటపడడంతో.. అతడి మీద ఇప్పటివరకు జానం పెట్టుకున్న నమ్మకాలు మాయమవుతున్నాయి.బిల్ గేట్స్ వ్యాపారి కాబట్టి కక్కుర్తి పడి అలా చేశాడు అనుకోవచ్చు. ట్రంప్ స్త్రీ లోలుడు కాబట్టి ఆవేశపడ్డాడు అనుకోవచ్చు. కానీ ఈ ఫైల్స్ లో బౌద్ధ గురువు దలైలామా పేరు వినిపించడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. ఏకంగా ఆయన పేరును 169 సార్లు ఎఫ్ స్టీన్ ప్రస్తావించడం కలవరానికి గురి చేస్తోంది. దలైలామా బౌద్ధమత వ్యాప్తికి కృషి చేస్తున్నారు. టిబెట్ ను చైనా ఆక్రమించడాన్ని నిరసిస్తూ ఆయన కొంత కాలంగా చైనా తీరును తప్పుపడుతున్నారు. ఈ నేపథ్యంలో చైనా నుంచి ఆయనకు ప్రాణహాని ఉన్న నేపథ్యంలో ప్రవాస జీవితాన్ని గడుపుతున్నారు. ఈ క్రమంలోనే ఆయన పేరు ఎఫ్ స్టీన్ ఫైల్స్ లో రావడంతో చర్చ మొదలైంది...

ఎఫ్ స్టీన్ ఫైల్స్ లో దలైలామా పేరు రావడంతో ఆయన కార్యాలయం స్పందించింది.. " ఎఫ్ స్టీన్ ఫైల్స్ తో దలైలామాకు ఎటువంటి సంబంధం లేదు. ఆయన వ్యక్తిత్వ గౌరవానికి భంగం కలిగించే విధంగా కొంతమంది వ్యక్తులు ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారు. ఈ విధానం సరైనది కాదు. ఆయన ఎన్నడు కూడా ఎఫ్ స్టీన్ ను కలవలేదు. ఏ విషయం గురించి కూడా చర్చించలేదు. ఆయన ప్రస్తావన కూడా దలైలామా తీసుకురాలేదు. అనవసరంగా ఈ వివాదాల్లోకి ఆయనను లాగి ఇబ్బందికి గురి చేయకూడదని" దలైలామా కార్యాలయం పేర్కొంది.మరోవైపు ఎఫ్ స్టీన్ ఫైల్స్ లో పెద్ద పెద్ద వ్యక్తుల పేర్లు తెరపైకి వస్తున్న నేపథ్యంలో విపరీతంగా చర్చ నడుస్తోంది. ఈ స్థాయిలో పేర్లు బయటికి వస్తున్న క్రమంలో ఆ పెద్ద వ్యక్తులు ఏ స్థాయిలో అకృత్యాలకు పాల్పడ్డారోనని ప్రపంచ వ్యాప్తంగా చర్చ మొదలైంది. అయితే పెద్ద వ్యక్తులు మొత్తం ఇటువంటి చీకటి పనులు చేశారని.. ఇన్నాళ్లకు వారి అసలు నీలి వ్యవహారం బయటపడుతోందని నెటిజన్లు పేర్కొంటున్నారు.

# భారత్-ఫ్రాన్స్ మధ్య రాఫెల్ డీల్

114 జెట్‌లను కొనుగోలు చేసే అవకాశం



న్యూఢిల్లీ : భారత్, ఫ్రాన్స్ నుంచి 114 రాఫెల్ యుద్ధ విమానాలు కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ నెల చివర్లో ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మక్రాన్ పర్యటన ముందు డిఫెన్స్ అక్విజేషన్ కౌన్సిల్ దీనికి పచ్చజెండా ఊపే అవకాశం ఉంది. రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ అధ్యక్షతగా ఉన్న డిఫెన్స్ అక్విజేషన్ కౌన్సిల్ రాబోయే రోజుల్లో సమావేశం కానుంది. రక్షణ కార్యదర్శి నేతృత్వంలోని రక్షణ సేకరణ బోర్డు గత నెలలో ఇప్పటికే రాఫెల్ కనుగోలు ప్రతిపాదనను ఆమోదించింది. ఈ రాఫెల్ డీల్ ఓకే అయితే, భారత్ చరిత్రలోనే అతిపెద్ద యుద్ధ విమానాల సేకరణల్లో ఒకటిగా మిగులుతుంది. దీని విలువ సుమారుగా రూ. 3.25 లక్షల కోట్లు. ఇండియన్ ఎయిర్ఫోర్స్ తీవ్రమైన స్క్వాడ్రన్ల కొరతను ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో ఈ డీల్ కుదిరితే భారత వాయుసేన సామర్థ్యం మరింత పెరుగుతుంది. పశ్చిమ, ఉత్తర సరిహద్దుల్లో ఉద్రిక్తతలు పెరుగుతున్నాయి. భారత్కు 42 స్క్వాడ్రన్ల యుద్ధ విమానాలు కావాలి, కానీ ప్రస్తుతం 29 మాత్రమే ఉన్నాయి. ఈ డీల్లో 18 విమానాలను ఫ్లై అవే స్టేటస్లో కొనుగోలు చేసే అవకాశం ఉంది, మిగిలిన వాటిని భారత్లో తయారు చేస్తారు. దాదాపు 80 శాతం విమానాలను దేశీయంగా ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. మేక్ ఇన్ ఇండియా ఫ్రేమ్ వర్క్ కింద స్వదేశీ కంటెంట్ 60 శాతానికి చేరే అవకాశం ఉంది. ప్రస్తుత సమాచారం ప్రకారం, 88 సింగిల్ -సీట్, 26-ట్విన్ సీట్ వేరియంట్లను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ చేర్చుకుంటుంది. డస్సాల్ట్ ఏవియేషన్ స్థానిక తయారీ కోసం, భారతీయ ప్రైవేట్ రంగ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంది.రాఫెల్ జెట్లలో అధునాతన రాడార్స్, సెన్సార్లు ఉన్నాయి. ఇవి లాంగ్ రేంజ్ దాడి సామర్థ్యాన్ని కల్పిస్తాయి. మెటియోర్ బియాండ్ విజువల్ రేంజ్ క్షిపణి, స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణుల్ని రాఫెల్తో అనుసంధానించవచ్చు. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాఫెల్ సామర్థ్యం ప్రత్యక్షంగా చూశారు.

# బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత.. కనుమరుగవుతున్న మహిళా నేతలు!

● దశాబ్దాల పాటు ఇద్దరు మహిళలు పాలించిన బంగ్లాదేశ్ రాజకీయాల్లో శూన్యత ● రానున్న ఎన్నికల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య దారుణంగా పడిపోతున్న వైనం ● మతవాద శక్తుల నుంచి బెదిరింపులే ఇందుకు కారణమన్న వాదనలు
● షేక్ హసీనా ప్రవాసంలో ఉండగా, ఖలీదా జియా ఇటీవలే మరణం

ఒకప్పుడు దక్షిణాసియాలో మహిళా సాధికారతకు ప్రతీకగా నిలిచిన బంగ్లాదేశ్ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. దశాబ్దాల పాటు ఇద్దరు మహిళా దిగ్గజాల చుట్టూ తిరిగిన దేశ రాజకీయాల్లో ఇప్పుడు తీవ్రమైన శూన్యత నెలకొంది. 2024లో జరిగిన హింసాత్మక ఆందోళనల తర్వాత జరగనున్న తొలి ఎన్నికల్లో మహిళా ప్రాతినిధ్యం అత్యంత కనిష్ఠ స్థాయికి పడిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఒకప్పటి మహిళా ప్రధానులు షేక్ హసీనా (ప్రస్తుతం ప్రవాసంలో ఉన్నారు), ఖలీదా జియా (ఇటీవల మరణించారు) లేని లోటు రాజకీయపరంగా తీర్చలేనిది. దాదాపు మూడు దశాబ్దాలకు పైగా బంగ్లాదేశ్ రాజకీయాలను ఇద్దరు మహిళా నేతలు శాసించారు. బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బీఎన్పీ)కి నాలుగు దశాబ్దాలు నాయకత్వం వహించి, మూడుసార్లు ప్రధానిగా పనిచేసిన ఖలీదా జియా డిసెంబర్ 2025లో కన్నుమూశారు. మరోవైపు, ఐదుసార్లు ప్రధానిగా రికార్డు సృష్టించిన షేక్ హసీనా, 2024 జులైలో జరిగిన ప్రజా తిరుగుబాటు తర్వాత పదవీచ్యుతులై ప్రస్తుతం ప్రవాసంలో జీవిస్తున్నారు. ఈ ఇద్దరు కీలక నేతలు తెరమరుగు కావడంతో దేశ రాజకీయాల్లో మహిళల స్థానం ప్రశ్నార్థకంగా మారింది.

ఈ పరిణామం దేశంలో పెరుగుతున్న తీవ్రవాదం, మత ఛాందసవాదానికి అద్దం పడుతోందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.ప్రస్తుతం ప్రొఫెసర్ మహమ్మద్ యూనస్ నేతృత్వంలోని మధ్యంతర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 12న ఎన్నికలు జరగనున్నాయి. దేశంలోని 300 పార్లమెంటరీ స్థానాలకు గాను మొత్తం 1,981 మంది అభ్యర్థులు పోటీ చేస్తుండగా, వారిలో మహిళలు కేవలం 76 మంది మాత్రమే ఉండటం గమనార్హం. ఇది మొత్తం అభ్యర్థుల్లో 4 శాతం కన్నా తక్కువ. తీవ్రవాద శక్తుల నుంచి వస్తున్న బెదిరింపులు, భయానక వాతావరణం కారణంగానే రాజకీయ పార్టీలు మహిళలకు టికెట్లు ఇవ్వడానికి వెనుకాడుతున్నాయని నివేదికలు స్పష్టం చేస్తున్నాయి.ముఖ్యంగా, దేశంలోని అతిపెద్ద ఇస్లామిస్ట్ పార్టీ అయిన జమాత్-ఎ-ఇస్లామీ ఒక్క మహిళా అభ్యర్థిని కూడా నిలబెట్టకపోవడం ఈ ధోరణికి నిదర్శనంగా చెబుతున్నారు. హసీనా అనంతర యుగంలో ఛాందసవాద శక్తుల ప్రభావం పెరగడంతో మహిళలను రాజకీయంగా అణచివేస్తున్నారని, వారిని కించపరిచేలా ప్రచారం చేస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు."ఒకప్పుడు ఇద్దరు మహిళా నాయకులు దేశాన్ని నడిపించడం చూసి



గర్వపడ్డాను. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. మహిళా నేతలను అంచెలంచెలుగా పక్కకు నెట్టేస్తున్నారు" అని బంగ్లాదేశ్కు చెందిన ఓ కొత్త ఓటరు తన ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ఫలితం ఎవరికి అనుకూలంగా వచ్చినా, రాబోయే రోజుల్లో బంగ్లాదేశ్ను దాదాపు పూర్తిగా పురుషులే పాలించబోతున్నారన్నది స్పష్టం. పార్లమెంటులో మహిళల కోసం 50 సీట్లు రిజర్వ్ చేసినప్పటికీ, ప్రత్యక్ష ఎన్నికల్లో వారి ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గడం దేశ ఉదారవాద స్వభావానికే ప్రమాద సంకేతంగా మారింది.




## విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం డయల్ యువర్ సీఎండి

### శ్రీకారం చుట్టిన ఏపీఈపీడీసీఎల్ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి



విశాఖపట్నం : ఏపీఈపీడీసీఎల్ పరిధిలోని విద్యుత్ సంబంధిత సమస్యలను మరింత వేగవంతంగా పరిష్కరించే లక్ష్యంతో 'డయల్ యువర్ ఏపీఈపీడీసీఎల్ సీఎండి' విధానాన్ని ప్రవేశపెడుతున్నామని సంస్థ సీఎండి పృథ్వీతేజ్ ఇమ్మడి శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రతి సోమవారం నిర్వహించనున్న డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని ఈనెల 9 వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నామని తెలిపారు. సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, అనకాపల్లి, ఏ ఎస్ ఆర్ పాడేరు, రాజమహేంద్రవరం, కాకినాడ, డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు చెందిన విద్యుత్ వినియోగదారులు ఫోన్ నంబరు 8688400499 ద్వారా విద్యుత్ సంబంధిత సమస్యలను తెలియజేయవచ్చని వెల్లడించారు. విశాఖపట్నం ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ఉదయం 10.30 నుంచి 11.30 గంటల వరకు డయల్ యువర్ సీఎండి కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని తెలిపారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు, హెచ్చుతగ్గులు, కొత్త సర్వీసుల జారీలో జాప్యం, విద్యుత్ సరఫరా పునరుద్ధరణలో జాప్యం, ట్రాన్స్‌ఫార్మర్ల మార్పిడి, తదితర విద్యుత్ సంబంధిత సమస్యలపై ఫిర్యాదులను నేరుగా సీఎండి దృష్టికి తీసుకురావచ్చన్నారు. ఈ అవకాశాన్ని సంస్థ పరిధిలోని 11 జిల్లాల వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సీఎండి పృథ్వీతేజ్ విజ్ఞప్తి చేసారు.

## జాతీయ రహదారి పనుల్లో రాజీ వద్దు

- ఎన్ హెచ్ - 16 పనులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మిక తనిఖీ
- చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి అభివృద్ధి పనుల నాణ్యతపై స్వయంగా పరిశీలన



సూర్యప్రతినిధి, ఒంగోలు : చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారి (ఎన్ హెచ్-16 ) అభివృద్ధి పనులను ఆర్‌అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం జిల్లా శాంతినగర్ వద్ద కొనసాగుతున్న రహదారి విస్తరణ, అభివృద్ధి పనులను మంత్రి నేరుగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారి పై గుంతను తవ్వించి నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రహదారి నిర్మాణంలో ఉపయోగించిన పదార్థాలు, లేయర్ల బలం, ప్రమాణాలపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు మెరుగైన, సురక్షిత రహదారులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.రహదారుల పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సూచించారు.

## ఘనంగా కనకదుర్గమ్మ ఆలయ వార్షికోత్సవం



అమలాపురం: అమలాపురం గాంధీ నగర్ వేంచేసియున్న కనకదుర్గమ్మ అమ్మవారి 30వ వార్షికోత్సవం సందర్భంగా మాఘమాసం ఆదివారం సందర్భంగా భక్తులు అమ్మవారికి సారే, చీరను సమర్పించారు. వేలాదిమంది మహిళలు అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి పూలు, పలు రకాల స్వీట్లు, ప్రసాదాలు పిండి వంటలు, పువ్వులు పసుపు కుంకాలు చీరలను పళ్లెల్లో నెత్తి పైన మోస్తూ ఊరేగింపుగా తరలి వెళ్లారు. ఈ ఉరేగింపు వెంకటేశ్వర స్వామి ఆలయ వద్ద ప్రారంభించారు. గారపాటివారి వీధి, మహిపాలవీధి, గాంధీనగర్ మీదుగా కనకదర్గ అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. మహిళాలు ఎంతో భక్తుతో అమ్మవారికి సారే సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు రామేశ్వరవరపు రామప్రసాద్ అధ్వర్యంలోఅమ్మవారికి పూజలు చేశారు. అనంతరం అమ్మవారికి సమర్పించిన సారేను ప్రసాదాలు భక్తులకు పంపిణి చేశారు. ఆలయకమిటీ చైర్మన్ తిక్కిరెడ్డి ఆదినారాయణ అధ్వర్యంలో ఆలయకమిటీ సభ్యులు భక్తులు ప్రసాదాలు, గాజులు పంపిణి చేశారు. అనంతరం జరిగిన అన్నసమాధారాధనలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు

# గ్లోబల్ గేట్‌వే దిశగా అమరావతి !

- దేశ టెక్నాలజీ భవిష్యత్తుకు ఆంధ్రప్రదేశ్ కొత్త దిశ
- రాజధాని సందేహాలకు క్వాంటమ్ వాలీతో ప్రభుత్వం కౌంటర్
- అమరావతి భవిష్యత్తుకి ప్రభుత్వం స్పష్టమైన సంకేతం
- రాజధాని అభివృద్ధిపై రాజకీయ చర్చలకు కొత్త మలుపు




ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఒకప్పుడు రాజధాని కోసం పోరాడిన అమరావతి...ఇప్పుడు భవిష్యత్ టెక్నాలజీకి గేట్‌వేగా మారుతోంది. ప్రపంచం మొత్తం క్వాంటమ్ అంటూ కొత్త యుగంలోకి అడుగుపెడుతుంటే... ఆ యుగానికి భారతదేశం తరఫున తొలి జెండా పాతే పనిని అమరావతి చేపడుతోంది. భారతదేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీగా రూపుదిద్దుకుంటున్న ఈ ప్రాజెక్ట్ కేవలం ఒక టెక్ పార్క్ కాదు...ఇది ఒక విజన్, ఒక ఎకానమిక్ ఇంజిన్, ఒక జియోపొలిటికల్ స్టేట్‌మెంట్. సిలికాన్ వ్యాలీ అమెరికాకే కాదు...ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ భారతదేశానికి చిరునామా అవుతోంది. ఆ చిరునామా అమరావతి. ఇది కేవలం మరో ఐటీ ప్రాజెక్ట్ కాదు...దేశం టెక్నాలజీ చరిత్రలో కొత్త అధ్యాయం.భారతదేశంలో అత్యాధునిక సాంకేతిక రంగానికి కేంద్రంగా మారే దిశగా ఆంధ్రప్రదేశ్ మరో కీలక అడుగు వేసింది. దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీకి అమరావతిలో శంకుస్థాపన జరిగింది. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టు ద్వారా అమరావతిని గ్లోబల్ టెక్నాలజీ మ్యాప్‌పై నిలబెట్టే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, క్వాంటమ్ సెన్సార్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ వంటి అత్యాధునిక రంగాల్లో పరిశోధన, ఇన్నోవేషన్‌కు కేంద్రంగా క్వాంటమ్ వ్యాలీని అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా అమరావతిలో 133-క్విట్ క్వాంటమ్ కంప్యూటర్ను ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో చర్యలు చేపట్టారు. ఈ క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టుకు ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అన్టీ వంటి ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా ముందుకు రావడం విశేషం. ప్రభుత్వ,ప్రైవేట్,విద్యాసంస్థల సమన్వయంతో ఈ ప్రాజెక్టును అమలు చేయనున్నారు. పరిశోధన సంస్థలు, స్టార్టప్స్, ఇన్నోవేషన్ హబ్‌లకు అవసరమైన మౌలిక సదుపాయాలను ఒకే ప్రాంగణంలో కల్పించనున్నారు.రాజధాని అమరావతి అభివృద్ధి పనులు మళ్లీ ఊపందుకుంటున్న తరుణంలో క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు ప్రారంభం కావడం రాజకీయంగా, ఆర్థికంగా ప్రాధాన్యతను సంతరించుకుంది. అమరావతిని కేవలం పరిపాలనా రాజధానిగానే కాకుండా నాలెడ్జ్ అండ్ టెక్నాలజీ క్యాపిటల్ గా తీర్చిదిద్దాలన్న దిశగా ఇది కీలక ముందడుగుగా భావిస్తున్నారు. క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు ద్వారా రాష్ట్ర యువతకు ప్రపంచ స్థాయి నైపుణ్యాభివృద్ధి, హైఎండ్ ఉద్యోగ అవకాశాలు అందనున్నాయని అధికారులు చెబుతున్నారు. డిఫెన్స్, హెల్త్‌కేర్, ఫైనాన్స్, పరిశ్రమల రంగాల్లో క్వాంటమ్ టెక్నాలజీ వినియోగానికి ఇది దోహదపడనుంది. మొత్తంగా చూస్తే, అమరావతి క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు రాష్ట్ర అభివృద్ధికి మాత్రమే కాకుండా దేశ టెక్నాలజీ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే కీలక మైలురాయిగా నిలవనుంది.

**క్వాంటమ్ వ్యాలీతో అమరావతికి రాజకీయ పునర్జీవం**

రాజధాని అమరావతి భవితవ్యంపై రాజకీయంగా సాగుతున్న చర్చల నడుమ, రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయంతో ముందుకొచ్చింది. దేశంలోనే తొలి క్వాంటమ్ వ్యాలీకి అమరావతిలో శంకుస్థాపన చేయడం ద్వారా, రాజధాని అభివృద్ధిపై ఉన్న అనుమానాలకు ప్రభుత్వం టెక్నాలజీ రూపంలో స్పష్టమైన సమాధానం ఇచ్చినట్లైంది. క్వాంటమ్ కంప్యూటింగ్, క్వాంటమ్ కమ్యూనికేషన్, సైబర్ సెక్యూరిటీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి అత్యాధునిక రంగాల్లో పరిశోధనకు కేంద్రంగా క్వాంటమ్ వ్యాలీని అభివృద్ధి చేయనున్నారు. ఈ ప్రాజెక్టులో భాగంగా 133-క్విట్ క్వాంటమ్ కంప్యూటర్‌ను అమరావతిలో ఏర్పాటు చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. రాజధాని అభివృద్ధి విషయంలో గతంలో తీసుకున్న నిర్ణయాలపై తీవ్ర రాజకీయ విమర్శలు ఎదుర్కొన్న ప్రభుత్వం, ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీ ద్వారా అమరావతి పై తన కట్టుబాటును మరోసారి స్పష్టం చేసినట్టుగా రాజకీయ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. "అమరావతి తాత్కాలికం కాదు...భవిష్యత్తు రాజధానియే" అన్న సందేశాన్ని ఈ ప్రాజెక్టు ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నంగా దీన్ని చూస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టుకు ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అన్టీ వంటి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు భాగస్వాములుగా రావడం ప్రభుత్వం చెప్పుకుంటున్న మరో ప్రధాన బలం. గ్లోబల్ టెక్ కంపెనీల భాగస్వామ్యం ద్వారా అమరావతికి అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుందని, రాష్ట్రానికి పెట్టుబడులు పెరుగుతాయని అధికార వర్గాలు చెబుతున్నాయి. అయితే, ప్రతిపక్షం మాత్రం ఈ ప్రాజెక్టు పై సందేహాలు వ్యక్తం చేస్తోంది. గతంలో ప్రకటించిన పలు ప్రాజెక్టుల మాదిరిగానే ఇది కూడా కేవలం ప్రకటనలకే పరిమితమవుతుందా? లేదా వాస్తవంగా అమలులోకి వస్తుందా? అన్న ప్రశ్నలు లేవనెత్తుతోంది. రాజధాని నిర్మాణం పై స్పష్టమైన రోడ్‌మ్యాప్ ఇవ్వకుండానే ఇలాంటి హైటెక్ ప్రాజెక్టుల ప్రకటనలు చేయడం రాజకీయ ప్రచారమేనని విమర్శిస్తోంది. దీనికి ప్రభుత్వం మాత్రం స్పష్టంగా ప్రతిస్పందిస్తోంది. క్వాంటమ్ వ్యాలీ కేవలం రాజకీయ ప్రాజెక్టు కాదని, యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకువచ్చే దీర్ఘకాలిక అభివృద్ధి మోడల్ అని పేర్కొంటోంది. అమరావతిని నాలెడ్జ్ ఎకానమీకి కేంద్రంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేస్తోంది. రాజకీయ ఆరోపణలు, ప్రత్యారోపణల మధ్య, క్వాంటమ్ వ్యాలీ ప్రాజెక్టు అమలే ఇప్పుడు అసలైన పరీక్షగా మారింది. ఇది విజయవంతమైతే అమరావతి రాజకీయాల్లోనే కాదు, రాష్ట్ర అభివృద్ధి దిశలో కూడా గేమ్‌చేంజర్‌గా మారే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

**అసలు క్వాంటం కంప్యూటింగ్ అంటే ఏంటీ?**

మనం వాడుతున్న కంప్యూటర్లు, ఫోన్లు, బిట్స్ ఆధారంగా పని చేస్తాయి. అంటే చిన్నప్పుడు మీరు నేర్చుకున్న ద్విసంఖ్యామానం గుర్తుందా... అంటే ఎంత పెద్ద సంఖ్యలనైనా 0,1 రూపంలో రాయడం. వీటి ఆధారంగానే ఇప్పటి వరకు కంప్యూటర్, ల్యాప్‌టాప్, ఫోన్ పని చేస్తూ వచ్చాయి. ఇప్పుడు క్వాంటం కంప్యూటర్‌లో అలా కాదు. ఇక్కడ క్యూబిట్స్ ఆధారంగా పని చేస్తాయి. వీటి ప్రత్యేకత ఏంటంటే ఇవి ఒకే సమయంలో 0,1 రెండూ అవ్వగలవు. దీన్నే సూపర్‌పొజిషన్ అంటారు. దీని వల్ల మామూలు కంప్యూటర్లు కొన్ని ఏళ్లు పని చేసే పనిని, క్వాంటం కంప్యూటర్లు కేవలం సెకన్లలో పూర్తి చేస్తాయి. ముఖ్యంగా మందుల తయారీ, వాతావరణ అంచనాలు, సైబర్ సెక్యూరిటీ వంటి రంగాల్లో ఇది విప్లవాత్మక మార్పులు తీసుకురానుంది.



**అమరావతిలో ఏం జరగబోతోంది?**

క్వాంటం కంప్యూటర్ ప్రాజెక్టు కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి ప్రపంచ స్థాయి కంపెనీలో చేతులు కలిపింది. అమరావతిలో సుమారు యాభై ఎకరాల్లో ఈ వ్యాలీని ఏర్పాటు చేస్తున్నారు. ఇక్కడ ఐబీఎం క్వాంటం సిస్టమ్ 2 అనే భారీ కంప్యూటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 156 క్యూబిక్ హెరా ప్రాసెసర్‌ను వాడుతున్నారు. ఇది మన దేశంలోని అతి పెద్ద క్వాంటం కంప్యూటర్ కానుంది. ఈ వ్యాలీ కేవలం కంప్యూటర్లకే పరిమితం కాదు, ఇక్కడ హార్డ్‌వేర్ తయారీ, సాఫ్ట్‌వేర్ అభివృద్ధి, స్కిల్ ట్రైనింగ్ వంటివన్నీ ఒకే చోట ఉంటాయి. 2029 నాటికి దాదాపు ఒక బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

**నిరుద్యోగులకు విద్యార్థులకు కలిగే ప్రయోజనం ఏంటీ?**

ఈ ప్రాజెక్టు వల్ల ఆంధ్రప్రదేశ్‌లో భారీగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెబుతున్నారు. దాదాపు లక్ష హై స్కిల్ ఉద్యోగాలు లభిస్తాయని అంచనా వేస్తున్నారు. ప్రభుత్వం కేవలం ఉద్యోగాలు ఇవ్వడమే కాదు, యువతకు శిక్షణ కూడా ఇవ్వబోతోంది. వన్ ఎంటర్‌ప్రెన్యూర్ పర్ ఫ్యామిలీ అనే విజన్‌తో సుమారు పది లక్షల మంది యువతకు క్వాంటం స్కిల్స్‌లో శిక్షణ ఇవ్వాలని ప్లాన్ చేశారు.
ఇప్పటికే ఏపీఎస్ఎస్‌డీసీ సహకారంతో యాభై వేల మంది విద్యార్థులకు ట్రైనింగ్ ఇస్తున్నారు. దీని వల్ల మన రాష్ట్ర యువత విదేశాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే భారీ జీతాలతో ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని ప్రభుత్వం చెబుతోంది. ఐఐటీ మద్రాస్, ఐఐటీ ఢిల్లీ వంటి సంస్థల భాగస్వామ్యంతో ఈ శిక్షణ కొనసాగుతోందని వెల్లడిస్తున్నారు.

**ప్రజల జీవితాల్లో వచ్చే మార్పులేంటి?**

2030 నాటికి దాదాపు ఐదు వేల కోట్ల విలువైన ఎగుమతులు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అమరావతి ఇండియాకే క్వాంటం క్యాపిటల్‌గా మారుతుందని చెబుతున్నారు. క్వాంటం కంప్యూటర్ల సహాయంతో క్యాన్సర్ వంటి వ్యాధులకు త్వరగా మందులు కనుగొనే అవకాశం ఉంది. వాతావరణాన్ని ముందే కచ్చితంగా అంచనా వేయడం ద్వారా రైతులకు పంటల విషయంలో ఎంతో లాభం కలుగుతుందని వివరిస్తున్నారు. ఆనలైన్ మోసాలు అరికట్టేందుకు కూడా సురక్షితమైన వ్యవస్థ తయారవుతుందని చెబుతున్నారు.

# మనసు ఓడింది...జీవితం ముగిసింది !

- డిప్రెషన్ తట్టుకోలేక ఒకరు.. భర్తతో వేగలేక మరొకరు..
- ఇద్దరు మహిళల ఆత్మహత్యల వెనుక దాగి ఉన్నకన్నీటి కథ
- కలకలం రేపుతున్న హైదరాబాద్, తిరుపతి జిల్లాల్లో మహిళల ఆత్మహత్యలు
- రెండు రాష్ట్రాలను కుదిపేసిన ఈ రెండు సంఘటనలు



ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఎవరికీ చెప్పుకోలేని బాధ.. కష్టాలను ఓర్చుకోలేని దైన్యం..సొంతవారే దూరమయ్యారనే నిశ్శబ్ద వేదన..పిల్లలను విడిచి ఉండలేని తల్లి ప్రేమ..ఇలా రెండు జీవితాలు చీకట్లో కలిసిపోయాయి. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న విజయారెడ్డి, తిరుపతి జిల్లాలో పద్మ అనే మహిళ..తమ పిల్లలతో కలిసి అత్మహత్య చేసుకున్నఘటనలు వేర్వేరు అయినా.. ఇద్దరిదీ ఒకే ముగింపు ఒక్కటే... ఈ రెండు ఆత్మహత్యలు తెలుగు రాష్ట్రాల్లో కలకలం రేపుతున్నాయి. ఉబికే వస్తున్న కన్నీటిని కళ్ళలోనే దాచుకున్నారు. పిల్లల జీవితాలను అర్ధాంతరంగా ముగిస్తున్నామన్న ఆవేదనను పంటి బిగువున అదిమి పెట్టారు. తాము పడ్డ కష్టాలు తమ పిల్లలు పడొద్దని భావించారు. అనాలోచితమో, తొందరపాటు, మానసిక వేదనో కారణం ఏదైనా సరే తమ పిల్లలతో కలిసి తనువు చాలించారు ఆ ఇద్దరు తల్లులు.బాధలు మాటలు చెప్పవు...కష్టాలు కేకలు వేయవు...మనసు మాత్రం నెమ్మదిగా కూలిపోతుంది. సొంతవారే దూరమయ్యారనే నిశ్శబ్దం, పిల్లలను విడిచిపెట్టలేని తల్లి హృదయం,ఒంటరితనంతో అలసిపోయిన ఒక ఉద్యోగ జీవితం... ఈ మూడు భావాలే చివరికి ఆ రెండు కుటుంబాలను చీకట్లోకి నెట్టాయి. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న విజయారెడ్డి...మంచి ఉద్యోగం ఉంది, మంచి జీతం ఉంది...కానీ మనసుకు తోడు లేదు. సొంతవారే దూరమయ్యారనే ఆవేదన, లోపలే లోపల కాలుస్తున్న బాధ... చివరకు ఆమె జీవితానికి ముగింపు పెట్టింది. సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న విజయారెడ్డి తీవ్ర మానసిక ఒత్తిడికి లోనై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన సంచలనం సృష్టిస్తోంది. సొంతవారు దూరమయ్యారనే భావనే ఆమెని ఈ అఘాయిత్యానికి నెట్టిందని ప్రాథమిక సమాచారం. ఉద్యోగం ఉన్నా, భవిష్యత్ ఉన్నా...మనసుకు భరోసా లేకపోవడమే ఆమె పాలిట శాపమైంది.హైదరాబాద్‌లోని చర్లపల్లి సమీపంలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ విజయారెడ్డి (38) ఇంటర్మీడియట్ చదువుతున్న తన ఇద్దరు పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇటీవల కలకలం రేపింది. ఈ నెల మొదటి వారంలో చర్లపల్లి-ఘట్‌కేసర్ మధ్య విజయారెడ్డి తన కుమార్తె చేతన, కుమారుడు విశాల్ తో కలిసి రైలు కింద పడి మరణించారు. అందరితో కలివిడిగా ఉంటూ ఎంతో ధైర్యంగా ఉండే విజయశాంతి రెడ్డి ఎందుకు సూసైడ్ చేసుకుందో తెలియని పరిస్థితి. ప్రాథమిక దర్యాప్తులో ఆమె తీవ్రమైన డిప్రెషన్ కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పోలీసులు భావిస్తున్నారు. ఘటనా స్థలంలో దొరికిన సూసైడ్ నోట్‌లో "మా మరణానికి ఎవరూ బాధ్యులు కారు" అని ఆమె పేర్కొన్నట్లు సమాచారం. పని ఒత్తిడి లేదా ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు ఎటువంటి ఆధారాలు లభించలేదు. దుబాయ్‌లో ఉండే ఆమె భర్త సురేందర్ రెడ్డి దూరంగా ఉండడం వల్ల అనే గత కొంతకాలంగా డిప్రెషన్ కు గురైనట్లు తెలుస్తోంది. దీని కారణంగానే ఆమె పిల్లలతో కలిసి ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. కానీ,అసలు కారణం ఏంటో ఆ దేవుడికే తెలియాలి.తిరుపతి జిల్లా పుత్తూరు పట్టణంలో గుండెలు పిండే విషాదం చోటు చేసుకుంది. ఆర్థిక ఇబ్బందులు ఒక నిండు సంసారాన్ని చిదిమేశాయి. కృష్ణానగర్ లో నివాసం ఉంటున్న ఓ తల్లి తన ఇద్దరు చిన్నారులతో...కలిసి ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. అయితే తాను చనిపోవడానికి ముందు మహిళ రాసిన లేఖ తను ఎందుకు అంత కఠిన నిర్ణయానికి పాల్పడాల్సి వచ్చిందో తెలియజేస్తుంది.
పద్మ అనే మహిళ పుత్తూరుకు చెందిన శివశంకర్ ను ప్రేమించి వివాహం చేసుకుంది. ఏ పని చేయకుండా జులాయిగా తిరిగే శివతో పెళ్ళికి పద్మ తల్లిదండ్రులు అంగీకరించకపోయినా, ఎదిరించి పెళ్ళి చేసుకుంది. ఈ దంపతులకు ఇద్దరు కుమార్తెలు తేజస్వి, లాస్య ఉన్నారు. వీరిద్దరూ పుత్తూరులోని ఓ ప్రైవేట్ స్కూల్లో చదువుతున్నారు. అయితే శివశంకర్ పని చేయకుండా జులాయిగా తిరుగుతూ ఉండడంతో పిల్లల స్కూల్ ఫీజులకు, ఇంటి ఖర్చులకు కూడా పద్మ ఇబ్బందులు పడినట్టు తన సూసైడ్ నోట్ లో స్పష్టంగా తెలిపింది.
ఈ క్రమంలోనే బయటకు వెళ్ళిన శివశంకర్ కు ఫోన్ చేసిన పద్మ, డ్వాక్రా డబ్బుల గురించి అడగగా, శివ చెల్లించలేదని చెప్పడంతో మనస్తాపం చెందిన పద్మ పిల్లలకు ఉరేసి, తాను ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. పద్మ ఇష్టపడిన వ్యక్తిని తల్లిదండ్రులు కాదన్నా ఎదిరిచ్చి మరీ పెళ్లి చేసుకుంది. ఇద్దరు పిల్లలు పుట్టినా.. భర్త తీరు మారలేదు. పనిపాట లేకుండా జులాయిగా తిరుగుతూనే ఉన్నాడు. ఇంటి ఖర్చులకు కూడా డబ్బులు లేని పరిస్థితి. పైగా ఊరంతా అప్పులు. చివరకు పద్మ సంపాదించిన డబ్బు కూడా ఖర్చు చేయడంతో విసిగి వేసారిపోయింది. పిల్లల స్కూల్ ఫీజులు కూడా కట్టలేని దీన స్థితిలో కఠిన నిర్ణయం తీసుకుంది. ఇద్దరు పిల్లలకు ఉరివేసి తాను కూడా తనువు చాలించింది. పెద్దలను కాదని ప్రేమ పెళ్లి చేసుకున్న వారందరికీ తన కథ ఒక గుణపాఠం కావాలని సూసైడ్ నోట్ కూడా రాసింది.



ఈ రెండు ఘటనలు మానసిక ఒత్తిడి ఎంత ప్రమాదకరమో మరోసారి స్పష్టం చేస్తున్నాయి. కుటుంబ విభేదాలు, ఒంటరితనం, భావోద్వేగాలపై సరైన తోడు లేకపోవడం చివరికి ప్రాణాలు తీసే స్థాయికి చేరుతుందన్న విషయాన్ని ఈ విషాదాలు గుర్తు చేస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్నవారిని సమాజం, కుటుంబ సభ్యులు గుర్తించి సమయానికి చేయూత అందించాల్సిన అవసరం ఉందని నిపుణులు సూచిస్తున్నారు.

## ఎస్‌హెచ్‌జి మహిళల స్వయం ఉపాధికి కేశినేని తోడ్పాటు !

- ఎన్.ఐ.ఆర్.డి శిక్షణకు 40 మంది మహిళలు
- బస్సును ప్రారంభించిన ఎమ్మెల్యే తాతయ్య

ఏపీ స్టేట్ బ్యూరో, అమరావతి : ఇంటికో పారిశ్రామిక వేత్త ఉండాలన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా, స్వయం సహాయక సంఘాల (ఎస్.హెచ్.జి) మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించేలా విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ ద్వారా ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతున్నారని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) అన్నారు.ఎంపీ కేశినేని శివనాథ్ సారథ్యంలో కేశినేని ఫౌండేషన్-ఎన్.ఐ.ఆర్.డి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎన్.ఐ.ఆర్.డి ప్రధాన కార్యాలయంలో ఈ నెల 9వ తేదీ నుంచి 13వ తేదీ వరకు ఐదు రోజుల పాటు హ్యాండ్‌మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ తయారీపై నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ శిక్షణకు ఎన్టీఆర్ జిల్లా రూరల్ నియోజకవర్గాలకు చెందిన 40 మంది ఎస్.హెచ్.జి మహిళలు ప్రత్యేక బస్సులో ఆదివారం జగ్గయ్యపేట మున్సిపల్ కార్యాలయం వద్ద నుంచి బయలుదేరారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శిక్షణకు వెళ్తున్న మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. మహిళలతో స్వయంగా మాట్లాడి వారి ఆసక్తులు, లక్ష్యాలు తెలుసుకున్న అనంతరం జెండా ఊపి ప్రత్యేక బస్సును ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే తాతయ్య మాట్లాడుతూ మహిళల ఆర్థిక స్వావలంబనకు నైపుణ్యాభివృద్ధి శిక్షణలు కీలకమని అన్నారు. హ్యాండ్‌మేడ్ పేపర్ ప్రొడక్ట్స్ వంటి ఉపాధి అవకాశాలు గ్రామీణ మహిళలకు స్థిరమైన ఆదాయ మార్గాలుగా మారుతాయని తెలిపారు. కేశినేని ఫౌండేషన్ సహకారంతో మహిళలకు శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు అందుబాటులోకి రావడం అభినందనీయమన్నారు. గ్రామీణ మహిళల అభివృద్ధి కోసం ఎన్.ఐ.ఆర్.డి తో కేశినేని ఫౌండేషన్ ఎమ్.ఓ.యు చేసుకోవడం గొప్ప విషయమని ప్రశంసించారు.




అనంతరం ఎన్.ఐ.ఆర్.డి రూరల్ కో-ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో గత ఏడాది నుంచి ఎస్.హెచ్.జి మహిళలకు స్వయం ఉపాధి సంబంధిత నైపుణ్యాభివృద్ధి శిక్షణలు అందిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు 10 నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించగా, అందులో తొమ్మిది కార్యక్రమాల్లో జగ్గయ్యపేట ఎస్.హెచ్.జి మహిళలు పాల్గొన్నారని చెప్పారు. శిక్షణ పొందిన మహిళలు ప్రస్తుతం స్వయంగా ఉత్పత్తులు తయారు చేస్తూ పారిశ్రామికవేత్తలుగా మారారని తెలిపారు. వారు తయారు చేసే ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు కల్పించేందుకు కూడా ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే తాతయ్య కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
తిరువూరు, నందిగామ, మైలవరం నియోజకవర్గాల్లోని మహిళలకు కూడా ఇలాంటి శిక్షణలు అందించామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా ఎన్.ఐ.ఆర్.డి అర్బన్ కో-ఆర్డినేటర్ వల్లభనేని నరసింహాచౌదరి, జగ్గయ్యపేట మండల అభివృద్ధి అధికారి జి. నితిన్, టీడీపీ టౌన్ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధ, కౌన్సిలర్లు కన్నెబోయిన రామలక్ష్మీ, సూర్యదేవర రామ్ ప్రసాద్, నెక్కరికంటి వెంకటి, టీడీపీ నాయకుడు ఎస్.కె. నజీమున్, మండల మహిళ సమైక్య అధ్యక్షురాలు నాయిని రజనీ, కృష్ణవేణి, వెలుగు ఏపీఎంలు లక్ష్మణరావు, సంఘయ్యలతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు పాల్గొన్నారు.

## పేదలకు భరోసా...జీవనోపాధికి దారి

- ప్రజల సేవే నా ప్రథమం కర్తవ్యం
- జన్మదినాన్ని సేవా కార్యక్రమాలుగా మార్చిన ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరిః కనిగిరిలో సేవా సంకల్పానికి రాజకీయ అర్థం నలుగురికి సేవ చేయడమే నిజమైన జన్మదిన వేడుక. పేదలకు భరోసా కల్పిస్తూ, వారికి జీవనోపాధి చూపించే ప్రతి ప్రయత్నం నిజంగా అభినందనీయం" అంటూ కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేసిన వ్యాఖ్యలు జన్మదిన రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చాయి. తన జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలకు అంకితం చేయడం ద్వారా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు. సూర్యప్రతినిధి, ఒంగోలు రాజకీయాల్లో జన్మదినం అంటే ఫ్లెక్సీలు, బోర్డులు, ఆర్భాటాలే అన్న అపోహను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పూర్తిగా కూల్చేశారు. "నలుగురికి సేవ చేయడమే నిజమైన జన్మదిన వేడుక" అంటూ తన జన్మదినాన్ని సేవా కార్యక్రమాలుగా మార్చడం ద్వారా...ప్రజాసేవే తన రాజకీయ అస్త్రం అని బలంగా చాటారు.
కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాలు రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్య ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. పేదలు, నిరుపేదలు, అవసరాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ నిర్వహించిన కార్యక్రమాలు "సేవే లక్ష్యం...సంకల్పమే శక్తి...ప్రజలే ప్రథమం" అనే ఆయన రాజకీయ తత్వాన్ని మరోసారి స్పష్టంగా చాటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే






ఉగ్ర మాట్లాడుతూ,"నా జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలను చేపట్టిన ప్రతి ఒక్కరికీ నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ప్రజల జీవితాల్లో చిన్న మార్పు తీసుకొచ్చినా అదే నాకు నిజమైన ఆనందం" అని పేర్కొన్నారు.పేదలకు కేవలం సహాయం చేయడమే కాకుండా, వారికి శాశ్వత జీవనోపాధి చూపించే దిశగా తీసుకుంటున్న ప్రతి అడుగు సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు ప్రశంసిస్తున్నారు.
రాజకీయాల్లో పదవులు కాదని, ప్రజాసేవే అసలైన లక్ష్యమని మరోసారి నిరూపించిన ఉగ్ర జన్మదిన వేడుక... కనిగిరి రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది. ప్రతిపక్షాల ఆర్భాట రాజకీయాలకు భిన్నంగా, ప్రజల అవసరాలే రాజకీయ అజెండాగా ముందుకు సాగుతున్న ఉగ్ర... కనిగిరిలో తనదైన 'సేవా బ్రాండ్ పాలిటిక్స్'ను బలంగా నెలకొల్పుతున్నారు. కేవలం హామీలు కాదు... ప్రత్యక్ష సేవలే తన రాజకీయ బలం అన్న సందేశాన్ని ఈ జన్మదినం ద్వారా స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు.
పదవులు తాత్కాలికమని, ప్రజల విశ్వాసమే శాశ్వతమని రాజకీయంగా చాటిన ఈ జన్మదిన వేడుక... రాబోయే రోజుల్లో కనిగిరి రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే శక్తివంతమైన సంకేతంగా మారిందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.








**నంద్యాల జిల్లా శ్రీశైల మహాక్షేత్రం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలఅంగరంగ వైభవంగా ఆరంభమయ్యాయి. శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామివార్ల ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. 18వ తేదీ వరకు జరగనున్న మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలఆధ్యాత్మిక మహోత్సవంగా నిలచేలా ఏర్పాట్లు చేసారు. ప్రతి ఏడాది లక్షలాది మంది భక్తుహాజరయ్యే ఈ ఉత్సవాలను ఈసారి మరింత ఘనంగా నిర్వహించేందుకు ఆలయ యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వంతో సమన్వయంగా విస్తృత ఏర్పాట్లు చేపట్టిందది. ఇప్పటికే క్షేత్రం అంతటా ఉత్సవ శోభ మొదలైందని చెప్పకతప్పదు. శ్రీశైల మల్లన్న బ్రహ్మోత్సవాల గురించి ఓ సారి చూద్దాం.**

దట్టమైన నల్లమల అడవుల్లో, కృష్ణానది ఒడ్డున.. జ్యోతిర్లింగం, శక్తిపీఠం ఒకేచోట వెలసిన భూలోకకైలాసమే శ్రీశైలం. ఇక్కడ పరమేశ్వరుడు ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటైన మల్లికార్జున లింగం రూపంలో కొైతే, పార్వతీదేవి అష్టాదశ శక్తిపీఠాల్లో ఒకటైన భ్రమరాంబికా దేవిగా దర్శనమిస్తోంది. మహాశివరాత్రి సమయంలో ఇక్కడ జరిపే బ్రహ్మోత్సవాలనూ, శివ పార్వతుల కల్యాణాన్నీ చూసేందుకు సుమారు పదిలక్షల మంది భక్తువస్తారని అంచనా. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు ఎందరో శివభక్తుపాద యాత్ర చేసి మరీ శ్రీగిరిని చేరుకునేందుకు ఆసక్తి చూపించడం విశేషం.

శ్రీశైల మహా శివరాత్రి బ్రహ్మోత్సవాశైవ సంప్రదాయాల సజీవ రూపంగా స్తాయి. లింగోద్భవం, మహా రుద్రాభిషేకా, ప్రత్యేక అర్చన, వాహన సేవ, సాంస్కృతిక కార్య క్రమాఉత్సవాలకు ప్రత్యేక ఆకర్షణగా స్తాయి. దేశ విదేశాల నుంచి వచ్చే భక్తులతో శ్రీశైలం క్షేత్రం భక్తి తరంగంలో మునిగిపోతుంది. ప్రతి ఘట్టం శివతత్త్వాన్ని ప్రతిబిం బించేలా నిర్వహించడం ఈ ఉత్సవాల ప్రత్యేకత. భక్తులకు ఎలాంటి ఇబ్బందు తలెత్త కుండా అన్ని విభాగాఅప్రమత్తంగా పనిచేయాలని సీఎం చంద్రబాబు అధికారులకు స్పష్టమైన ఆదేశాజారీ చేశారు. తాగునీరు, వసతి, పారిశుధ్యం, విద్యుత్ సరఫరా, వైద్య శిబిరా, క్యూ లైన్ల నిర్వహణ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచిం చారు. ట్రాఫిక్ రద్దీని నియంత్రించేందుకు ముందస్తు ప్రణాళికఅమచేయాలని కూడా ఆదేశించారు. ఈ ఏడాది మహా శివరాత్రి ఉత్సవాభక్తి, శ్రద్ధ, ఆధ్యాత్మిక ఉల్లాసానికి ప్రతీకగా నిలవనున్నాయి. శివనామ స్మరణతో, రాత్రంతా జరిగే పూజ, జాగరణ, సేవలతో శ్రీశైలం-- మహానంది క్షేత్రాభక్తులతో నిండిపోనున్నాయి. శివభక్తులకు ఇది అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని అందించే మహోత్సవ సమయం కానుంది.



### .రెండుసార్లు బ్రహ్మోత్సవాలు

భూలోక కైలాసంగా గుర్తింపు పొందిన శ్రీక్షేత్రంలో ఏడాదికి రెండుసార్లు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తే... మొదటి ఉత్సవాలను సంక్రాంతి సమయంలో... రెండోసారి మాఘమాసంలో వచ్చే మహాశివరాత్రి సమయంలో నిర్వహిస్తారు.

### ముఖ్య ఘట్టాల షెడ్యూల్



ఫిబ్రవరి 8: యాగశాల ప్రవేశం, ధ్వజారోహణ.
ఫిబ్రవరి 9 – 14: భృంగి, హంస, మయూర, రావణ, గజ వాహన సేవ.
ఫిబ్రవరి 12: ప్రభుత్వం తరఫున స్వామివారికి పట్టువస్త్రాల సమర్పణ.
ఫిబ్రవరి 15 (మహాశివరాత్రి): ప్రభోత్సవం, నందివాహన సేవ, లింగోద్భవ కాల మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం, పాగాలంకరణ మరియు స్వామి అమ్మవార్ల కళ్యాణోత్సవం.
ఫిబ్రవరి 16: రథోత్సవం మరియు తెప్పోత్సవం.
ఫిబ్రవరి 18: పుష్పోత్సవం, శయనోత్సవంతో ముగింపు.

మొదటి రోజు సాయంత్రం ధ్వజారోహణ, భేరీ పూజ చేసి దేవతలను ఆహ్వానించి ఉత్సవాలను ప్రారంభించి, ఆ మర్నాటి నుంచీ ఆదిదంపతులకు రోజుకో వాహనసేవను నిర్వహి స్తారు. మహాశివరాత్రి నాడు లింగోద్భవ సమయంలో వేద పండితులూ, అర్చకులూ కలిసి మహాన్యాస పూర్వక మహారుద్రాభిషేకం, ఆ తరువాత శివపార్వతుల కల్యాణం... చివరగా ప్రభోత్సవం, తెప్పోత్సవం నిర్వహించి ఈ ఉత్సవాలను ముగిస్తారు.

### అంకురార్పణతో ప్రారంభం

ఆదివారం ఉదయం 9 గంటలకు దేవస్థానం ధర్మకర్తల మండలి, అర్చకు, వేదపండితుయాగశాల ప్రవేశం చేసి మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ ప్రారంభ పూజనిర్వహిస్తారు. రాత్రి 7 గంటలకు భేరీ పూజ, భేరీ తాండవం, సకల దేవతలను ఆహ్వానిస్తూ ప్రధాన ధ్వజస్తంభంపై ధ్వజారోహణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.. 9వ తేదీ నుంచి ప్రతి రోజూ రాత్రి 7 గంటలకు శ్రీస్వామి అమ్మవార్లకు వాహన సేవ, గ్రామోత్సవం జరగనుంది. 18 వరకు బ్రహ్మోత్సవా నిర్వహించనున్నారు. జ్యోతిర్ముడి కలిగిన శివదీక్షా భక్తులకు ఆదివారం నుంచి 12వ తేదీ వరకు శ్రీమల్లికార్జునస్వామి స్పర్శ దర్శనం కల్పిస్తారు. ప్రతి రోజూ ఉదయం 4 గంటల నుంచి రాత్రి 12 గంటల వరకు భక్తులకు దర్శనం కల్పించనున్నారు. సాధారణ భక్తులందరూ శ్రీస్వామిఅమ్మవార్ల అలంకార దర్శనం చేసుకోవాల్సి ఉంటుంది. శివదీక్షా భక్తులకు శిబిరాల్లో జ్యోతిర్ముడుసమర్పించుకునే సదుపాయాకల్పించారు.

### వెదురుచెట్ల గొడుగులు

కాలిబాటన వెళ్తున్నవారికి గొడుగుపడుతున్నట్టు దారికి ఇరువైపులా ఎత్తైన వెదురుచెట్లు పలకరిస్తాయి. ఆ పచ్చదనాన్ని ఆస్వాదిస్తూ ఎనిమిదికిలోమీటర్లు నడిస్తే నాగూటి వీరభద్రస్వామి ఆలయం వస్తుంది. విజయనగర రాజుల కాలంలో నిర్మించిన ఆలయం ఇది! ఇక్కడిదాకా వచ్చిన భక్తులకు శ్రీశైలం ఆలయ సిబ్బంది రూ.200 శీఘ్రదర్శన టికెట్లు అందిస్తారు. ఈ యాత్రలో తొలి కొండ మెట్లమార్గం ఇక్కడే మొదలవుతుంది. సుమారు వెయ్యి మెట్లుంటాయి ఇక్కడ. ఆయాసంతో ఉక్కిరిబిక్కిరైతేనేం.. ఎప్పటి కప్పుడు చల్లగాలి సేదతీరుస్తూ ఉంటుందీ మెట్ల మార్గం. ఇక్కడి నుంచి ఓ పదికిలో మీటర్లు నడిస్తే.. కొండకింద 'పెద్దచెరువు' అన్న గిరిజన గ్రామం వస్తుంది. కర్నూలో మనం ఎనిమిదిగంటలకి బయల్దేరితే.. ఇక్కడికి సాయంత్రం ఆరుగంటలకి చేరుకుం టాం. ఆ తర్వాత అడవిమార్గంలో ప్రయాణించడం



ప్రమాదకరం కాబట్టి ఇక్కడే మజిలీ చేస్తారు భక్తు. వాళ్ల కోసం శ్రీశైలం ఆలయ ట్రస్టు ఉచిత భోజనం సహా అన్ని వసతూ కల్పిస్తుంది. ఇక్కడ చీకటి ముదిరేకొద్దీ అడవిలో కీచురాళ్ల రొదకి జంతువుల అరుపూ తోడై గమ్మత్తైన అనుభూతినిస్తాయి. వేకువనే ఇక్కడి నుంచి బయల్దేరిన కాసేపటికే మెట్లమార్గం ప్రారంభమవుతుంది. ఇవి దాదాపు ఎనిమిదివందల ఏళ్లకిందట కట్టించినవని చెబుతారు. అలా నడుస్తూ అడవి పక్షుల కిలకిలల మధ్య... చీకటి తెరలని తొలగించుకుంటూ వచ్చే ఉదయభానుణ్ణి చూడటం ఓ అద్భుతమైన అనుభవంగా మిగిలిపోతుంది.అక్కడి నుంచి భీముని కొలను మూడుకిలోమీటర్లే కానీ.. అది ఓ పెద్ద లోయ అడుగున ఉంటుంది. చుట్టూ నిండిన పచ్చదనానికి లేత ఎండ అద్దే బంగారు మెరుగూ, మన చుట్టూ చేరి తారట్లాడే మేఘాల పలకరింపూ.. రెండ్రోజుల శ్రమనంతా ఇట్టే మరచిపోలా చేస్తాయి ఇక్కడ. భీముని కొలనులో భీముడి విగ్రహమూ.. ఓ కొలనూ ఉంటాయి. మరో రెండుకిలోమీటర్లు మెట్లమార్గంలో పైకెక్కాక.. శ్రీశైలం కైలాసద్వారం కనిపిస్తుంది. అక్కడి నుంచి అరగంటలో భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయాన్ని చేరుకోవచ్చు

### పాదయాత్ర భక్తులకోసం

పాదయాత్రగా అటవీ మార్గంలో వచ్చే భక్తులకు భీముని కొలను కైలాసద్వారం నుండి పచోట్ల స్వచ్ఛంద సంస్థలచే అన్నదానం, మెడికల్ క్యాంపు, మంచినీరు, సేద తీరేందుకు షెడ్లు ఏర్పాటు చేశారు. ఆలయంలో ఉచిత దర్శనం ప్రత్యేక దర్శనం క్యూలైన్లులో వేచి వుండే భక్తులకు ప్రతినిత్యం మంచినీరు, పా, అల్పాహారం ఏర్పాటు చేయనున్నారు. పాతాళగంగలో భక్తులకు భద్రత ఘాట్ లలో గజఈతగాళ్ళు అటవీ మార్గం నుండి శ్రీశైల క్షేత్రంలో పచోట్ల జర్మన్ షెడ్లు ఏర్పాటు చేశారు.

### భారీ ఏర్పాట్లు

శ్రీశైల మహా పుణ్యక్షేత్రంలో నిర్వహించనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు అధికారుభారీ ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యతీసుకున్నారు. గత సంవత్సరం ఎదురైన లోపాలను సవరించడంతో పాటు. భక్తుల రద్దీ దృష్ట్యా వచ్చే సమస్యలను ముందుగానే అంచనా వేసి పరిష్కార మార్గాసిద్ధంగా ఉంచుకునేలా కార్యాచరణను రూపొందించారు.

### ఉచితంగా లడ్డూల పంపిణీ

అడవి మార్గంలో 48 కిలోమీటర్లు నడక దారిలో వచ్చే శివ భక్తులకు ఎలాంటి ఆటంకం కలగకుండా అటవీ శాఖ అధికారుసహకారం కోరారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి సమస్యలను అధిగమించేలా ఆదేశాలిచ్చారు. గత ఏడాది తరహాలోనే ఈ సంవత్సరం కూడా భక్తులకు ఉచిత లడ్డూ ప్రసాదం పంపిణీ చేయనున్నారు. ఈ నెల 14, 15 తేదీలలో రెండు రోజుల పాటు టోల్ గేట్ల వద్ద వాహనాలకు ఉచిత అనుమతి ఇవ్వనున్నారు. శాంతి భద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పటిష్టమైన చర్యతీసుకోన్నారు. జిల్లా కలెక్టర్‌కు ఆదేశాఅన్నదాన కార్యక్రమానిర్వహించే వారికి ముందుగా రిజిస్ట్రేషన్ చేయించి తగిన స్థలాలను కేటాయించారు. . దేవస్థానం సిబ్బంది, పోలీస్, జిల్లా అధికారుపరస్పర సమన్వయంతో పనిచేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సౌకర్యవంతమైన, సంతృప్తికరమైన దర్శనం కల్పించేలా అన్ని ఏర్పాట్లు చేపట్టేందుకు చర్యతీసుకున్నారు.

### భక్తులకు అసౌకర్యం కలగకుండా

ప్రభుత్వం నిర్వహిస్తున్న శ్రీ శక్తి పథకం కింద ఉచిత బస్సు ఉండడంతో మహిళ భక్తుఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. గత ఏడాది అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి ప్రసాదాల కొరత రాకుండా ముందస్తు చర్యచేపట్టారు. సుమారు 40 లక్షల లడ్డూలను దేవస్థానం సిద్ధం చేసారు.. క్షేత్రంలో పచోట్ల వాహనాల పార్కింగ్ సేద తీరేందుకు జర్మన్ షెడ్లు, పార్కింగ్ లో మంచినీరు, మరుగుదొడ్లు, లైటింగ్ అందుబాటులో ఉంచారు. 15,16 న రెండు రోజువాహనాటోల్ గేట్లు లేకుండా ఉచితంగా అనుమతించనున్నారు.

### భారీ బందోబస్తు

శ్రీశైలం బ్రహ్మోత్సవాల సమయంలో 3వేలమంది పోలీసువిధుల్లో ఉంటారు.. కెమెరా, డ్రోన్లతో నిఘా పెడతారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి పరిస్థితిని పర్యవేక్షిస్తారు. భక్తుల నదిలో స్నానం చేసే ప్రాంతంలో వారి రక్షణ కోసం 72మంది గజ ఈతగాళ్లను కూడా నియమించారు. ముందస్తు జాగ్రత్తగా భక్తుస్నానాచేసేచోట ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. 18 చోట్ల షవర్స్ ఏర్పాటు చేశారు. భక్తులకు శివ సేవకుసేవఅందిస్తారు. బ్రహ్మోత్సవాల కోసం 38 లక్షఅందబాటులో ఉంచాలని నిర్ణయించారు. లడ్డూ ప్రసాదం విక్రయించేందుకు 30 కౌంటర్లు అందుబాటులో ఉంటాయి.

### చిన్నపిల్లల భద్రత కోసం

అలాగే చిన్నపిల్లల భద్రత కోసం వారి చేతులకు రిస్ట్ బ్యాండ్‌కడతారు.. దానిపై ఓ క్యూఆర్ కోడ్ ఉంటుంది. శ్రీశైలంలో 12 హెల్ప్ డెస్క్, 10చోట్ల వైద్యం కోసం శిబిరాఏర్పాటు చేస్తున్నారు. వాహనాపార్కింగ్‌కు ఇబ్బంది లేకుండా 40 ఎకరాల విస్తీర్ణంలో 12 చోట్ల ఏర్పాట్లు చేశారు. ఆలయం తరఫు నుంచి 12 బస్సు, బ్యాటరీ వాహనా6, కమాండర్ జీపు4 అందుబాటులో ఉంచుతారు. ఉచితంగా నడిచే బస్సు12 చోట్ల ఆగుతాయి.. భక్తుఈ బస్సుల్లో ఆలయానికి వెళ్లొచ్చు.

### క్యూలైన్ల పెంపు

. బ్రహ్మోత్సవాల సమయంలో గంటకు 6 వేల నుంచి 7 వేలమంది భక్తుస్వామివారిని దర్శనం చేసుకునేలా క్యూలైన్ల సంఖ్యను పెంచి. ప్రణాళికసిద్ధం చేశారు. బ్రహ్మోత్సవాల సమయంలో శివ దీక్ష భక్తులకు స్పర్శ దర్శనం ఉంటుంది తెలిపారు. భక్తుశ్రీశైలం ఆలయ వెబ్‌సైట్, మనమిత్ర వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఆన్‌లైన్‌లో దర్శనం టికెట్లు బుక్ చేసుకోవచ్చని తెలిపారు. శ్రీశైలం వచ్చే భక్తువన్‌స్టాప్ యాప్ డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచిస్తున్నారు.. అక్కడ సమాచారం మొత్తం అందుబాటులో ఉంటుందంటున్నారు. బ్రహ్మోత్సవాల సమయంలో ప్రోటోకాల్ దర్శనానికి వచ్చేవారికి మూడుసార్లు మాత్రమే అవకాశం కల్పించారు. ఉదయం 6.30 నుంచి 7.30 గంటల వరకు.. మధ్యాహ్నం 12.30 నుంచి 1 గంట వరకు.. రాత్రి 7 నుంచి 7.30 గంటల సమయంలో మాత్రమే రావాలని సూచిస్తున్నారు.

### అరగంటలో దర్శనం

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సమయంలో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటంతో అతిశీఘ్ర (రూ.500), శీఘ్ర దర్శనం (రూ.300) టికెట్లు కొనుగోచేసిన భక్తులకు కేవలం అరగంటలోనే దర్శనం చేసుకునేలా ప్లాన్ చేశారు ఆలయ అధికారు. ఉచిత దర్శనం భక్తుకేవలం 40 నిమిషాల నుంచి గంటన్నరలోపే దర్శనం పూర్తి చేసుకునేలా ఏర్పాట్లు చేశారు.

**సత్యగోపాల్**
**హైదరాబాద్**

## శివ-శక్తి ఒకేచోట

కృతయుగంలో శిలాద అనే మహర్షి సంతానంకోసం శివుడిని పూజించాడట. పరమేశ్వరుడు అనుగ్రహించి... ఆ మహర్షికి ఇద్దరు కుమారుకలగడంతో వారికి నందికేశ్వరుడు, పర్వతుడు అని పేర్లు పెట్టాడట. కొంతకాలానికి నందికేశుడు శివుని పూజించి స్వామికి వాహనంగా మారితే, పర్వతుడు కూడా తపస్సు చేసి.. తనపైన కొలుదీరమంటూ స్వామిని వేడుకున్నాడట. ఆ పర్వతం పైనే శివుడు స్వయంభువుగా వెలిశాడనీ, అదే ద్వాదశ జ్యోతిర్లింగాల్లో ఒకటనీ అంటారు. ఇక, దక్షయజ్ఞం సమయంలో... తండ్రి వల్ల అవమానానికి గురైన సతీదేవి అగ్నిలో దూకి ఆత్మాహుతికి యత్నించగా శివుడు సతీదేవి శరీరాన్ని భుజాన వేసుకుని విలయతాండవం చేశాడు. ఆ ప్రళయాన్ని ఆపడం కోసం మహావిష్ణువు సుదర్శన చక్రంతో సతీదేవి శరీరాన్ని ఖండించడంతో ఆ భాగాపచోట్ల పడి ఆ ప్రదేశాలన్నీ శక్తిపీఠాగా వెలిశాయి. వాటిల్లో మెడ భాగం పడిన ప్రదేశమే శ్రీశైలమనీ... అందుకే ఈ ప్రాంతాన్ని శివశక్తి క్షేత్రమనీ అంటారు.

**ఆదిపరాశక్తి భ్రమరాంబిక** : క్కడి ఆదిపరాశక్తికి భ్రమరాంబిక అనే పేరు రావడం వెనుకా ఒక కథ ఉంది. ఒకప్పుడు అరుణాసురుడు అనే రాక్షసుడు గాయత్రీ మంత్రాన్ని జపించి మరణం లేకుండా వరం పొందాడట. అది తెలిసి



దేవతజగన్మాతను ప్రార్థించడంతో... గాయత్రీమంత్రం జపిస్తున్నంతవరకూ అతడిని ఎవరూ ఏమీ చేయలేరని చెప్పిందట. దేవతఓ పథకం ప్రకారం తమ గురువైన బృహస్పతిని అరుణాసురుడి దగ్గరకు పంపించారు. అలా వెళ్లిన బృహస్పతి తాను కూడా గాయత్రీమాత భక్తుడినని అరుణాసురుడితో చెప్పడంతో... దేవతపూజించే అమ్మవారిని తాను పూజించనంటూ ఆ రాక్షసుడు మంత్ర జపాన్ని ఆపేశాడు. అప్పుడు ఆదిపరాశక్తి భ్రమర (తుమ్మెద) రూపం ధరించి అసంఖ్యాకంగా భ్రమరాలను సృష్టించిందట. అవన్నీ అరుణాసురుడినీ, అతడి సైన్యాన్నీ సంహరించడంతో అమ్మవారికి భ్రమరాంబిక అనే పేరు వచ్చిందనీ చెబుతారు.



## ప్రకృతి ఓడిలో.. పాదయాత్ర

పార్వతి... ప్రకృతి స్వరూపిణి. శ్రీశైలం చుట్టూ ఉన్న అడవి ఆ తల్లి అవతారమనే అంటారు భక్తు. ఆ అడవిలో కాలినడకన ప్రయాణించడమంటే పార్వతమ్మ వెచ్చటి పొత్తిళ్లలో తలదాచుకోవడమే... ఆ పాద యాత్ర తర్వాత మల్లికార్జునుని కొలవడమంటే అమ్మ ఒడి నుంచి వచ్చి అయ్య దీవెననిండారా అందుకోవడమేనని భావిస్తారు భక్తు. అందుకే శివరాత్రికి కాస్త ముందు ఈ పాదయాత్రకి అటవీశాఖ అనుమతించగానే వేలాదిమంది తరలివస్తుంటారు.. అటవీశాఖ ప్రస్తుతం అనుమతిస్తున్న వెంకటాపురం– నాగూటి– భీముని కొలను పాదయాత్ర మార్గం... శ్రీశైలాన్ని చేరుకునే ప్రాచీన దారుల్లో ఒకటి. రాయలసీమ నూలల నుంచీ వచ్చేవాళ్లు కర్నూజిల్లా వెంకటాపురానికి వాహనాల్లో చేరుకుంటారు. అక్కడి నుంచే పాదయాత్ర మొదలవుతుంది. అలా... ఓ మూడు కిలోమీటర్లు పంటపొలాల దారిలో నడిచి ముర్తుజావలి దర్గావద్దకు చేరుకుంటారు భక్తు. హిందూ ముస్లిముల ఐక్యతకి సంకేతంలా భక్తుఇక్కడ మొక్కుతీర్చుకోవాలన్నది ఐతిహ్యం. ఇక్కడి నుంచి నాగు అడుగువేస్తే... దట్టమైన అరణ్యంలోకి అడుగుపెడుతున్నామనడానికి సంకేతంగా కీచురాళ్ల రొద మొదలవుతుంది.

# ధోనీ లా సూర్య




ఒత్తిడి పరిస్థితులలో భారత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ప్రదర్శించే ప్రశాంతమైన ఆత్మవిశ్వాసం, దిగ్గజం ఎంఎస్ ధోనీ తన క్రికెట్ కెరీర్లో ప్రదర్శించిన సంయమనాన్ని గుర్తుచేస్తుందని యూఎస్ఏ స్పిన్నర్ హర్మీత్ సింగ్ అన్నాడు. శనివారం ఇక్కడ భారత్, యూఎస్ఏ మధ్య జరిగిన టీ20 ప్రపంచ కప్ తొలి మ్యాచ్లో సూర్యకుమార్ తన అనుభవాన్ని ఉపయోగించి, ఆతిథ్య జట్టును కష్టాల నుండి గట్టెక్కించాడు. అతని 49 బంతుల్లో 84 పరుగుల నాటౌట్ ఇన్నింగ్స్ రెండు జట్ల మధ్య తేడాను స్పష్టంగా చూపింది. "ఖచ్చితంగా, మేమంతా అలాంటివన్నీ ఊహించుకునేవాళ్లం, కానీ అతనికి విజయం ఆలస్యంగా వచ్చింది. అతను ఎప్పుడూ అలాగే ఉండేవాడు... నా ఉద్దేశంలో, ఇప్పుడు అతనిలో ఎంఎస్ ధోనీ తన కెరీర్ చివరి దశలో ప్రదర్శించిన సంయమనం ఉంది," అని సూర్యకుమార్ కెరీర్ ఈ విధంగా మారుతుందని తాము ఊహించామా అని అడిగినప్పుడు హర్మీత్ మ్యాచ్ తర్వాత విలేకరులతో చెప్పాడు. "ఒక స్ట్రోక్ ప్లేయర్గా అతనిలో ఉన్న నైపుణ్యంతో పాటు, అతను ఒక తెలివైన ఇన్నింగ్స్ ఆడి, మ్యాచ్ను ముగించి, ఒక సరైన ఇన్నింగ్స్ ఆడాడు." "విరాట్ కోహ్లీ వంటి ఆటగాళ్లలో ఉండే పరిణితిని నేను ప్రదర్శించాను, నేను ఒక పరిణితి చెందిన ఇన్నింగ్స్ ఆడాను. అనుభవంతో మరియు అతనికి అప్పగించిన బాధ్యతతో ఇలాగే జరుగుతుంది. అతను గొప్ప పని చేస్తున్నాడు," అని అతను జోడించాడు.వ్యక్తిగతంగా హర్మీత్ కూడా తన సొంతగడ్డపైకి తిరిగి రావడం ఆనందంగా భావించాడు. హార్దిక్ పాండ్యా మరియు అక్షర్ పటేల్లను అవుట్ చేసి 4-0-26-2 అనే అద్భుతమైన గణాంకాలను నమోదు చేశాడు."మొదటగా, ఇది చాలా భావోద్వేగంగా ఉంది, కానీ ఇది కేవలం నా కథ మాత్రమే కాదు. ఇది మొత్తం జట్టు కథ, ప్రతి ఒక్కరూ ఆ ప్రయాణాన్ని అనుభవించారు, ప్రతి ఒక్కరూ వివిధ ప్రదేశాలు, నేపథ్యాలు మరియు సంస్కృతుల నుండి వచ్చారు మరియు వారి జీవితంలో ఎత్తుపల్లాలు చూశారు," అని అతను చెప్పాడు."ముఖ్య విషయం ఏమిటంటే, క్రికెట్ మనందరినీ ఏకం చేస్తుంది మరియు ఈ టోర్నమెంట్ను కొన్ని నెలల ముందుగానే ప్రకటించడం మంచిది, దానివల్ల నేను నా భావోద్వేగాలను అదుపులో పెట్టుకోగలిగాను," అని హర్మీత్ జోడించాడు. 33 ఏళ్ల హర్మీత్, యూఎస్ఏ కొన్ని అవకాశాలను చేజార్చుకోవడం వల్లే భారత్ మ్యాచ్ను గెలుచుకుందని అన్నాడు.

"మేము కొన్నిసార్లు ఫీల్డింగ్లో తప్పులు చేయకపోయి ఉంటే, (భారత్ ఇన్నింగ్స్) సుమారు 120 పరుగుల వద్ద ముగిసి ఉండేది, అది జట్టుకు సహాయపడి మరిన్ని అవకాశాలను సృష్టించి ఉండేది. మొత్తంగా, ప్రదర్శన పట్ల నేను సంతోషంగా ఉన్నాను, కానీ మ్యాచ్ను ముగించలేకపోయినందుకు బాధగా ఉంది," అని అతను చెప్పాడు. ఇతరులను ప్రోత్సహించడంలో, ముఖ్యంగా షాడ్లీ వాన్ షాల్క్విక్ను షార్ట్ మరియు స్లో బంతులు వేయమని ప్రోత్సహించడంలో కూడా అతను చురుకైన పాత్ర పోషించాడు. అని అతను చెప్పాడు."కానీ ఒక సహచర ఆటగాడు వచ్చి 'ఇది సరైన డెలివరీ' అని చెప్పినప్పుడు, అది ఎప్పుడూ సహాయపడుతుంది మరియు నేను అదే చేయడానికి ప్రయత్నిస్తున్నాను." "ఇది క్రికెట్, ఎవరికైనా ఏదైనా జరగవచ్చు. అభిషేక్ శర్మ ఈరోజు సున్నా పరుగులకే అవుటయ్యాడు.

# ఆఫ్ఘన్‌పై కివీస్ విజయం



సోమవారం చెన్నైలోని ఎంఏ చిదంబరం స్టేడియంలో న్యూజిలాండ్ జట్టు ఆఫ్ఘనిస్తాన్పై ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. 183 పరుగుల లక్ష్యాన్ని 13 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. అంతేకాకుండా, టీ20 అంతర్జాతీయ క్రికెట్లో ఆఫ్ఘనిస్తాన్పై అత్యధిక పరుగుల ఛేదనను కూడా పూర్తి చేసింది. ఆసియా కప్ 2022లో శ్రీలంక సాధించిన 176 పరుగుల మునుపటి అత్యధిక ఛేదన రికార్డును అధిగమించింది. టిమ్ సీఫెర్ట్ 42 బంతుల్లో మూడు సిక్సర్లతో సహా 65 పరుగుల మెరుపు ఇన్నింగ్స్ ఆడగా, లాకీ ఫెర్గూసన్ రెండు వికెట్లు పడగొట్టాడు. ఈ పిచ్ స్పిన్నర్లకు అనుకూలించే సాంప్రదాయ చెపాక్ పిచ్ లాగా లేదు, కానీ పేసర్లకు కూడా కొంత వేగాన్ని అందించింది.రెండు ప్రారంభ ఎదురుదెబ్బల తర్వాత సునాయాస ఛేదన ఇన్నింగ్స్ ప్రారంభంలోనే న్యూజిలాండ్ రెండు వికెట్లు కోల్పోయి 14/2 స్కోరుతో కష్టాల్లో పడింది. అయితే, సీఫెర్ట్ ఒక వైపు నుండి బాధ్యత తీసుకుని కేవలం 42 బంతుల్లో 65 పరుగులు చేసి జట్టును పటిష్టమైన స్థితికి చేర్చాడు. అతను గ్లెన్ ఫిలిప్స్తో కలిసి మూడో వికెట్కు 74 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. గ్లెన్ ఫిలిప్స్ 25 బంతుల్లో 42 పరుగులు చేశాడు. ఈ ఇద్దరూ కలిసి జట్టుకు ప్రత్యర్థిపై అద్భుతమైన విజయాన్ని అందించారు.మొదట బ్యాటింగ్ చేసిన ఆఫ్ఘనిస్తాన్ 182/6 పరుగులు చేసింది ఆఫ్ఘన్ జట్టు తరఫున గుల్బదిన్ నైబ్ అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. అతను కేవలం 35 బంతుల్లో నాలుగు సిక్సర్లతో సహా 63 పరుగులు చేశాడు. సెదిఖుల్లా అతల్ 29 పరుగులు చేయగా, రహ్మానుల్లా గుర్బాజ్ 27 పరుగులు అందించాడు. లాకీ ఫెర్గూసన్ తన వేగవంతమైన బౌలింగ్తో ప్రత్యర్థి బ్యాట్స్మెన్లను ఇబ్బంది పెట్టి రెండు వికెట్లు పడగొట్టాడు. మాట్ హెన్రీ, జాకబ్ డఫీ మరియు రచిన్ రవీంద్ర తలో వికెట్ తీశారు. న్యూజిలాండ్ గ్రూప్ డిలో అగ్రస్థానానికి చేరుకుంది న్యూజిలాండ్ గ్రూప్ డిలో అగ్రస్థానాన్ని ఆక్రమించింది, ఈ గ్రూప్లో ఆఫ్ఘనిస్తాన్ మరియు దక్షిణాఫ్రికా వంటి జట్లు కూడా ఉన్నాయి. ఈ గ్రూప్ నుండి కేవలం రెండు జట్లు మాత్రమే సూపర్ 8కి చేరుకుంటాయి, కాబట్టి ఈ విజయం బ్లాక్క్యాప్స్కు చాలా కీలకం. ఇప్పుడు వారికి రెండు పాయింట్లతో పాటు ం1.162 నెట్ రన్ రేట్ ఉంది, అయితే ఆఫ్ఘనిస్తాన్ సున్నా పాయింట్లతో -1.162 నెట్ రన్ రేట్ను కలిగి

# నమీబియాపై భారత్ ఫోకస్



ఫిబ్రవరి 12న నమీబియాతో జరిగే మ్యాచ్ కోసం భారత్ ఢిల్లీకి చేరుకుంటుంది, రెండు పాయింట్లు భద్రంగా ఉండి, బాహ్యంగా ఆత్మవిశ్వాసం చెక్కుచెదరకుండా ఉంటుంది. అయినప్పటికీ, ఖూూపై విజయం వెనుక ఓదార్పు కంటే ఉపయోగకరమైన విషయం ఉంది: ముఖ్యమైనంత ముందుగానే ఇచ్చిన హెచ్చరిక.ట20 ప్రపంచ కప్ పోటీదారులు ఎక్కడ దుర్బలంగా ఉన్నారో ముందుగా సూచించకుండా అరుదుగా తొలగిస్తుంది. వాంఖడేలో, భారతదేశం అలాంటి సంకేతాన్ని తట్టుకుంది. అనుభవం, లోతు మరియు ఒత్తిడిలో ప్రశాంతత ద్వారా విజయం రూపొందించబడింది, కానీ బలమైన ప్రత్యర్థులు దాడి చేయడానికి వెనుకాడరని ఇది తప్పు రేఖలను కూడా బహిర్గతం చేసింది.ఇది బేషరతుగా జరుపుకోవడానికి ఒక విజయం కాదు. ఇది ఒత్తిడి పరీక్ష - మరియు స్పష్టతను అందించేది.బ్యాటింగ్ ఉ నిర్మాణాత్మక ప్రమాదం భారతదేశం యొక్క బ్యాటింగ్ లోతు కాగితంపై బలంగా ఉంది, కానీ ఖూూతో జరిగిన పతనం నిర్మాణాత్మక ప్రమాదాన్ని వెల్లడించింది. పవర్ప్లేలో ఐదు వికెట్లకు 45 పరుగుల వద్ద, భారతదేశం కొత్తదనం లేదా అదృష్టం ద్వారా ఓడిపోలేదు; క్రమశిక్షణ కలిగిన పేస్-ఆఫ్ బౌలింగ్కు వ్యతిరేకంగా వారు అసహనం మరియు పేలవమైన నిర్ణయం తీసుకోవడం ద్వారా ఓడిపోయారు.ఆరు వికెట్లు సింగిల్-డిజిట్ స్కోర్ల కోసం, రెండు పరుగులు లేకుండానే పడిపోయాయి. ఇది దశ-నిర్దిష్ట వైఫల్యం కాదు. ఇది క్రమబద్ధంగా ఉంది.భారతదేశం యొక్క టాప్ ఆర్డర్ శోషణ కంటే ఉద్దేశం చుట్టూ రూపొందించబడింది. ఆ విధానం చదునైన ఉపరితలాలు మరియు తక్షణ మొమెంటంపై వృద్ధి చెందుతుంది, కానీ బౌలర్లు పేస్, క్లోజ్ యాంగిల్స్ మరియు వెడల్పును తిరస్కరించినప్పుడు అది పెళుసుగా మారుతుంది. ఆ పరిస్థితులలో, స్పష్టంగా నిర్వచించబడిన ఇన్నింగ్స్ హోల్డర్ లేకపోవడం - 7 నుండి 14 ఓవర్లను స్థిరీకరించే పనిలో ఉన్న బ్యాటర్ - స్పష్టంగా కనిపిస్తుంది.సూర్య కుమార్ యాదవ్ ఆ పాత్రను సహజంగానే స్వీకరించాడు, నియంత్రణతో అధికారం కలిపిన 49 బంతుల్లో 84 పరుగులు చేశాడు. కానీ అలాంటి రెస్క్యూ చర్యలను డిఫాల్ట్ పరిష్కారాలుగా సంస్థాగతీకరించలేము. నమీబియాపై, భారతదేశం ఉద్దేశపూర్వకంగా సంయమనాన్ని దూకుడుగా సాధన చేయడం మంచిది. సరిగ్గా గెలవడం కంటే సౌకర్యవంతంగా గెలవడం ముఖ్యం.అస్థిరమైన మిడిల్ టోర్నమెంట్ తీవ్రతరం కావడానికి ముందు ఒక దశ దృష్టిని కోరితే, అది మిడిల్ ఓవర్లు. వాంఖడేలో 7 మరియు 15 ఓవర్ల మధ్య, భారతదేశం జడత్వం మరియు మితిమీరిన మధ్య ఊగిసలాడింది. సింగిల్స్ సన్నగా ఉన్నాయి, బౌండరీలు బలవంతంగా, దాదాపు అరుదుగా ఉన్నాయి మరియు స్కోర్బోర్డ్ ఒత్తిడి గణితశాస్త్రం కంటే మానసికంగా మారింది.నమీబియా, తక్కువ అనుభవం ఉన్నప్పటికీ, క్రమశిక్షణ మరియు ఓపికతో ఉంటుంది. వారు ఫలితాలను బలవంతంగా రాబట్టడం కంటే తప్పుల కోసం వేచి ఉంటారు. కాబట్టి, భారతదేశం ఈ మ్యాచ్ను నియంత్రణ కోసం ఒక ప్రయోగశాలగా పరిగణించాలి.లక్ష్యం సూటిగా ఉంటుంది: భ్రమణానికి ప్రాధాన్యత ఇవ్వడం, భాగస్వామ్యాలను నిర్మించడం మరియు వేగాన్ని నిర్వహించడం. ఈ దశలో భారత్ స్థిరంగా 45-55 పరుగులు జోడించగలిగితే, ఒక వికెట్ కంటే ఎక్కువ కోల్పోకుండా, వారి ముగింపు శక్తి నిర్ణయాత్మకంగా మారుతుంది.ఇది దూకుడు నుండి వెనక్కి తగ్గడం కాదు, దానికి మెరుగులు దిద్దడం.నాయకత్వ క్షణం ఖూూ మ్యాచ్ యొక్క నిశ్శబ్ద సానుకూల అంశాలలో ఒకటి సూర్య కుమార్ యాదవ్ ముట్టడిలో కెప్టెన్సీ. అతని ఇన్నింగ్స్ వృద్ధి చెందలేదు మరియు పరిస్థితుల అవగాహనతో సమృద్ధిగా ఉంది. అతను ఉపరితలాన్ని చదివాడు, సహనాన్ని విశ్వసించాడు మరియు ముందుగానే కాకుండా ఆలస్యంగా స్పందించాడు. ఆ స్పష్టత ఇప్పుడు ఞ× అంతటా విస్తరించాలి. ఈ స్థాయిలో, క్రికెట్ స్వేచ్ఛ గురించి తక్కువ మరియు పనితీరు గురించి ఎక్కువ. పాత్రలు ఖచ్చితంగా ఉండాలి మరియు ప్రతిఘటన రేంజ్-హిట్టింగ్ వలె విలువైనది.ఢిల్లీ యొక్క నెమ్మదిగా ఉన్న ఉపరితలం ఆ అవగాహనను మళ్ళీ పరీక్షిస్తుంది.బౌలింగ్ హామీ బ్యాటింగ్ ప్రశ్నలను లేవనెత్తినప్పటికీ, బౌలింగ్ భరోసాను అందించింది. హర్షిత్ రాణా గాయం తర్వాత మహ్మద్ సిరాజ్ తిరిగి రావడం భారతదేశం యొక్క న్యూ-బాల్ అధికారాన్ని పునరుద్ధాటించింది. అర్ష్దీప్ సింగ్తో పాటు, భారతదేశం ఎడమ-కుడి పేస్ కలయికను కలిగి ఉంది, ఇది ప్రారంభంలో ఒత్తిడిని సృష్టించి దానిని నిలబెట్టుకోగలదు.మరింత ముఖ్యంగా, అక్షర్ పటేల్ మరియు వరుణ్ చక్రవర్తి స్పిన్ జత భారతదేశ మిడిల్ ఓవర్ల నియంత్రణను పునరుద్ధాటించింది. వారి ఖచ్చితత్వం, సూక్ష్మ వైవిధ్యాలు మరియు వికెట్-టు-వికెట్ క్రమశిక్షణ ఈ ఫార్మాట్లో భారతదేశానికి గొప్ప ప్రయోజనాలుగా మిగిలిపోయాయి.ఢిల్లీలో మంచు ప్రధాన పాత్ర పోషించే అవకాశం లేనందున, ప్రయోగం కంటే స్థిరత్వం మార్గదర్శక సూత్రంగా ఉండాలి.ఫీల్డింగ్ ఫోకస్ ఖూూకి వ్యతిరేకంగా భారతదేశం యొక్క ఫీల్డింగ్ పదునైనది మరియు ఉద్దేశపూర్వకంగా ఉంది. ఆ ప్రమాణం చర్చించదగినదిగా ఉండకూడదు. పెద్ద కారణాల వల్ల, తీర్పు మరియు కమ్యూనికేషన్ అథ్లెటిసిజం వలె కీలకం అవుతాయి. నమీబియా ప్రత్యర్థులను అధిగమించడం కంటే బలవంతపు లోపాలపై అభివృద్ధి చెందుతుంది, కాబట్టి ప్రమాదాలలో ఎలాంటి ప్రమాదమూ జరుగుతుంది.గౌరవ ప్రక్రియ నమీబియా ముఖ్యాంశాలను ఆక్రమింపజేయకపోవచ్చు, కానీ అది వ్యవస్థీకృతమైనది, ఓపిక మరియు వ్యూహాత్మకంగా అవగాహన కలిగి ఉంటుంది. కాబట్టి భారతదేశం యొక్క విధానం ప్రదర్శన కంటే వృత్తిపరంగా ఉండాలి.

# ఢిల్లీ ఓపెన్ 2026: నాగల్ హైలైట్



గ్రేట్ బ్రిటన్కు చెందిన జే క్లార్క్ ఢిల్లీ ఓపెన్ 2026లో బలమైన అంతర్జాతీయ లైనప్కు నాయకత్వం వహిస్తాడు, భారత ఆటగాడు సుమిత్ నాగల్ స్థానిక పోటీదారులకు నాయకత్వం వహిస్తాడు. ఝూ ఛాలెంజర్ ఈవెంట్ ఫిబ్రవరి 16 నుండి 22 వరకు ఖూూ కాంప్లెక్స్లో జరగనుంది. భారతదేశంలోని ప్రముఖ సింగిల్స్ ఆటగాడు మరియు సింగిల్స్ మెయిన్ డ్రాలోకి నేరుగా ప్రవేశించిన ఏకైక భారతీయుడు అయిన నాగల్ స్థానిక అభిమానులకు ప్రధాన హైలైట్ అవుతాడు. ఛాలెంజర్ సర్క్యూట్లో క్రమం తప్పకుండా పాల్గొనే నాగల్, స్థిరంగా అగ్ర స్థాయిలో ఆడాడు మరియు న్యూఢిల్లీలోని సుపరిచితమైన పరిస్థితులను ఉపయోగించుకోవాలని చూస్తాడు. సంవత్సరాలుగా, టోర్నమెంట్ బలమైన ఫీల్డ్లు మరియు ఉన్నత స్థాయి పోటీని కలిగి ఉండటంలో ఖ్యాతిని సంపాదించుకుంది, పురుషుల టెన్నిస్లో అగ్ర ర్యాంకుల్లోకి ప్రవేశించడానికి దగ్గరగా ఉన్న ఆటగాళ్లను ఆకర్షిస్తుంది.ఢిల్లీ లాన్ టెన్నిస్ అసోసియేషన్ (ఖూూ) అధ్యక్షుడు రోహిత్ రాజ్పాల్, ఈవెంట్కు ముందు భారత టెన్నిస్కు టోర్నమెంట్ యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు."ఢిల్లీ ఓపెన్ ఈ ప్రాంతంలో అత్యంత పోటీతత్వం కలిగిన మరియు వృత్తిపరంగా నిర్వహించబడే ఛాలెంజర్ ఈవెంట్లలో ఒకటిగా స్థిరపడింది. సంవత్సరాలుగా, ఈ టోర్నమెంట్ భారతీయ ప్రతిభను అంతర్జాతీయ పోటీతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించింది, మా ఆటగాళ్లకు స్వదేశంలో పోటీ పడటం యొక్క అమూల్యమైన ప్రయోజనాన్ని అందించింది మరియు అభిమానులకు ప్రపంచ స్థాయి టెన్నిస్ను దగ్గరగా అనుభవించే అవకాశాన్ని అందిస్తుంది" అని రాజ్పాల్ అన్నారు.ఈ మైదానంలో ప్రతిభావంతులైన జపాన్ యువకుడు రే సకామాటో, అతని స్వదేశీయుడుఢిల్లీ ఓపెన్ ఈ ప్రాంతంలో అత్యంత పోటీతత్వం కలిగిన మరియు వృత్తిపరంగా నిర్వహించబడే ఛాలెంజర్ ఈవెంట్లలో ఒకటిగా స్థిరపడింది. సంవత్సరాలుగా, ఈ టోర్నమెంట్ భారతీయ ప్రతిభను అంతర్జాతీయ పోటీతో అనుసంధానించడంలో కీలక పాత్ర పోషించింది, రియో నోగుచి మరియు కజకిస్తాన్కు చెందిన బీబిట్ జుకాయేవ్ కూడా ఉన్నారు, ఇది బలమైన ఆసియా ఉనికిని హైలైట్ చేస్తుంది."ఖూూ మరియు దేశవ్యాప్తంగా శిక్షణ పొందుతున్న యువ ఆటగాళ్లకు ఇది అందించే ప్రేరణ కూడా అంతే ముఖ్యమైనది, అంతర్జాతీయ వేదికకు మార్గం నిజమైనది మరియు సాధించదగినది ధమ్నే మరియు కరణ్ సింగ్ ఫిబ్రవరి 15న జరిగే సింగిల్స్ క్వాలిఫయర్స్లో పోటీపడతారు, టోర్నమెంట్కు దేశీయ ఉత్సాహాన్ని జోడిస్తారు.

# బార్సిలోనా 3-0 తో విజయం



శనివారం బార్సిలోనా జట్టు మల్లోర్కాపై 3-0 తేడాతో విజయం సాధించి లా లిగాలో నాలుగు పాయింట్ల ఆధిక్యంలో ఉండటంతో రాబర్ట్ లెవాండోవ్స్కీ మరియు లామైన్ యమల్ గోల్స్ చేయడంతో బార్సిలోనా జట్టు లా లిగాలో 3-0 తేడాతో సునాయాసంగా విజయం సాధించింది. అల్వారో అర్బెలోవా జట్టు ఆదివారం వాలెన్సియాను సందర్శించే ముందు ఛాంపియన్లు రియల్ మాడ్రిడ్ కంటే రెండవ స్థానంలో తేడాను పెంచారు, పాక్షికంగా తిరిగి తెరిచిన క్యాంప్ నౌ స్టేడియంలో మార్క్ బెర్నాల్ కూడా చివరిలో గోల్ చేశాడు. లెవాండోవ్స్కీ గోల్ బ్రేక్ సమయానికి వారిని ముందుకు తీసుకెళ్లినప్పటికీ, బార్సిలోనా మొదటి అర్ధభాగం ప్రదర్శన మందకొడిగా ఉంది. "నేను సంతోషంగా లేను... మేము మా స్థాయిలో లేము, ఆట మరియు పాసింగ్ చాలా నెమ్మదిగా ఉంది" అని ఫ్లిక్ ఒప్పుకున్నాడు, అతను ముందుకు వెళ్లడానికి తన జట్టు నుండి ఎక్కువ డిమాండ్ చేశాడు. "మొదటి అర్ధభాగం బార్సియా ఎలా ఆడాలనుకుంటుందో కాదు, (కానీ) రెండవ అర్ధభాగం చాలా మెరుగ్గా ఉంది."మల్లోర్కా టార్గెట్ మ్యాన్ వేదత్ మురికి ప్రారంభంలోనే దగ్గరగా వచ్చాడు, అతను వెనుక పోస్ట్ వద్ద జారిపడి సైడ్ నెట్టింగ్ను తాకాడు, జాన్ వర్జిలి షాట్ను జోన్ గార్సియా సేవ్ చేశాడు.బార్కా ఆటలో నిర్లక్ష్యంగా ప్రారంభమైన తర్వాత మార్కస్ రాష్ఫోర్డ్ ఆటలో కొంత అత్యవసరతను జోడించాడు, ఎడమ నుండి కట్ చేసిన తర్వాత దూరంగా ఉన్న పోస్ట్కు అంగుళాల వెడల్పులో వంగిపోయాడు.ఇంగ్లాండ్ అంతర్జాతీయ ఆటగాడు కొట్టిన బ్లాక్ షాట్ ఓపెనర్కు దారితీసింది, డాని ఓల్మో రీబౌండ్ను లెవాండోవ్స్కీకి దగ్గరి నుండి కొట్టి ముగించాడు.రాష్ఫోర్డ్ యొక్క ప్రమాదకరమైన ఫ్రీ-కిక్ను మల్లోర్కా స్టాపర్ లియో రోమన్ బార్పైకి వేశాడు మరియు జూల్స్ కౌండే రీబౌండ్ను అతని మార్గంలోకి పంపడంతో యామల్ పాయింట్-బ్లాంక్ రేంజ్ నుండి మిస్ అయ్యాడు.18 ఏళ్ల అతను రెండవ భాగంలో ఏరియా వెలుపల నుండి అద్భుతమైన షాట్తో సరిదిద్దుకున్నాడు, దీని వలన రోమన్కు ఎటువంటి అవకాశం లేకుండా పోయింది.సీజన్లో యామల్ తన అత్యుత్తమ ఫామ్లో ఉన్న నాలుగు ఆటలలో ఇది అతని నాల్గవ గోల్."అతను రెండవ సగం మరియు గోల్ కోసం తన శక్తిని నిలుపుకున్నాడు. లామిన్ అద్భుతమైనవాడు," అని ఫ్లిక్ అన్నాడు.బెర్నాల్ పురోగతి బార్కా విస్తృత ఆధిక్యాన్ని సాధించగలిగే విధంగా మిడ్ఫీల్డర్ మార్క్ కాసాడో క్రాస్బార్ను దారి మళ్లించే ప్రయత్నంతో కొట్టాడు.మరో ఎండ్లో, గార్సియా ఆంటోనియో సాంచెజ్ను అడ్డుకునేందుకు మంచి సేవ్తో తన క్లీన్ షీట్ను సాధించాడు, బెర్నాల్ బార్కా విజయాన్ని ముగించే ముందు.18 ఏళ్ల మిడ్ఫీల్డర్ మల్లోర్కా డిఫెన్స్ వెనుకకు దూసుకెళ్లాడు, షూటింగ్ యాంగిల్ను తెరవడానికి ప్రశాంతతను ప్రదర్శించాడు మరియు డిఫ్లెక్షన్ సహాయంతో ముగించాడు, ఇది క్లబ్ కోసం అతని మొదటి గోల్.గత సీజన్ ప్రారంభంలో బెర్నాల్ మొదటి జట్టులోకి అడుగుపెట్టాడు కానీ ఆగస్టు 2024లో తీవ్రమైన మోకాలి గాయం అతన్ని దాదాపు ఒక సంవత్సరం పాటు జట్టుకు దూరంగా ఉంచింది మరియు అతని పురోగతిని ఆలస్యం చేసింది."ఒక ఆటగాడికి ఇంత తీవ్రమైన గాయం అయినప్పుడు అది అతనికి చాలా ఆనందంగా ఉంది, మనమందరం దానిని అనుభవిస్తున్నాము, మేము అతనితో బాధపడ్డాము... నేను అతని కోసం చాలా సంతోషంగా ఉన్నాను" అని కాసాడో మోవిస్టార్తో అన్నారు.సాధారణంగా మిడ్ఫీల్డ్ బేస్లో ఆడే బెర్నాల్, క్లబ్ కోసం మొదటిసారి స్కోరింగ్ చేయడం తన గాయం తర్వాత భావోద్వేగ క్షణం అని ఒప్పుకున్నాడు."నేను స్కోర్ చేసినప్పుడు గత సంవత్సరం నాకు ఎంత కఠినంగా నా కుటుంబానికి కూడా, నేను వారి గురించి కూడా ఆలోచించాను" అని బెర్నాల్ అన్నారు.



# సినిమా

# ఫౌజీ టీమ్ కీలక నిర్ణయం



టాలీవుడ్ లో కొన్ని రోజులుగా హీరోల బాడీ డబుల్స్, డూప్స్ యూజ్ చేయడంపై పెద్ద ఎత్తున చర్చ నడుస్తున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా భారీ యాక్షన్ సీన్స్ ఉన్న సినిమాల్లో కొందరు హీరోల స్థానంలో డూప్స్ ఎక్కువగా వాడుతున్నారనే విమర్శలు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ గా మారాయి. రీసెంట్ గా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటించిన ది రాజా సాబ్ మూవీ ఓటీటీలోకి వచ్చిన తర్వాత ఆ చర్చ మరింత ముదిరింది. థియేటర్లలో పెద్దగా కనిపించని కొన్ని విషయాలు, ఓటీటీలో క్లియర్ గా కనిపించడంతో ఆ మూవీలో బాడీ డబుల్స్ వినియోగం ఎక్కువగా ఉందంటూ నెట్టింట ట్రోల్స్ చక్కర్లు కొడుతున్నాయి. వీడియో క్లిప్స్ షేర్ చేస్తూ.. సినిమాలో అన్ని ఎక్కువ సీన్స్ లో యూజ్ చేయాలా అంటూ నెటిజన్లు, సినీ ప్రియులు.. చాలా మంది ఫ్యాన్స్ కూడా విమర్శిస్తున్నారు. దీంతో ప్రభాస్ నటిస్తున్న కొత్త మూవీ ఫౌజీ టీమ్ కీలక నిర్ణయం తీసుకున్నట్లు టాక్ వినిపిస్తోంది. పీరియాడిక్ బ్యాక్ డ్రాప్ లో రూపొందుతున్న ఆ సినిమాను హను రాఘవపూడి తెరకెక్కిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ పై నవీన్ ఎర్నేని, రవిశంకర్ ఎలమంచిలి భారీ బడ్జెట్ తో నిర్మిస్తుండగా.. హీరోయిన్ గా ఇమాన్వీ నటిస్తోంది. ఎమోషన్స్, యాక్షన్ ఎలిమెంట్స్ తో రూపొందుతున్న మూవీలో ప్రభాస్ ఓ సైనికుడిగా కనిపించనున్నారని సమాచారం. ఇప్పటికే శరవేగంగా షూటింగ్ జరుగుతుండగా.. సినిమాను రియాలిస్టిక్ గా చూపించడానికే మేకర్స్ స్పెషల్ కేర్ తీసుకుంటున్నారట. ఈ ఏడాదిలోనే మూవీ రిలీజ్ కానుండగా.. సుమారు 100 నుంచి 120 రోజుల షూటింగ్ ఇంకా మిగిలి ఉందని ఇప్పుడు తెలుస్తోంది. అందులో ఎక్కువ రోజులు యాక్షన్ ఎపిసోడ్స్ కే కేటాయించారని సమాచారం. అయితే ఆ యాక్షన్ సన్నివేశాల్లో పాజిబుల్ అయినంత వరకు ప్రభాస్ స్వయంగా యాక్ట్ చేయాలనే కండీషన్ ను మేకర్స్ పెట్టుకున్నట్లు తెలుస్తోంది. అత్యవసర పరిస్థితుల్లో తప్ప డూప్స్ లేదా బాడీ డబుల్స్ వాడకూడదని డిసైడ్ అయిందట. అయితే ప్రభాస్ సినిమాలకు వరల్డ్ వైడ్ గా భారీ ఫ్యాన్ ఫాలోయింగ్ ఉండటంతో.. ఆయన స్వయంగా స్టంట్స్ చేస్తేనే అసలైన థ్రిల్ వస్తుందని అభిమానులు, సినీ ప్రియులు ఎప్పుడూ భావిస్తారు. అందుకే రాజా సాబ్ విజయంలో కూడా ట్రోల్స్ వస్తున్నాయి. దీంతో వాటిని దృష్టిలో పెట్టుకునే ఫౌజీ టీమ్ నిర్ణయం తీసుకుందని ఇప్పుడు టాక్ వినిపిస్తోంది. సినిమాను మరింత రియలిస్టిక్ గా చూపించేందుకు ట్రై చేస్తున్నట్లు తెలుస్తోంది. అదే సమయంలో ప్రభాస్ నటిస్తున్న మరో భారీ ప్రాజెక్ట్ స్పిరిట్ టీమ్ కూడా ఇలాంటి నిర్ణయమే తీసుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. యాక్షన్ సన్నివేశాల్లో హీరోకే ఫస్ట్ ఇంపార్టెన్స్ ఇవ్వాలని డిసైడ్ అయినట్లు తెలిసింది.

## మార్చి రెండో వారంలో

# "ఆర్ కె దీక్ష"



ఆర్ కె ఫిలిమ్స్, సిగ్ధ క్రియేషన్స్ బ్యానర్‌లో డా.ప్రతాని రామకృష్ణ గౌడ్ దర్శక నిర్మాతగా బిఎస్ రెడ్డి సమర్పణలో ఢీ, జోడి ఫేమ్ అక్సఖాన్, అలేఖ్య రెడ్డి హీరోయిన్స్ గా, కిరణ్ హీరోగా నటిస్తున్న చిత్రం "ఆర్ కే దీక్ష". ఈ చిత్రంలో తులసి, అనూష,కీర్తన, ప్రవల్లిక, రోహిత్ శర్మ ఇతర కీలక పాత్రలు పోషించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న "ఆర్ కే దీక్ష" సినిమాను మార్చి రెండో వారంలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు తీసుకొస్తున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో దర్శకనిర్మాత ప్రతాని రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ – లి మా "ఆర్ కే దీక్ష" సినిమాను మార్చి రెండో వారంలో రిలీజ్ చేయాలని నిర్ణయించాం. అప్పటికి విద్యార్థుల పరీక్షలు కూడా పూర్తవుతాయి. వాస్తవానికి మేము ఈ సంక్రాంతి పండక్కే సినిమా విడుదల చేయాలని అనుకున్నాం కానీ ఇంకా క్వాలిటీగా మూవీ సీజీ వర్క్ చేయించడంతో ఆలస్యమైంది. "ఆర్ కే దీక్ష" అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చే సినిమా. పట్టుదలగా ప్రయత్నిస్తే విజయం సాధ్యమనే మంచి సందేశాన్ని ఈ చిత్రం అందిస్తుంది. లవ్, యాక్షన్, ఎమోషన్ వంటి అన్ని అంశాలుంటాయి. మా మూవీ సాంగ్స్ కు మంచి రెస్పాన్స్ వస్తోంది. మధు ప్రియ మూడు పాటలు పాడింది. అక్సఖాన్ చేసిన సాంగ్ స్పెషల్ అట్రాక్షన్ అవుతుంది. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ మురళీ నాయక్ తో పాటు ఇతర వీర జవాన్ల కీర్తిని ప్రశంసిస్తూ ఒక మంచి పాట రూపొందించాం అన్నారు.

## రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా

# 'వాట్స్ అప్ నరేష్'



యూత్ ఫుల్, కామెడీ, లవ్ ఎంటర్‌టైనర్ చిత్రాలు ఇప్పుడు థియేటర్లో ఎక్కువగా విజయాన్ని సాధిస్తున్నాయి. యూత్‌ని టార్గెట్ చేసే చిత్రాలకు ఫుల్ డిమాండ్ ఉన్న క్రమంలో తాజాగా అలాంటి ఓ చిత్రమే రూపుదిద్దుకుంటోంది. 'బలగం' తర్వాత కావ్య కళ్యాణ్‌రామ్.. 'కొత్తపోరడు' తర్వాత అన్వేష్ మైఖేల్ జంటగా రాబోతోన్న చిత్రం 'వాట్స్ అప్ నరేష్'. సివివి సినిమా బ్యానర్ మీద భాగ్యలక్ష్మీ చింత నిర్మించిన ఈ చిత్రానికి సివి విశాల్ దర్శకత్వం వహించారు. యూత్ ఫుల్, లవ్ ఎంటర్టైనర్‌గా రానున్న ఈ మూవీకి సంబంధించిన గ్లింప్స్‌ను రిలీజ్ చేసి ఒక్కసారిగా అందరి దృష్టిని తమ వైపుకు తిప్పుకున్నారు. 'వాట్స్ అప్ నరేష్' గ్లింప్స్‌ని గమనిస్తే నరేష్ పాత్రలో అన్వేష్ మైఖేల్ చిల్ గాయ్‌లా కనిపిస్తున్నాడు. ఎనిమిది కోట్లు కట్నం ఇస్తే ఎన్ని కాలాలు అయినా వెయిట్ చేస్తా అనే డైలాగ్‌తో అతని పాత్రని పరిచయం చేశాడు. ఇక సాఫ్ట్ వేర్ లైఫ్, ప్రేమ, ఫ్యామిలీ ఇలా అన్ని రకాల అంశాల్ని జోడించి ఈ చిత్రాన్ని తెరకెక్కించినట్టుగా కనిపిస్తోంది. ఇక చివర్లో సింపుల్‌గా హాయ్ అంటూ హీరో, హీరోయిన్ల పాత్రల పరిచయం కూడా కొత్తగా, ఫ్రెష్‌గా అనిపిస్తోంది.

# ఫిబ్రవరి 13న తెలుగులో రాబోతున్న 'చథా పచ్చ'

రోషన్ మాథ్యూ, విశాఖ్ నాయర్, ఇషాన్ ప్రధాన పాత్రల్లో షిహాన్ షౌకత్, రితేష్ ఎస్. రామకృష్ణన్ నిర్మాతలుగా అద్వైత్ నాయర్ తెరకెక్కించిన చిత్రం 'చథా పచ్చ : ది రింగ్ ఆఫ్ రౌడీస్'. మలయాళంలో విడుదలై సక్సెస్ ఫుల్‌గా దూసుకుపోతోన్న ఈ మూవీని తెలుగులో ఫిబ్రవరి 13న సురేష్ ప్రొడక్షన్స్ భారీ ఎత్తున విడుదల చేస్తోంది. ఈ క్రమంలో టీం మీడియా ముందుకు వచ్చి చిత్ర విశేషాల్ని పంచుకున్నారు. ఈ మేరకు నిర్వహించిన ప్రెస్ మీట్‌లో... రోషన్ మాథ్యూ మాట్లాడుతూ .. 'మా 'చథా పచ్చ' మూవీని తెలుగులో రిలీజ్ చేస్తున్న సురేష్ ప్రొడక్షన్స్ టీంకు థాంక్స్. మేం ఎంతో కష్టపడి ఈ సినిమాని తీశాం. మలయాళంలో ఈ చిత్రానికి మంచి స్పందన వచ్చింది. అద్వైత్‌కి ఇది మొదటి చిత్రం. కథను చెప్పినప్పుడు నేను చాలా ఎగ్జైట్ అయ్యాను. అయితే ఇందులో ఓ స్పెషల్ కేమియో కారెక్టర్ ఉంది. ఆ పాత్రకి మమ్ముట్టి గారిని అప్రోచ్ అవ్వడం, మా కోసం ఆయన అంగీకరించడం గొప్ప విషయం. ఆయన పాత్ర ఈ సినిమాకి టర్నింగ్ పాయింట్‌లా ఉంటుంది. మా కోసం ముందుకు వచ్చి సపోర్ట్ చేసిన మమ్ముట్టి గారికి థాంక్స్. మేం పాత్రల కోసం, సినిమా కోసం రెజ్లింగ్ నేర్చుకున్నాం. మేం ప్రత్యేకంగా నాలుగు నెలల పాటు శిక్షణ కూడా తీసుకున్నాం. సినిమాని చూసిన ప్రేక్షకులంతా ఎంజాయ్ చేశారు. ఇక తెలుగు ఆడియెన్స్‌కి కూడా మా మూవీ ఆకట్టుకుంటుందని భావిస్తున్నాం. ఫిబ్రవరి 13న మా సినిమా రిలీజ్ అవుతోంది. ఫ్యామిలీ, ఫ్రెండ్స్ ఇలా అందరితో కలిసి ఈ మూవీని చూడండి. కచ్చితంగా ఎంజాయ్ చేస్తారు' అని అన్నారు.



# "అమరావతికి ఆహ్వానం" ప్రీ రిలీజ్



శివ కంఠంనేని, ధన్య బాలకృష్ణ, ఎస్తేర్, సుప్రిత, హరీష్ ప్రధాన తారాగణంగా తెరకెక్కిన సినిమా "అమరావతికి ఆహ్వానం". డైరెక్టర్ జీవీకే ఈ మూవీని తెరకెక్కించారు. ప్రముఖ నిర్మాత ముప్పా వెంకయ్య చౌదరి నిర్మాణ సారథ్యంలో జి. రాంబాబు యాదవ్ సమర్పణలో లైట్ హౌస్ సినీ మ్యాజిక్ బేనర్‌పై కేఎస్ శంకర్‌రావు, ఆర్ వెంకటేశ్వర రావు ఈ సినిమాను నిర్మించారు. "అమరావతికి ఆహ్వానం" సినిమా ఈ నెల 13న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్ ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ నటులు, నిర్మాత మురళి మోహన్, యంగ్ హీరో అశ్విన్ బాబు హాజరయ్యారు...ఈ కార్యక్రమంలో...ప్రముఖ నటులు, నిర్మాత మురళీ మోహన్ మాట్లాడుతూ – తెలుగు సినిమా ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. మనం ఆస్కార్ రేంజ్ సినిమాలు చేస్తున్నాం. అయితే అలాంటి భారీ చిత్రాలతో పాటు చిన్న సినిమాలు కూడా పరిశ్రమకు అవసరం. అలా రెగ్యులర్ గా చిన్న మూవీస్ నిర్మిస్తూ పరిశ్రమలో అందరికీ ఉపాధి కల్పిస్తున్నారు మా మిత్రులు శివ కంఠంనేని, వెంకటేశ్వరరావు... వారు నిర్మించిన "అమరావతికి ఆహ్వానం" సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా అన్నారు.

## నవ్వుల మోత మోగించిన

# 'ఫంకీ' ట్రైలర్



వైవిధ్యమైన చిత్రాలతో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న కథానాయకుడు మాస్ కా దాస్ విశ్వక్ సేన్, హాస్య చిత్రాలకు చిరునామాగా మారిన దర్శకుడు కె.వి. అనుదీప్ కలయికలో వస్తున్న చిత్రం 'ఫంకీ'. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో ప్రముఖ నిర్మాణ సంస్థలు సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్న ఈ చిత్రంలో కయాదు లోహర్ కథానాయిక. ప్రేమికుల దినోత్సవం కానుకగా ఫిబ్రవరి 13న థియేటర్లలో అడుగు పెట్టనున్న 'ఫంకీ' చిత్రంపై ప్రేక్షకులలో భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు, 'ధీరే ధీరే', 'రట్టాటటావ్' పాటలకు అద్భుతమైన స్పందన లభించింది. తాజాగా ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడుదలైంది. శనివారం సాయంత్రం హైదరాబాద్ లోని శ్రీరాములు థియేటర్ లో ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. 'ఫంకీ' ట్రైలర్ ఆద్యంతం వినోదభరితంగా సాగింది. కె.వి. అనుదీప్ శైలి కామెడీతో నవ్వులు పూయించింది. ప్రతి ఫ్రేమ్‌లో వినోదం ఉట్టిపడేలా రూపొందించిన ఈ ట్రైలర్, థియేటర్లలో నవ్వుల తుఫాన్ చూడబోతున్నామనే హామీ ఇచ్చింది. విశ్వక్ సేన్, కయాదు లోహర్ కలిసి తెరపై చురుకుగా, ఆకర్షణీయంగా కనిపిస్తున్నారు. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ చక్కగా కుదిరి.. చిత్రానికి కొత్త ఉత్సాహాన్ని, మరింత అందాన్ని జోడించింది. ప్రధాన తారాగణంతో పాటు ఇతర పాత్రలు కూడా నవ్వులు పూయిస్తూ 'ఫంకీ'ని పూర్తి స్థాయి వినోదభరిత చిత్రంగా మలిచాయి. మొత్తానికి ట్రైలర్ తో 'ఫంకీ' సినిమాపై అంచనాలు రెట్టింపు అయ్యాయి.

## అర్జున్ దర్శకత్వంలో తెరకెక్కిన

# 'సీతా పయనం'



మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై రాబోతోన్న కొత్త చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెరకు పరిచయం కాబోతున్నారు. ఈ సినిమాలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటించారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతున్నారు. ఈ క్రమంలో తాజాగా ట్రైలర్‌ను రిలీజ్ చేశారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు వదిలిన కంటెంట్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రస్తుతం ట్రైలర్ అందరినీ ఎమోషనల్‌గా టచ్ చేస్తోంది. 'అతను లిఫ్ట్ అడిగితే ఓకే అన్నాను.. ఇప్పుడు అతను నా పక్కనే కూర్చున్నాడు' అనే డైలాగ్‌తో ట్రైలర్‌ను ఓపెన్ చేశారు. బ్యూటీఫుల్ విజువల్స్, హీరో హీరోయిన్ల కెమిస్ట్రీ ఆడియెన్స్‌ను ఇట్టే ఆకట్టుకునేలా ఉంది. కారులో హీరో, హీరోయిన్లు చేసే ప్రయాణం.. వారిద్దరి మధ్య వచ్చే సీన్లు చాలా ఫ్రెష్‌గా కనిపిస్తున్నాయి. ఇక యాక్షన్ కింగ్ అర్జున్ పవర్ ఫుల్ ఎంట్రీ అదిరిపోయింది. యాక్షన్ సీక్వెన్స్ ఈ చిత్రంలో మెయిన్ అస్సెట్‌గా నిలిచేట్టున్నాయి. ఈ ట్రైలర్‌లో యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా చేసిన పోరాట సన్నివేశాలు మరింత అట్రాక్షన్‌గా నిలిచాయి.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044